పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం


Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 25 | శనివారం 25-4-2026 | పేజీలు 12 | వెల 5/-

### మహిళా బిల్లుకు మద్దతుగా

## ప్రత్యేక అసెంబ్లీ!

**నెలాఖరులో లేదంటే మే మొదటి వారంలో**
**ఇండీ కూటమి మహిళా వ్యతిరేకి..**
**విపక్షాలు చేసిన అన్యాయాన్ని సభలో ఎండగడదాం**
**టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు పిలుపు**
**ఏడాదంతా పొలం పచ్చగా ఉండాలి**
**వ్యవసాయం మరింత బలోపేతం కావాలి**
**సాగుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**



**అమరావతి, ఏప్రిల్ 24**
మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ నెలాఖరులో లేదా మే మొదటివారంలో వీటిని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ బిల్లును వ్యతిరేకించిన ఇండీ కూటమి పార్టీల వైఖరిని ప్రజల్లో ఎండగట్టేందుకు అసెంబ్లీని వేదికగా చేసుకోవాలని ఎన్‌డీఏ నేతలకు సూచించారు. కూటమి ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులతో ఆయన శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్లమెంటులో మహిళా బిల్లును అడ్డుకున్న ఇండీ కూటమి తీరును నిరసిస్తూ చేపట్టాల్సిన కార్యక్రమాలపై వారికి దిశానిర్దేశం చేశారు. మహిళలకు అన్యాయం చేసిన పార్టీల వైఖరిని ఎండగడుతూ నిరసనలు చేపట్టాలన్నారు. బిల్లును అడ్డుకుని ఇండీ కూటమి పార్టీలు తీవ్ర అన్యాయం చేశాయని విమర్శించారు. మహిళలకు న్యాయం చేసేందుకు ఎన్‌డీఏ పార్టీలు మొదటి నుంచీ కృషి చేస్తున్నాయన్నారు. 'కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే పార్టీలు మహిళలకు చేసిన అన్యాయాన్ని ప్రజలకు వివరించాలి. ఇండి కూటమి పార్టీల తీరును నిరసిస్తూ రాష్ట్ర, జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించాలి. స్త్రీశక్తి పేరుతో సదస్సులు నిర్వహించాలి. టీడీపీ-జనసేన-బీజేపీ నేతలు సమన్వయంతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలి. ఈ నెల 30వ తేదీలోగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో నిరసనలు తెలపాలి' అని వివరించారు. 1996 నుంచీ చట్టసభల్లో మహిళా బిల్లును కాంగ్రెస్ అడ్డుకుంటూనే ఉందన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాజ్యసభలో బిల్లు పెట్టినప్పుడు బీజేపీ మద్దతిచ్చినా.. లోక్‌సభలో కాంగ్రెస్ బిల్లు పెట్టలేదని గుర్తుచేశారు. ఇప్పుడు ప్రధాని మోదీ నేతృత్వంలో పెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును ఇండీ కూటమి అడ్డుకుందన్నారు. డీలిమిటేషన్ సాకు చెప్పి బిల్లుకు మద్దతు ఇవ్వకుండా వీగిపోయేలా చేశారని ధ్వజమెత్తారు. 50 శాతం సీట్లు పెంచేలా ప్రతిపాదించిన నియోజ కవర్గాల పునర్విభజన బిల్లుతో దక్షిణాదికి ఎలాంటి ఇబ్బందీ లేదని,ఏరాష్ట్రానికీ ఇబ్బంది రాకుండా చూసుకుంటామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా చెప్పారని, అవస రమైతే బిల్లులో మార్పులు చేస్తామని స్పష్టం చేసినా అడ్డుకోవడం దారుణమని మండిప డ్డారు. ఎన్‌డీఏ మహిళా పక్షపాతి... ఇండీ కూటమి మహిళా వ్యతిరేకి అని వ్యాఖ్యానిం చారు. మహిళలకు తొలి నుంచీ ప్రాధాన్య మిచ్చిన ఘనత టీడీపీకి దక్కుతుంద న్నారు. దేశంలో మహిళా విశ్వవిద్యాలయాన్ని తొలిసా రిగా ఎన్టీఆరే పెట్టారని, స్థానిక సంస ్థల్లో మహిళలకు రిజర్వేషన్లను కల్పించింది టీడీపీ యేనని చంద్రబాబు తెలిపారు. టెలికాన్ఫరెన్స్ లో బీజేపీ తరఫున రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, జనసేన తరఫున మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడారు.

# రైట్..రైట్

### ఆర్టీసీ జేఏసీతో ప్రభుత్వ చర్చలు సఫలం.. సమ్మె విరమణ



**- ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనానికి అంగీకారం**
**దీనిపై క్యాబినెట్ సబ్ కమిటీ..**
**జూన్ 2న విలీన ప్రకటన**
**- ఆర్టీసీలో కార్మిక సంఘాల ఎన్నికలకు సమ్మతి**
**- ఫిట్‌మెంట్‌పై సుదీర్ఘ చర్చ..**
**10 శాతానికి అంగీకారం**
**- కార్మిక సంఘాల 31 డిమాండ్లలో**
**28 బేషరతుగా పరిష్కారం**
**- గత ప్రభుత్వంలో సమ్మె చేస్తే సెల్ఫ్ డిస్మిస్ అన్నారు**
**- ఇప్పుడు బీఆర్ఎస్‌కు ప్రశ్నించే**
**హక్కు లేదు: కార్మిక సంఘాలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 24**
ఆర్టీసీ కార్మిక సంఘాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు ఫలించాయి. సుదీర్ఘంగా జరిగిన చర్చల అనంతరం సమ్మె విరమిస్తున్నట్లు కార్మిక సంఘాల నాయకులు శుక్రవారం రాత్రి ప్రకటించారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం సహా అన్ని అంశాలను పరిష్కరించడానికి ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఆర్టీసీ కార్మికులు ఈ నెల 22న సమ్మె ప్రారంభించిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, సీఎస్ రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, సందీప్ కుమార్ సుల్తానియా, దానకిషోర్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి తదితరులు శుక్రవారం సచివాలయంలో కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరిపారు. ఉదయం 10 గంటలకు చర్చలు మొదలయ్యాయి. తొలుత అధికారుల కమిటీతో కార్మిక సంఘాల నాయకులు సమావేశమై ప్రాథమికంగా చర్చించారు. తర్వాత రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ చాంబర్‌లో ప్రధాన చర్చలు ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నం 2 గంటలకు కాసేపు భోజన విరామం తీసుకుని, మళ్లీ చర్చలు ప్రారంభమయ్యాయి. కార్మికులు ముందుపెట్టిన 31 డిమాండ్లలో ప్రధానమైన మూడు డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే ఓకే చెప్పింది. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై చర్యలు చేపడతామని, త్వరలోనే మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేస్తామని కార్మిక నాయకులకు హామీ ఇచ్చింది. ఉప సంఘం పరిశీలన అనంతరం ఆర్టీసీ విలీనంపై జూన్ 2న ప్రకటన చేస్తామని పేర్కొంది. కార్మిక సంఘాల పునరుద్ధరణ, గుర్తింపు పొందని యూనియన్ల (ట్రేడ్ యూనియన్ల)కు ఎన్నికలు నిర్వహించేందుకు ఎలాంటి అభ్యంతరం లేదని ప్రభుత్వం పేర్కొంది. ఆర్టీసీ యాజమాన్యంతో చర్చించి తుది నిర్ణయం తీసుకోవాలని యూనియన్ నాయకులకు సూచించింది. అయితే ఆర్టీసీ కార్మికులకు బకాయి ఉన్న 2021, 2025 వేతన సవరణలపై మాత్రం సుదీర్ఘంగా చర్చ జరిగింది. కార్మిక సంఘాలు 30% ఫిట్‌మెంట్ డిమాండ్ చేయగా.. ప్రభుత్వం తొలుత 5శాతం ప్రతిపాదించింది. కానీ కనీసం 20శాతమైనా ఇవ్వాలని కార్మిక సంఘాలు పట్టుబట్టాయి. దీనితో చాలాసేపు తర్జనభర్జన జరిగింది. చివరికి 10శాతం ఫిట్‌మెంట్‌పై సయోధ్య కుదిరింది. మొత్తంగా 28 డిమాండ్లను ప్రభుత్వం బేషరతుగా పరిష్కరించేందుకు ముందుకు వచ్చింది. సమ్మె కాలంలో కార్మికులపై నమోదైన కేసుల ఎత్తివేత విషయంలోనూ సానుకూలంగా స్పందించింది. తమ సమస్యల పరిష్కారానికి సిద్ధంకావడంపై కార్మిక సంఘాల నాయకులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సమ్మె విరమిస్తున్నట్టు ప్రకటించారు. కాగా సమ్మెలో ప్రాణత్యాగం చేసిన డ్రైవర్ శంకర్‌గౌడ్‌కు కార్మిక సంఘాల నాయకులు నివాళి అర్పించారు.

### నేను క్యాన్సర్ నుంచి కోలుకున్నా నెతన్యాహు



**జెరూసలేం, ఏప్రిల్ 24:** ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఆరోగ్యానికి సంబంధించి సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. తాను ప్రోస్టేట్ క్యాన్సర్ వ్యాధి నుంచి పూర్తిగా కోలుకు న్నానని నెతన్యాహు శుక్రవారం స్వయంగా ప్రకటించారు. తన వార్షిక వైద్య పరీక్షల నివేదికలలో ఈ వివరాలను వెల్లడించారు. వాస్తవానికి ఈ సమాచారాన్ని రెండు నెలల క్రితమే వెల్లడించాల్సి ఉన్నప్పటికీ, ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధం కారణంగా చెప్పలేదని పేర్కొన్నారు. దీనిని శత్రు దేశాలు తప్పుడు ప్రచారానికి వాడుకోకూడదన్న ఉద్దేశంతోనే ఆలస్యంగా వెల్లడించినట్లు ఆయన స్పష్టం చేశారు.

# బీజేపీలోకి ఆప్ ఎంపీలు

### పార్టీకి ఏడుగురు రాజ్యసభ సభ్యుల రాజీనామా

**మూడింట రెండొంతుల మెజారిటీతో బీజేపీలో**
**విలీనమైనట్లు ప్రకటన.. నితిన్ నబీన్‌తో భేటీ**
**ఏడుగురిలో ఆరుగురు పంజాబ్ నుంచి ఎన్నికైనవారే..**
**నిర్దేశించుకున్న లక్ష్యాల నుంచి పార్టీ దూరం జరిగింది**
**వారి నేరాల్లో భాగం పంచుకోలేకే బయటకు: చద్దా**
**పంజాబీలకు బీజేపీ మరోసారి ద్రోహం చేసింది: కేజ్రీవాల్**
**ఆ ఎంపీలు ద్రోహులు.. ఆప్ వెంటే పంజాబ్: భగవంత్**
**వేటు వేయాలని చైర్మన్‌ను కోరతాం: సంజయ్‌సింగ్**
**పంజాబ్ ఆమ్ ఆద్మీ పార్టీ సర్కారులో లుకలుకలు!**
**చద్దాతో పలువురు ఆప్ ఎమ్మెల్యేల సంప్రదింపులు?**
**వచ్చే ఏడాది పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 :**
ఆమ్ ఆద్మీ పార్టీకి (ఆప్) భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఏడుగురు రాజ్యసభ ఎంపీలు పార్టీని వీడారు. బీజేపీలో చేరినట్లు ప్రకటించారు. దీంతో రాజ్యసభలో ఆప్‌నకు ఉన్న 10 మంది ఎంపీల్లో మెజారిటీ ఎంపీలు పార్టీని వీడినట్లయ్యింది. మూడింట రెండు వంతుల మంది పార్టీ మారితే ఫిరాయింపుల చట్టం వర్తించదు కాబట్టి.. పార్టీని వీడిన వారిపై వేటు పడే అవకాశాలు కూడా లేనట్టే. మరోవైపు, ఆప్ అధికారంలో ఉన్న పంజాబ్‌లో కూడా లుకలుకలు మొదలయ్యాయన్న వార్తలు వెలువడ్డాయి. పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరిన ఏడుగురు రాజ్యసభ సభ్యుల్లో ఆరుగురు పంజాబ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నవారే కావటంతో.. వారితో పంజాబ్‌లో ఆప్‌నకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు సంప్రదింపులు జరుపుతున్నట్లు ఊహాగానాలు వచ్చాయి. వచ్చే ఏడాది పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా.. ఈ పరిణామాలు ఆప్‌ను తీవ్ర సంకటంలోకి నెట్టివేశాయి. ఇదంతా శుక్రవారం రాఘవ్‌చద్దా తదితర ఆప్ ఎంపీల ఆకస్మిక మీడియా సమావేశంతో ప్రారంభమైంది. ఇటీవలే ఆప్ రాజ్యసభ ఉపనేత పదవి నుంచి తొలగింపునకు గురైన రాఘవ్‌చద్దా.. తన స్థానంలో ఆ పదవి చేపట్టిన మరో ఎంపీ అశోక్ మిత్తల్‌తో కలిసి ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. వారితో మరో ఎంపీ సందీప్ పాఠక్ కూడా ఉన్నారు. రాఘవ్ చద్దా మాట్లాడుతూ, తమతోపాటు మరో నలుగురు ఆప్ ఎంపీలు స్వాతి మలివాల్, క్రికెటర్ హర్భజన్‌సింగ్, విక్రమ్ సహానీ, రాజిందర్ గుప్తా పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారని తెలిపారు. తమ బృందం బీజేపీలో విలీనమవుతున్నట్లు తమ సంతకాలతో కూడిన లేఖను రాజ్యసభ చైర్మన్ రాధాకృష్ణన్‌కు సమర్పించామన్నారు. రాజ్యాంగం ప్రకారం మూడింట రెండొంతుల మంది సభ్యులు ఉంటే వేరే పార్టీతో విలీనం కావచ్చని గుర్తు చేశారు. 'నా యవ్వన కాలంలో 15 ఏళ్లు ఆప్‌కు ధారపోశాను. నా రక్తం, స్వేదంతో పార్టీని నిర్మించాను. కానీ, ప్రస్తుతం ఆ పార్టీ.. నిర్దేశించుకున్న సిద్ధాంతాలు, విలువల నుంచి పూర్తిగా దూరం జరిగింది. వారి నేరాల్లో నేను పాలుపంచుకోవటం లేదు కాబట్టి నన్ను పక్కనపెట్టారు. అందువల్లే బయటకు రావాలని నిర్ణయించుకున్నా. ఇకపై ప్రజలకు మరింత దగ్గరగా ఉండి పని చేస్తా' అని రాఘవ్ చద్దా వెల్లడించారు. అనంతరం ఈ ముగ్గురు ఎంపీలూ బీజేపీ ప్రధాన కార్యాలయానికి వెళ్లి ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కలుసుకున్నారు. అనంతరం, నితిన్ నబీన్ ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టారు. 'బీజేపీ కుటుంబంలోకి రాఘవ్ చద్దా, సంద?పపాఠక్, అశోక్‌మిట్టల్‌కు స్వాగతం పలికాను. వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ సారథ్యంలో పని చేసేందుకు హర్భజన్‌సింగ్, స్వాతిమలివాల్, రాజిందర్‌గుప్తా, విక్రమ్‌సహానీలకు శుభాకాంక్షలు తెలుపుతున్నా' అని పేర్కొన్నారు.

#### పంజాబ్ నుంచి ప్రాతినిధ్యం

ఆప్‌ను వీడిన ఏడుగురిలో స్వాతి మలివాల్ ఢిల్లీకి ప్రాతిని?ధ్యం మహిస్తుండగా, మిగతా ఆరుగురు పంజాబ్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ పరిణామంపై ఆప్ అధినేత కేజ్రీవాల్ ఎక్స్‌లో స్పందిస్తూ.. పంజాబీలకు బీజేపీ మరోసారి ద్రోహం చేసిందని విమర్శించారు. ఆప్ కీలక నేత, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మన్.. పార్టీని వీడిన ఎంపీలు ద్రోహులని మండిపడ్డారు. తనకు వ్యతిరేకంగా ఏదైనా కుట్ర పన్ని ఆప్‌ను బలహీనం చేయాలని బీజేపీ ప్రయత్నించిందని, కానీ, అటువంటి అవకాశం ఏదీ దొరక్కపోవటంతో.. ఈ విధంగా పార్టీని దెబ్బతీద్దామనుకున్నారని చెప్పారు. అయినప్పటికీ, పార్టీకి నష్టం జరగదని, పార్టీని వీడిన ఆరేడుగురు వ్యక్తులే పంజాబ్ కాదని, రాష్ట్రం యావత్తూ ఆప్ వెంటే ఉందన్నారు. బీజేపీ ఆపరేషన్ లోటస్ ద్వారా తమ పార్టీలో వెన్నుపోట్లను ప్రోత్సహించి, చవకబారు రాజకీయాలకు పాల్పడుతోందని ఆప్ ఎంపీ సంజయ్‌సింగ్ విమర్శించారు. బీజేపీలో చేరినట్లు ప్రకటించిన రాఘవ్‌చద్దా, అశోక్‌మిట్టల్, సంద?పపాఠక్‌లపై అనర్హత వేటు వేయాలని రాజ్యసభ చైర్మన్‌కు విజ్ఞాపనపత్రం సమర్పిస్తామని వెల్లడించారు. ఆప్‌లో తిరుగుబాటుపై బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ స్పందిస్తూ.. తమది విభిన్నమైన పార్టీ అని చెప్పుకున్న ఆప్ ప్రస్తుతం అవినీతికి చిరునామాగా మారిందని ఆరోపించారు. మరోవైపు, ఆప్‌లో జరిగిన ఈ పరిణామాలపై సామాజిక కార్యకర్త అన్నాహజారే స్పందిస్తూ.. పార్టీ సరైన దారిలో వెళ్లి ఉంటే ఇలాంటిది జరిగి ఉండేది కాదని, ఇది పార్టీ నాయకత్వం వైఫల్యమేనని వ్యాఖ్యానించారు. పార్టీని వీడినవారు ఏవైనా ఇబ్బందులను ఎదుర్కొని ఉంటారని, అందుకే ఆ నిర్ణయం తీసుకొని ఉండవచ్చన్నారు.

# శంకర్‌గౌడ్ కన్నుమూత

**అపోలో ఆస్పత్రిలోనే పోస్టుమార్టం**
**రాత్రి 7 గంటలకు అంత్యక్రియలు**




**హైదరాబాద్, ఏప్రిల్ 24**
ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ పెట్రోల్ పోసుకుని, నిప్పంటించుకున్న డ్రైవర్ కోల శంకర్‌గౌడ్ (55) శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఆయన మృతదేహాన్ని వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజిపేటకు తరలించి అంత్యక్రియలు పూర్తిచేశారు. ఈ సందర్భంగా కార్మికుల ఆందోళన, బీజేపీ నేతల హడావుడితో కాస్త హైడ్రామా చోటు చేసుకుంది. మరోవైపు శంకర్‌గౌడ్ మృతి విషయం తెలిసిన ఆర్టీసీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ డిపోలు, బస్టాండ్లలో శంకర్‌గౌడ్‌కు నివాళి అర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా సమ్మె, ఆందోళనలను మరింత ఉధృతం చేశారు. పలుచోట్ల ర్యాలీలు, రాస్తారోకోలు, ధర్నాలతో నిరసన తెలిపారు. శంకర్‌గౌడ్ మృతితో ఆర్టీసీ కార్మికులు ఉద్వేగానికి లోనవడంతో ముందుజాగ్రత్తగా పోలీసులు ఎక్కడిక్కడ బందోబస్తును మరింత పెంచారు. కార్మికుల కదలికలను నిరంతరం పర్యవేక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల ఆందోళనల్లో బీఆర్ఎస్, బీజేపీ, వామపక్షాలు, ప్రజాసంఘాల నేతలు పాల్గొని మద్దతు ప్రకటించారు. పరిస్థితి ఉద్రిక్తంగా ఉండటంతో ఆర్టీసీ అధికారులు బలవంతంగా బస్సులు బయటికి తీయకుండా సంయమనం పాటించారు. దీనితో గురువారంతో పోలిస్తే శుక్రవారం రోడ్డెక్కిన బస్సుల సంఖ్య కాస్త తగ్గింది. దీనితో ప్రయాణికులకు తిప్పలు తప్పలేదు. దాదాపు రెండింతలు చార్జీలు చెల్లించి ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించారు. మహబూబ్‌నగర్‌లో, మణుగూరులో భారీ మానవహారాలుగా ఏర్పడి నిరసన తెలిపారు. నారాయణపేట, ఖమ్మంలో మౌన ప్రదర్శన నిర్వహించారు. కరీంనగర్, గోదావరిఖని, మంచిర్యాలలో ర్యాలీలు నిర్వహించారు. కరీంనగర్‌లో ఆర్టీసీ కార్మికుల ఆందోళనలో మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొని మద్దతు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నోటికి నల్ల రిబ్బన్లతో భారీ ర్యాలీ చేశారు. పాత కలెక్టరేట్ కార్యాలయం వద్ద వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఆది లాబాద్‌లో బస్సు డిపో ముందు కార్మికులు చేపట్టిన వంటావార్పు కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో తోపులాట, వాగ్వాదం చోటు చేసుకున్నాయి. పలువురు కార్మికులకు గాయాలయ్యాయి. నిర్మల్, భైంసా, మెదక్, సంగారెడ్డిలలో నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని, మౌన ప్రదర్శనలు నిర్వహించారు. సిద్ధిపేట జిల్లా దుబ్బాకలో కొవ్వొత్తుల ర్యాలీ చేశారు. హైదరాబాద్ శివార్లలోని హయత్‌నగర్ బస్‌డిపో వద్ద కార్మికులకు మద్దతుగా ఆందోళన చేస్తున్న బీజేపీ, వామపక్షాల నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దిల్‌సుఖ్‌నగర్ డిపో వద్ద శంకర్‌గౌడ్‌కు నివాళి అర్పిస్తూ ఆర్టీసీ జేఏసీ నేతలు, కార్మికులు కన్నీళ్లు పెట్టుకున్నారు.

## పాకిస్థాన్‌లో మళ్లీ చర్చలు

**వాషింగ్టన్, ఏప్రిల్ 24:** అమెరికా- ఇరాన్ మధ్య ఒకటి రెండు రోజుల్లో రెండో దఫా చర్చలు త్వరలో జరిగే అవకాశం ఉంది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ శుక్రవారం పాకిస్థాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ , సైన్యాధ్యక్షుడు అసిమ్ మునీర్‌తో ఫోన్‌లో చర్చలు జరిపారు. అనంతరం ఆయన పాకిస్థాన్ వెళ్లారు. ఇరాన్ అధికారుల బృందం కూడా ఇస్లామాబాద్‌కు రానున్నట్లు సమాచారం. అమెరికా ప్రభుత్వం కూడా ఇద్దరు ప్రతినిధులను పాక్‌కు పంపనుంది. పశ్చిమాసియా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్, ప్రత్యేక రాయబారి జారెడ్ కుష్నర్‌లను ఇరాన్‌తో చర్చల కోసం ఇస్లామాబాద్‌కు పంపుతున్నట్లు వైట్‌హౌస్ వర్గాలు వెల్లడించాయి. అవసరమైతే ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌ను కూడా ఇస్లామాబాద్ వెళ్తారని తెలిపాయి. అయితే, చర్చలపై ఇరాన్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. చర్చలు జరిగే అవకాశం ఉండటంతో పాక్ ప్రభుత్వం ఇస్లామాబాద్-రావల్పిండి జంట నగరాల్లో హై అలర్ట్ ప్రకటించింది. ప్రజల కద లికలపై కూడా ఆంక్షలు విధించింది. దీంతో స్థానికులు తీవ్ర ట్రాఫిక్ కష్టాలు ఎదుర్కొంటున్నారు. మరోవైపు, ఇరాన్‌పై అణ్వస్త్ర దాడులు చేసే ఉద్దేశం తమకు లేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పష్టంచేశారు. అణు బాంబులను ఎవరూ.. ఎవరిపైనా వేయటానికి తాము సమ్మతించబోమని తెలిపారు. స్థానిక కాలమానం ప్రకారం గురువారం ఆయన తన ఓవల్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఇరాన్‌పై అణు దాడి చేసే అవకాశం ఉందా? అని ఒక విలేకరి ప్రశ్నించగా.. 'ఇలాంటి మూర్ఖపు ప్రశ్న ఎందుకు అడుగుతున్నారు' అని అన్నారు.

# ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**1కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**నా తరపున సొంతంగా ఆర్టీసీ కార్మికుడు డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి 1లక్ష రూపాయలు ఆర్థిక సాయం**

**ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రయత్నించాలని డిమాండ్**



**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి ఏప్రిల్ 24**

గద్వాల జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో నందు ఆర్టీసీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతుగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మద్దతు తెలిపారు.ఆర్టీసీ కార్మికుడు వరంగల్ జిల్లా ఆర్టీసీ కార్మికుడు డ్రైవర్ శంకర్ గౌడ్ నిన్న మృతి చెందిన వారి చిత్రపటానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతునికి మనస్ఫూర్తిగా ప్రార్థించారు ఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో ఆర్టీసీ కార్మికులు కీలక పాత్ర పోషించారు. ఆర్టీసీ కార్మికులు ఏ ఏ సమస్యలతో అయితే సమ్మెను నిర్వహిస్తున్నా రో వెంటనే ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించి వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని సీఎంని కోరారు వేల మంది కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తూ వరంగల్ జిల్లా కార్మికుడు శంకర్ గౌడ్ తాను చనిపోతూ వేల మంది కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా ఉన్నదనారుఎవరు కూడా ఎలాంటి ప్రాణహాని చేసుకోరాదు ఇలాంటి ఈ పరిస్థితులు భవిష్యత్తులో పునరావతం కాకుండా ప్రభుత్వం వెంటనే తక్షణమే చర్యలు తీసుకొని కార్మికుల తో చర్చించి వారి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు.చనిపోయిన ఆర్టీసీ కార్మికుల కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఎక్స్ గ్రేషియా కోటి రూపాయలను ప్రకటించాలని ఆ కుటుంబానికి అండగా ఉండాలని కోరారు ప్రభుత్వం అంటేనే ప్రభుత్వ ఉద్యోగులు కార్మికులతో అందరూ కలిపితేనే ప్రభుత్వం ఏర్పడుతుంది కాబట్టి ప్రతి ఒక్కరిని ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కాపాడుకోవాలని కోరారు.మరణించిన కార్మికుడు కుటుంబానికి నా తరపున లక్ష రూపాయలను ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది అదేవిధంగా ఆర్టీసీ జేఏసీ నాయకులు కూడా ఆ కుటుంబానికి అండగా ఉండాలని అన్నారు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రయత్నిస్తానని అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్ జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు సాయి శ్యామ్ రెడ్డి రిజ్వాన్ పూడూరు చిన్నయ్య ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో ఉపాధి కూలీల సంక్షేమం దిశగా చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ /**
**మీడియా టుడే,ఏప్రిల్ 24, 2026:**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులలో ఉపాధి హామీ కూలీల సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శు క్రవారం జిల్లాలోని భీమిని మండల కేంద్రంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగామోహన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉష్ణోగ్రత తీవ్రమవుతున్న దృష్ట్యా ఉదయం 6 గంటలకు పని ప్రదేశానికి చేరుకొని 11 గంటల లోగా ఇళ్లకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, పని ప్రదేశాలలో నీడ, త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో రహదారులు, నిబంధనల ప్రకారం వ్యక్తిగత సంబంధిత పనులు మంజూరు చేస్తామని, కూలీలు 100 రోజుల పని పూర్తి చేసుకోవాలని తెలిపారు. గ్రామ సభల ద్వారా గుర్తించిన పనుల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు 90 రోజుల పని దినాలను ఉపాధి హామీ పథకం ద్వారా కల్పించడం జరుగుతుందని తెలిపారు. అవసరం అయిన వారికి ఇంకుడు గుంతలు, పశువుల షెడ్లు, ఫారం పాండ్లు, చాపల చెరువులు వంటి పనులను మంజూరు చేస్తామని తెలిపారు. పనుల నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తున్న భీమిని, బిట్టూరుపల్లి, చిన్న గుడిపేట క్షేత్ర సహాయకులు లీలావతి, సాయిరాం, సత్యనారాయణ లను శాలువాలతో సత్కరించి నగదు బహుమతి అందజేశారు.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, గర్భిణులు ఆసుపత్రులలోనే ప్రసవాలు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. సాధారణ ప్రసవాలు, సిజేరియన్ల వివరాలు తెలుసుకొని వైద్యులకు పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ బికర్ణదాస్ తో కలిసి హాజరు పట్టిక, భూభారతి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరిచూసి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.భీమిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామసభకు అధికారులతో కలిసి హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయితీరాజ్ వ్యవస్థ ద్వారా గ్రామ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పరిపాలన సౌలభ్యం కొరకు గ్రామ సర్పంచ్, ఎం పి టి సి, ఎం పి పి, జిల్లా పరిషత్ వ్యవస్థల ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించాలని, క్షేత్రస్థాయిలో స్థానికత కలిగిన ప్రజా ప్రతినిధులకు సమస్యలపై పూర్తి అవగాహన ఉంటుందని, తద్వారా సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అద్దుతాయని తెలిపారు. ఉపాధి హామీ పథకం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రభుత్వం పథకాలు విజయవంతం కావడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామసభకు అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతలు హాజరుకావాలని, గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు.అనంతరం కన్నేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. వేసవి అయినందున వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంల సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు తగ్గ అధ్యాపకులను తీర్చిదిద్దుతాం

**గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఫ్యాకల్టీ రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్**

**ప్రారంభోత్సవంలో డాక్టర్ రిచా శర్మ**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 24 :**



భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న అధ్యాపకులను తీర్చిదిద్దే చైతన్యవంతమైన కేంద్రంగా గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ను రూపొందించినట్టు విభాగాధిపతి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రిచా శర్మ పేర్కొన్నారు. హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం కొత్తగా రూపొందించిన అధ్యాపకుల గదులు, విద్యార్థుల కోసం నెలకొల్పిన కంప్యూటర్ ల్యాబ్ ను అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు శు క్రవారం లాంఛనంగా ప్రారంభించి, అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఆయా ప్రదేశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ రిచా శర్మ మాట్లాడుతూ, ఈ కొత్త మౌలిక సదుపాయాల వెనుక ఉన్న దార్శనికతను వివరించారు. విద్యాపరమైన సహకారాన్ని, అర్థవంతమైన సంభాషణలను ప్రోత్సహించి, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అధ్యాపకులను తీర్చిదిదు ద్దుతున్నట్టు తెలియజేశారు. వినూత్నమైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించడం ద్వారా గీతం యొక్క బహుళ విషయక విద్యా సంస్కృతిని బలోపేతం చేయడానికి తమ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కట్టుబడి ఉందన్నారు. జాతీయ విద్యా విధానం -2020 దార్శనికతకు అనుగుణంగా, 2026-27 విద్యా సంవత్సరం నుంచి రెండు నాలుగేళ్ల సమీకృత ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాలను (ఐటీఈపీ) ప్రారంభించనున్నట్టు కూడా డాక్టర్ రిచా శర్మ ప్రకటించారు. విషయ పరిజ్ఞానాన్ని వృత్తిపరమైన ఉపాధ్యాయ శిక్షణతో అనుసంధానించేలా బీఎస్సీ బీఈడీ, బీఏ బీఈడీ కోర్సులను రూపొందించినట్టు తెలియజేశారు. బలమైన బోధనా నైపుణ్యాలు, తరగతి గది నిర్వహణ సామర్థ్యాలు, సమకాలీన విద్యా పద్ధతులపై విద్యార్థులు లోతైన అవగాహనను పెంపొందించుకుంటూ, సైన్స్, గణితం, ఆంగ్లం లేదా సాంఘిక శాస్త్రాలలో ప్రత్యేకత సాధిస్తారని ఆమె వివరించారు. వ్యక్తిగత మార్గదర్శనం, ఉన్నత-నాణ్యత గల విద్యా ప్రమాణాలను నిర్ధారించడానికి, ఒక్కో కోర్సులో 50 మంది విద్యార్థులకు మాత్రమే ప్రవేశం కల్పిస్తామని డాక్టర్ రిచా శర్మ వెల్లడించారు. ప్రతిభావంతులైన అభ్యర్థులకు ఉపకార వేతనాలిచ్చి ప్రోత్సహిస్తున్నామన్నారు. నిష్పక్షపాతమైన, ప్రతిభ ఆధారిత ఎంపిక ప్రక్రియను నిర్ధారిస్తూ, జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి తరపున జాతీయ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఎన్.సీ.ఆర్.టీ)లో చూపిన ప్రతిభ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తామని ఆమె స్పష్టీకరించారు. స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ స్థాపనతో, భవిష్యత్తు తరగతి గదులను తీర్చిదిద్దగల సమర్థవంతమైన, దూరదృష్టి గల విద్యావేత్తలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో, విద్యాపరమైన శ్రేష్ఠత, ఆవిష్కరణల పట్ల గీతం తన నిబద్ధతను మరోసారి పునరుద్ఘాటిస్తోందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ లతో పాటు పలువురు డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెలిదండ పాఠశాల అభివృద్ధికి మొదటి రోజే అపూర్వ స్పందన: విరాళాల సేకరణలో మహిళల చొరవ

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 24)**



గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో మన ఊరి బడిని భావితరాలకు దేవాలయంగా తీర్చిదిద్దే లక్ష్యంతో వెలిదండ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కమిటీ చేపట్టిన విరాళాల సేకరణకు మొదటి రోజే గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది. పాఠశాలలో అత్యాధునిక వసతుల కల్పన కోసం నిర్వహిస్తున్న "సాంస్కృతిక మేళా" నిధుల సేకరణ కార్యక్రమంలో ప్రతి కుటుంబం స్వచ్ఛందంగా భాగస్వాములవుతున్నారు.కుటుంబ సమేతంగా సహకారం కార్యక్రమం ప్రారంభమైన మొదటి రోజే గ్రామంలో సందడి నెలకొంది. ప్రతి ఇంట్లో ఎంతమంది సభ్యులు ఉంటే అంతమందికి టిక్కెట్లు కొనుగోలు చేస్తూ, తమ పిల్లల చదువుల కోసం గ్రామస్తులు పెద్ద మనసుతో సహకారం అందిస్తున్నారు. గ్రామ ప్రజలు, యువత, ముఖ్యంగా మహిళలు, వృద్ధ మహిళలు సైతం ఉత్సాహంగా ముందుకు వచ్చి తమ వంతు విరాళాలు అందజేయడం విశేషం.గ్రామస్తుల ఆనందంమొదటి రోజే లభించిన ఈ అద్భుతమైన స్పందనను చూసి గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు అత్యంత సంతోషంగా ఉన్నారు. మన ఊరి బడి అభివృద్ధి కోసం గ్రామం అంతా ఏకతాటిపైకి వచ్చి చూపిస్తున్న ఈ ఐకమత్యం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది అని ఊరందరి మాట.

# ఐకెపి సెంటర్ గరిడేపల్లి యందు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ పంపిణీ

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 24)**



ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి డాక్టర్ వి నరేష్ ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్ గరిడేపల్లి యందు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగినది ఈ సందర్భంగా వడదెబ్బ గురిశీచి వివరించడం జరిగినది ఉదయం 11 గంటల లోపు మధ్యాహ్నం మూడు గంటల తర్వాత పని చేసుకోవాలని సూచించారు ఒకవేళ తప్పని పరిస్థితుల్లో బయటకు వెళితే గొడుగు చెప్పులు ధరించాలని కాటన్ దుస్తులు ధరించాలని టోపీ పెట్టుకోవాలని సూచించారు రోడ్లపై దొరికే పానీయాలు తీసుకోవద్దని తెలిపారు మజ్జిగ నిమ్మ రసాలు కొబ్బరి నీళ్లు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తీగల నరసింహ వెంకటరమణ కవిత తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిపల్లి గ్రామంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

**మిర్యాలగూడ, ఏప్రిల్ 24 (మీడియా టుడే):**



యాదగిరిపల్లి గ్రామంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ టౌన్ ప్రెసిడెంట్ గాయం ఉపేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంసీపీటీసీ అప్పనబోయిన వెంకటయ్య, ఐఎన్టియుసి హమాలి యూనియన్ ఉపాధ్యక్షుడు బంటు రామచంద్రు, ఉపసర్పంచ్ కంటు నాగమ్మ, వార్డ్ సభ్యులు జిట్టబోయిన వెంకన్న, పొదిల బలరాములు, దుండిగాల రామకృష్ణ, కనేకంటి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు ఇరగదిండ్ల యాదగిరి, కరంపూడి రవి, వాస్కుల పరమేష్, గువ్వల లచ్చయ్య, గ్రామ కార్యదర్శి విజయ్, కన్నెకంటి శివ తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన తాజా మాజీ కార్పొరేటర్ పుష్ప నాగేష్



**రామచంద్రాపురం/ పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 24 :**

గచ్చిబౌలి లోని జోనల్ కమిషనర్ కార్యాలయంలో రామచంద్రపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ శుక్రవారం జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే ని కలిసి వినతి పత్రం సమర్పించారు. పుష్ప నాగేష్ యాదవ్ వెంట కాకతీయ నగర్ కాలనీ అధ్యక్షులు అమృత్ సాగర్, కార్యవర్గ సభ్యులు ఉన్నారు. కాకతీయ నగర్ కాలనీ లో ఉన్న 2,000 గజాలలో హెచ్ఎండిఏ నిధుల ద్వారా సుమారు రూ. 3.50 కోట్లతో కాకతీయ నగర్ థీమ్ పార్క్ పనులు చేయించి, తాజా మాజీ మేయర్ తో కలిసి ప్రారంభోస్థావం చేశామన్నారు. ఇక్కడ సమస్య ఏమిటంటే హెచ్ఎండిఏ విభాగం ద్వారా పనులు చేపట్టడం వల్ల నూతనంగా ఏర్పాటు అయిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా కరెంటు మీటర్, వాచ్మెన్ ఇతర పనులు కొరకు హెచ్ఎండిఏ నుంచి సిఎంసి కి పార్క్ హ్యాండోవర్ చేసుకుని పైన నిలిచిపోయిన పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. వారితో నరేంద్ర బాబు, రాములు, రమేష్, ధనసిరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ వ్యవస్థాపక దినోత్సవం

### సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి



( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 24)

ఈరోజు నూతనముగా ఏర్పడిన కొండాయిగూడెం గ్రామపంచాయతీలో పంచాయతీరాజ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు మరియు సర్పంచ్ కందుల మంగమ్మ కోటిరెడ్డి గారు ఉపసర్పంచ్ కర్ణ శిరీష మోహన్ రెడ్డి వార్డు మెంబర్లు దొంగరి సునీత శోభన్ బాబు కేదార్ చెన్నారెడ్డి కందుల నాగిరెడ్డి మాతంగి ప్రశాంత్ మాతంగి కోటేశ్వరి నరసరావు ఆశా వర్కర్ సంఘ బంధం అధ్యక్షురాలు మహిళా సంఘం సభ్యులు మరియు గ్రామ పెద్దలు కర్నే ప్రతాపరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు కర్ణ దామోదర్ రెడ్డి కర్ణ సైదిరెడ్డి గ్రామపంచాయతీ సెక్రటరీ రాము మరియు సిబ్బంది తదితరులు పాల్గొని గ్రామంలోని సమస్యల గురించి మాట్లాడి గ్రామ అభివృద్ధి గురించి గ్రామపంచాయతీ బిల్డింగు శాంక్షన్ చేయించినందుకు ఉత్తంకుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానం చేయనైనది.

## గ్రామాలకు వెన్నుముక పంచాయతీరాజ్ వ్యవస్థ: సర్పంచ్ దున్నా శ్రీనివాస్




నడిగూడెం, ఏప్రిల్ 24 ( మీడియా టుడే) ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన భారతదేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ గ్రామ పరిపాలనకు వెన్నెముకని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1991లో ప్రధానమంత్రి పీవీ నరసింహారావు హాయంలో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టారని 1992 లో ఆమోదం పొంది, 1993 ఏప్రిల్ 24న బిల్లు అమల్లోకి వచ్చిందని అదే రోజును పంచాయతీరాజ్ వ్యవస్థ దినోత్సవంగా పరిగణించటం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా ఒకే విధానమైన పంచాయతీ వ్యవస్థ ఉండాలనే లక్ష్యంతో పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు చేశారన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో గ్రామ ప్రజలే గ్రామ అభివృద్ధికి పాటుపడేందుకు వీలు కల్పించారని దింతో పంచాయతీరాజ్ వ్యవస్థ గ్రామాల అభివృద్ధికి తోడ్పడిందన్నారు. ఈ వ్యవస్థ మూడు స్థాయిల్లో ఉందని గ్రామపంచాయతీ, మండల పరిషత్ ,జిల్లా పరిషత్తులుగా అమలులో ఉందని పంచాయతీరాజ్ వ్యవస్థ దేశవ్యాప్తంగా గ్రామీణ అభివృద్ధి ,విద్య ,ఆరోగ్యం, మౌలిక సదుపాయాల్లో కీలక పాత్ర పోషిస్తుందని సర్పంచ్ శ్రీనివాస్ అన్నారుగ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించిన ప్రతిజ్ఞను ప్రజలతో చేపించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దున్నా లింగయ్య, పోలెబోయిన విజయ నాగరాజ్,నాగవరపు సరస్వతి రాము, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, వివో నోసిన లావణ్య, గ్రామస్తులు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్తున్న డీఎస్పీ రాజశేఖర రాజు ని మర్యాదపూర్వకంగా కలిసిన జనయేత్రీ ఫౌండేషన్



మిర్యాలగూడ, ఏప్రిల్ 24 (మీడియా టుడే): మిర్యాలగూడ డివిజన్ లో తన అమూల్యమైన సేవలందించి, తనదైన ముద్ర వేసుకుని నేడు బదిలీపై వెళ్తున్న డీఎస్పీ రాజశేఖర రాజు ని జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా మునీర్ అహ్మద్ షరీఫ్, జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాజశేఖర రాజు మాట్లాడుతూ జనయేత్రీ ఫౌండేషన్ స్థాపించి తనదైన శైలిలో సామాజిక సేవలు అందిస్తున్న మునీర్ తో తమ అనుబంధం మరచిపోలేనిదని అన్నారు. గతంలో జనయేత్రి కార్యక్రమాల్లో పాల్గొన్న జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ లో శాంతి భద్రతలను కాపాడటంలో డీఎస్పీ రాజశేఖర రాజు సేవలు ఎనలేనివని కొనియాడారు. విధి నిర్వహణలో తనదైన ముద్ర వేసుకున్న డీఎస్పీ రాజశేఖర రాజు రాజకీయాలకతీతంగా, ముఖ్యంగా మాదకద్రవ్యాలు పై బాగా ఫోకస్ పెట్టి, యువతను వాటికి దూరం గా అవగాహన కల్పిస్తూ నిస్వార్ధంగా నిజాయితీగా పనిచేశారనీ వ్యాఖ్యానించారు. ఈ బదిలీపై వెళ్ళడం అనేది వారి జీవితంలో మరో ఉన్నతమైన స్థానానికి వెళ్ళేదిగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనయేత్రీ ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పోగుల సందీప్, నల్గొండ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కొమరోజు యాదగిరి, ఫౌండేషన్ కుటుంబ సభ్యులు షాహిర్, రఫీ, సైలాని బాబా, గోపి, జర్నలిస్ట్ సామాజిక వేత్త వేణుగోపాలచారి తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల్లో ‘బిఎస్ఎన్ఎల్’ సేవలు మెరుగుపరచాలి

**ఖమ్మం ?ఎంపీ రఘురాంరెడ్డి క్యాంపు కార్యాలయంలో సమావేశం**

**టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ అధికారులకు సూచించిన టీఏసీ సభ్యులు**



మీడియా టుడే ఖమ్మం ఆర్సి

ఖమ్మం: గ్రామీణ,మారుమూల ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ సమస్యలను తక్షణమే పరిష్కరించి, వినియోగదారులకు వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అందించాలని టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ(టీఏసీ) సభ్యులు బిఎస్ఎన్ఎల్ అధికారులను కోరారు. శుక్రవారం ఖమ్మంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో టీఏసీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న నెట్‌వర్క్ ఇబ్బందులపై కమిటీ సభ్యులు అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.?సమావేశంలో కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, రంజిత్ నాయక్, మచ్చా రామారావు, సత్యనారాయణ రెడ్డి తదితరులు మాట్లాడుతూ పలు కీలక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

**అనేక అంశాల ప్రస్తావన**

కూసుమంచి ప్రాంతంలో ఇంటర్నెట్ సేవలు అత్యంత పేలవంగా ఉన్నాయని, ఈ సమస్యను పరిష్కరించాలని, వినియోగదారుల కోసం బీఎస్ఎన్ఎల్ ఖమ్మం కార్యాలయంలో సిమ్ కార్డులు నిరంతరం అందుబాటులో ఉంచాలని కోరారు. ?బోనకల్, చింతకాని మండలాల్లో నెట్‌వర్క్ పరిధిని విస్తరించేందుకు మరిన్ని నూతన టవర్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.?గోవిందాపురం గ్రామంలో బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ అస్సలు అందడం లేదని, అధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి పరిశీలించాలని కోరారు. వైరా, బ్రాహ్మణపల్లి, ఉప్పలమడక గ్రామాల్లో నెలకొన్న సిగ్నల్ సమస్యలను పరిష్కరించాలన్నారు.

**నూతన టవర్ల ఏర్పాటుకు తీర్మానం**

ఖమ్మం రూరల్ మండలం కస్నా తండా, నగరంలోని ఇందిరానగర్, గోశాల ప్రాంతాల్లో మెరుగైన సిగ్నల్ కోసం నూతన టవర్ల ఏర్పాటు అంశాన్ని త్వరితగతిన ఆచరణలోకి తేవాలని సమావేశం తీర్మానించింది.

**?అధికారుల అభయం..**

టీఏసీ ?సభ్యుల విజ్ఞప్తులపై బిఎస్ఎన్ఎల్ డీజీఎం రాజశేఖర్, ఏజీఎం స్పందిస్తూ.. సమస్య తీవ్రతను బట్టి ప్రాధాన్యత క్రమంలో అవసరమైన చోట కొత్త టవర్లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ రఘురాంరెడ్డి సూచనల మేరకు పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి, సిగ్నల్, ఇంటర్నెట్ సేవలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# నైపుణ్యాభివృద్ధితో యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు

**ప్రభుత్వ పథకాలతో స్వయం ఉపాధి సాధించాలి: జిల్లా కలెక్టర్ అంకిత్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్24(మీడియా టుడే):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పాల్వంచలోని నవ వొకేషనల్ కేంద్రంలో నైపుణ్యాభివృద్ధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మహిళలు, పురుషులతో కలెక్టర్ ప్రత్యక్షంగా మట్లాడి వారికి అందుతున్న శిక్షణ నాణ్యత, శిక్షణ కాలవ్యవధి, శిక్షణ అనంతర ఉపాధి అవకాశాలు, ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలు, ఆదాయ సాధన అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా 2010లో స్థాపించబడిన “నవ భారత్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్” ద్వారా పరిసర ప్రాంతాల పేద యువతకు వెల్డింగ్, ఎలక్ట్రికల్, ఫిట్టర్, సోలార్ టెక్నీషియన్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో నాణ్యమైన ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఇప్పటివరకు 2200 మందికి స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అందించగా, ప్రస్తుత సంవత్సరంలో 80 మందికి శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు.శిక్షణ పొందిన అభ్యర్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలతో పాటు ప్రైవేటు సంస్థల్లో, అలాగే విదేశాల్లో కూడా ఉపాధి పొందడం గర్వకారణమని కలెక్టర్ అన్నారు.అనంతరం నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ,సంప్రదాయ విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు కలిగి ఉంటేనే ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని తెలిపారు. కేవలం డిగ్రీలు పొందడం సరిపోదని, ఉద్యోగ రంగం అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ స్కిల్స్‌ను అభ్యసించడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు.ప్రస్తుతం పరిశ్రమలు, సర్వీస్ రంగాలు నైపుణ్యంతో కూడిన సిబ్బందిని కోరుకుంటున్నాయని, వెల్డింగ్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫిట్టింగ్, సోలార్ టెక్నాలజీ, మెషిన్ ఆపరేషన్, డిజిటల్ సర్వీసులు వంటి రంగాల్లో శిక్షణ పొందిన వారికి మంచి డిమాండ్ ఉందన్నారు.వృత్తి విద్య కేవలం ఉద్యోగాలకు మాత్రమే పరిమితం కాకుండా స్వయం ఉపాధికి కూడా బలమైన మార్గం చూపుతుందని అన్నారు.శిక్షణ పొందిన యువత యూనిట్లు ప్రారంభించి ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ పథకాలను యువత పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.చేతివృత్తులకు గౌరవం పెంచుకుని చిన్న స్థాయిలో ప్రారంభించిన వ్యాపారాలను క్రమంగా అభివృద్ధి చేసుకుంటే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు

**ఏటీసీ కేంద్రాల ద్వారా వృత్తి విద్యా కోర్సుల్లో నైపుణ్యం - కలెక్టర్.**

రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సదుపాయాలతో ఏటీసీ కేంద్రాల ద్వారా వృత్తి విద్యా కోర్సుల్లో నైపుణ్యం సాధించేలా విస్తృత కార్యక్రమాలు చేపడుతోందని, సంప్రదాయ కోర్సులతో పాటు సోలార్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ పొందడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని సూచించారు.అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేయడంతో పాటు, చేతివృత్తుల ద్వారా గత నెలలో సాధించిన ఆదాయానికి గుర్తింపుగా చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, తహసీల్దార్ ధారా ప్రసాద్, నవ భారత్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్ హెచ్ఆర్ శ్రీనివాసరెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి ఉపేందర్, ఏపీఎం వెంకయ్య, మహిళా సాధికారిక ప్రతినిధులు, నవ ఒకేషనల్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దాతలు స్పందిస్తే ప్రాణాలు నిలబడుతాయి

**చిన్న వయసులో పెద్ద కష్టం- క్యాన్సర్ తో. పోరాడుతున్న రిషికేశ్వర్**

**వైద్యానికి రూ.35 లక్షల అప్పు చేసిన వైనం- మరో రూ.20 లక్షలు ఉంటే ప్రాణాలు నిలబడుతాయి.**

మందమర్రి / మీడియా టుడే ఏప్రిల్ 24, 2026:

ఉన్నంతలో సర్దుకుంటూ తమ పిల్లలను ప్రయోజకులను చేయాలని ఆ తల్లిదండ్రులు కోరుకున్నారు. ఈ క్రమంలో ఎదురైన ఒక్కో కష్టాన్ని దాటుకుంటూ ముందుకు సాగారు. అయినా కూడా ఆ దేవుడు వారిపై దయ చూపలేదు. బడికి వెళ్లి చదువుకుంటూ.. తోటి పిల్లలతో ఆడుకునే వయసులోనే మాయరోగం వెంటాడింది. ఫలితంగా ఒక్కసారిగా ఆ కుటుంబం అప్పుల ఊబిలో చిక్కుకుని ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న మానవీయ కథనం

**ఉపాధ్యాయులుగా పనిచేస్తూ**

మందమర్రి రెండోజోన్లో నివాసం ఉంటున్న వేనవంక నారాయణ- శ్రీలత దంపతులకు కూతురు మనస్విత కొడుకు రిషికేశ్వర్ సంతానం. ఈ దంపతులు ప్రైవేట్ ఉపాధ్యాయులుగా పనిచేస్తూ తమ పిల్లలకు ఏ లోటు రాకుండా మంచిగా చూసుకుంటున్నారు. కొడుకు రిషికేశ్వర్ మందమర్రి మాంటిస్సోరి పాఠశాలలో 4వ తరగతి, కూతురు మనస్విత మోడల్ పాఠశాలలో 8వ తరగతి పూర్తి చేశారు. చిన్నతనం నుంచి చదువులో చురుకుగా ఉండే రిషికేశ్వర్ తల్లిదండ్రులు, తోటి వారి పట్ల బాధ్యతగా, మంచిగా ఉండేవారు.

**ఈ కష్టం పగవాడికి రావద్దు**

నాలుగు నెలల క్రితం రిషికేశ్వర్ తోటి పిల్లలతో ఆడుకుంటూ ఒక్కసారిగా అస్వస్థతకు గురైయ్యారు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు మంచిర్యాల, కరీంనగర్, వరంగల్ ఆసుపత్రుల్లో హైదరాబాద్ చూపించిన నయం కాలేదు. దీంతో హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయగా క్యాన్సర్ (బ్లడ్ క్యాన్సర్, ఏఎంఎల్)గా వైద్యులు నిర్ధారించడంతో ఒక్కసారిగా తల్లిదండ్రులకు గుండె ఆగినంత పని అయింది. అభం శుభం తెలియని ఈ వయస్సులో కొడుకు ప్రాణంతకమైన జబ్బు రావడం ఏంటి దేవుడా అని నిద్రలేని రాత్రుళ్ళు గడిపారు. షాక్ నుంచి కొలుకోవడానికి చాలా రోజుల సమయం పట్టింది. ఆడిపాడే వయస్సులో కొడుకు దయనీయ పరిస్థితి చూసి మౌనంగా రోదిస్తున్న తీరు అందరిని కలిచివేసింది.

**రూ.35లక్షల అప్పు మరో రూ.20 లక్షలు కావాలి**



పదేళ్ల వయసు ఉన్న కొడుకును కాపాడుకునేందుకు ఆ తల్లిదండ్రులు ఎక్కని గడప లేదు. మొక్కని దేవుడు లేదంటే అతిశయోక్తికాదు. దొరికిన చోటల్లా స్తోమతకు మించి రూ. 35 లక్షలు అప్పు చేసి మరి నాలుగు నెలలుగా కొడుకు వైద్య చేయి స్తున్నారు. తమ్ముడిని రక్షించుకు నేందుకు అక్క మనస్విత సైతం తన బోన్ మ్యార్’. ఇచ్చిందంటే ఆ కుటుంబంలో ప్రేమ అప్యాయతలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం పూర్తి వైద్యం అందించి బాబు బ్రతికి బయటకు రావాలంటే మరో రూ.20 లక్షల అవసరం ఉందని వైద్యులు తెలిపారు. ఇప్పటికే అప్పు కోసం తిరిగి తిరిగి మానసికంగా , శారీరకంగా అలసిపోయిన తల్లితండ్రులు ఎవరైన దాతలు వచ్చి
అడుకోబోతారా అని దయనీయ స్థితిలో ఎదురు చూస్తున్నారు.

**మూడేళ్ల క్రితం అగ్ని ప్రమాదం**

మూడేళ్ల క్రితం వీరి కుటుంబ సభ్యులందరు బయటకు వెళ్లగా షాట్ సర్క్యూట్ కారణంగా ఇళ్లు పూర్తిగా దగ్ధం అయింది. ఇంట్లో ఉన్న సామగ్రి, వస్తువులు కాలిపోగా రూ.10 లక్షల నష్టం వాటిల్లి కుటుంబం రోడ్డున పడింది. ఈ సంఘటన నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న సమయంలో ఇప్పుడు ఈ దుస్థితి రావడంతో వీరి కుటుంబం కన్నీటి పర్యంతం అయింది. మనసున్న దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జిల్లా స్థాయి పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమం

**పౌష్టికాహారంపై అవగాహన పెంపే లక్ష్యం- జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనీనా**

**ఆరోగ్యవంతులైన పౌరులే దేశానికి అసలైన సంపద - అదనపు కలెక్టర్ విద్యాచందన**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్24(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని మీటింగ్ హాల్‌లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారిణి జె. స్వర్ణలత లెనీనా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాల్లో విద్యాభ్యసించిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే, అక్షరాభ్యాసం, అన్నప్రాసన, గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోషణ పక్వాడలో ప్రతిభ కనబరిచిన సిడిపీవోలు, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ విద్యాచందన మాట్లాడుతూ ,ఆరోగ్యవంతులైన పౌరులే దేశానికి అసలైన సంపద అని అన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, పోషణ పక్వాడ స్ఫూర్తిని ఏడాది పొడవునా కొనసాగించాలని సూచించారు.2026 నాటికి జిల్లాను పోషకాహార లోప రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకోవాలని పేర్కొన్నారు.జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనీనా మాట్లాడుతూ, జిల్లాలోని 2061 అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారంపై విస్తృత అవగాహన కల్పించామని తెలిపారు. గర్భిణీలు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలతో పాటు పోషకాహారం తీసుకోవాలని, పుట్టిన శిశువుకు మొదటి ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు.పిల్లల ఎదుగుదల, ఆరోగ్యంపై అవగాహన పెంపు కోసం అంగన్వాడీ కేంద్రాల్లో సామూహిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ డెవలప్మెంట్ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి శ్రీలత, వైద్య శాఖ అధికారులు, సిడిపీవోలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, పోషణ అభియాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28న ముఖ్యమంత్రి ఇంటికి ఏఐఎస్ఎఫ్ పాదయాత్ర

**విద్యార్థులకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శి కామ్రేడ్ కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 24**
విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ ఫీజు బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 28న ముఖ్యమంత్రి ఇంటికి పాదయాత్ర వాలుపోస్టార్ ను సుభాష్ నగర్ లోని కార్మిక భవనంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్,స్కాలర్ షిప్స్ విడుదల కాకపోవటంతో ప్రవేట్ యాజమాన్యాలు వార్షిక ఫీజులు, పరీక్ష ఫీజులు చెల్లించి హాల్ టికెట్లు, సర్టిఫికేట్స్ తీసుకోవాలని విద్యార్థులను వేధింపులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల కాకుంటే విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకొని ప్రభుత్వం ఇచ్చిన తర్వాత విద్యార్థులు చెల్లించాలని పేద, మధ్య తరగతి విద్యార్థులకు వ్యతిరేకంగా హైకోర్టు ఇచ్చిన తీర్పు పై ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం అన్యాయమన్నారు. దీంతో ప్రవేట్ కళాశాలల యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని హైకోర్టు తీర్పును



పున:సమీక్షించాలని కోరారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు ఆసరాగా ప్రవేశ పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని నిధులు ఇవ్వకుండా అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తోందని అందుకే ముఖ్యమంత్రి ఇంటికి పాదయాత్ర కు సిద్ధమవుతున్నామని అన్నారు ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రినీ నియమించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ బర్రెంకల శ్రీహరిక, జిల్లా ఉపాధ్యక్షులు పెండెల అధిత్య, శశి కుమార్, వంశీ పాల్గొన్నారు

# సహకార సంఘాలపై ప్రభుత్వం కక్ష్య సాధింపు తగదు

**నామీనేటెడ్ విధానం పై నిర్ణయం వెనక్కి తీసుకోవాలి**

**ప్రజాస్వామ్యయూతంగా సహకార ఎన్నికలు నిర్వహించాలి**

**విలేకరుల సమావేశం లో సహకార సంఘాల జిల్లా ఫోరం బాధ్యుల డిమాండ్.**



**జగిత్యాల మీడియా టుడే - ఏప్రియల్ 24..**
తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఏసిఎస్) మరియు జిల్లా సహకార కేంద్ర బ్యాంకులకు (డిసిసిబి ) ఎన్నికలు నిర్వహించడానికి బదులుగా, నామినేటెడ్ కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించింది. వ్యవసాయ మార్కెట్ కమిటీల తరహాలోనే, ఈ సంఘాలకు కూడా ప్రభుత్వం నేరుగా సభ్యులను నియమించాలని భావిస్తోందని.ఈ నిర్ణయంపై సహకార సంఘాల నాయకులు తీవ్రంగా మండిపడుతున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార వ్యవస్థలో నామినేటెడ్ పద్ధతిని ప్రవేశపెట్టాలనే ప్రభుత్వ నిర్ణయంపై జిల్లా సహకార సంఘాల ఫోరం తీవ్రంగా స్పందించింది. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విరుద్ధమని, ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేకనే ప్రభుత్వం అడ్డదారిలో నామినేటెడ్ విధానాన్ని తెస్తోందని నాయకులు విమర్శిస్తున్నారు. సహకార సంఘ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో జరపాలని, సంఘంలోని సభ్యులు ఎన్నుకోవాలి కానీ నామినేటెడ్ రూపంలో సంఘ సభ్యులు ఎన్నుకోబడకూడదని గుర్తు చేస్తూ, నామినేటెడ్ గా ఎన్నుకున్న వారు జవాబుదారుతనంగా ఎవరికి ఉంటారని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వానికి వసూళ్ల పైన సెటిల్మెంట్ల పైన మాత్రమే చిత్తశుద్ధి ఉందని, సహకార వ్యవస్థ కాంగ్రెస్ కార్యకర్తల పదవుల పందెం కాదని, జిల్లాలో ఉన్న 52 సహకార సంఘాలకు ఎన్నికల నిర్వహించాల్సిందేనని పేర్కొన్నారు.అలాగే రైతులే ముఖ్యమని, సహకార రంగానికి రైతులే వెన్నుముక అని, రాజకీయ జోక్యం వల్ల ఈ వ్యవస్థ నిర్వీర్యమవుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తు సహకార వ్యవస్థ రైతుల చేత నిర్మించబడి ఉంటుంది దాన్ని నిర్వీర్యం చేయాలని ప్రభుత్వశీ కుట్రలు పన్నుతు, ఎన్నికల్లో గెలవేమోనని ప్రభుత్వం బయపడుతుందని ఎద్దేవా చేశారు.రేవంత్ రెడ్డి సహకార సంఘ సభ్యులను నామినేటెడ్ చేస్తే..మోడీ అసెంబ్లీకి ఎమ్మెల్యేలను నామినేటెడ్ చేస్తా అంటాడని ప్రజాస్వామ్యాన్ని కూణీ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సహకార సంఘాలపై ప్రభుత్వం కక్ష్య సాధింపు తగదని ఆక్షేపిస్తూ, సహకార వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని వారు ఆరోపిస్తున్నారు. మొత్తంగా, సహకార సంఘాల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగాలని, నామినేటెడ్ కమిటీల ఏర్పాటును అడ్డుకుంటామని సహకార సంఘం నాయకులు స్పష్టం చేస్తున్నారు.ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే న్యాయపోరాటం చేస్తామని, అలాగే రైతులను సమీకరించి ప్రజాక్షేత్రంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈనాటి పాత్రికేయ సమావేశంలో తాజా మాజీ అధ్యక్షులు అయిల్నేని సాగర్ రావు,రాజా సుమన్ రావ్, మహిపాల్ రెడ్డి, వెంకట మాధవ్, మధు సుధన్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ నేతల ధర్నా

## కలెక్టర్‌కు వినతి

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : రైతులు గత కొద్ది రోజులుగా పడుతున్న ఇబ్బందులను, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మంలో రైతు మహా ధర్నా చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మదు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున తరలి వచ్చిన రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా చేపట్టారు. మొక్కజొన్నలను, వరిని కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ.. జే.సీ శ్రీనివాసరెడ్డికి లికిత పూర్వకంగా వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఇతర పార్టీ ముఖ్య నాయకులు హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ విధానాలను, రైతులు పట్ల వ్యవహరిస్తున్న తీరును తప్పుబట్టారు. ప్రభుత్వంపై విమ్మర్శలు చేశారు.



# బిఆర్ఎస్ నాయకులకు రైతుల పక్షన మాట్లాడే అర్హత లేదు

**పత్రిక సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.అనంతరం రాయల మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు రైతుల పక్షాన ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు..మీకు రైతుల పక్షాన మాట్లాడే అర్హత లేదన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో చరిత్రలో పండనంతా విధంగా గత సంవత్సరం,ఈ సంవత్సరం వరి, మొక్కజొన్న పండడం హర్షనీయమన్నారు..రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు.దానికి తక్కట్టుగానే ప్రభుత్వం అన్ని విధాలుగా రైతు పండించిన పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు కోనుగోలు చేస్తామన్నారు.వీరు మోసలి కన్నీరు...

# వేణుగోపాలపురం మత్స్య సహకార సంఘం చైర్మన్ ఏకగ్రీవం



**నడిగూడెం, ఏప్రిల్ 24 ( మీడియా టుడే)**
సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం వేణుగోపాలపురం గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా అల్లి వెంకటేశ్వర్లు శుక్రవారం రోజున జరిగినటువంటి మత్స్య సహకార సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి సీనియర్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ అధికారి బి చంద్రకళ ఉదయం 10 గంటలకు వేణుగోపాలపురం గ్రామపంచాయతీలో నామినేషన్ల అనంతరం 9 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు అల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గొర్రె ఉపేందర్, కార్యదర్శిఅల్లి గురిజీ డైరెక్టర్లు అల్లి నాగేందర్, గొర్రె వెంకటేశ్వర్లు, గొర్రె ఎల్లేష్, నార్ల శీను, నార్ల వెంకన్న, అల్లి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గుండ్లపల్లి వెంకన్న పాల్గొన్నారు

# కన్నుల పండుగగా స్టాండర్డ్ స్కూల్ 20వ వార్షికోత్సవ వేడుకలు

**అక్షరాల పూధోటలో పట్టాలు అందుకున్న పసి మొగ్గలు**



**జగిత్యాల మీడియా టుడే - ఏప్రియల్ 24..**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్టాండర్డ్ క్రియేటివ్ స్కూల్ యొక్క 20వ వార్షికోత్సవ వేడుకలు ఓ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గొడికె గంగాధర్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశ పౌరులని విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడంలో స్టాండర్డ్ స్కూల్ అభినందనీయం అన్నారు.విద్య అనేది మార్కుల వేట కాకుండదని సమాజం పట్ల బాధ్యత నైతిక విలువలు నేర్పే ఆయుధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మెడల్స్ తో పాటు బహుమతులు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పాఠశాల అండగా నిలబడుతుందని వారి విజయాలు తల్లిదండ్రులకు పాఠశాలకు గర్వకారణమని పునరుద్ఘాటించారు. ఆనంతరం సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో శ్యామ్ శశిధర్ న్యాయవాది సూర్యనారాయణ ప్రసాద్ మహమ్మద్ గౌరి హెడ్ మాస్టర్ సరళ ఉపాధ్యాయులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి అధికారిక నిర్వహణపై హర్షం వ్యక్తం

**మణుగూరు ,ఏప్రిల్24(మీడియా టుడే):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల కులదైవం అయిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు జీవో జారీ చేయడంపై జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు, సేవ రత్న అవార్డు గ్రహీత విశ్వనాథ్ గుప్తా హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నిర్ణయం ఆర్యవైశ్య సమాజానికి గౌరవాన్ని చాటేలా ఉందని పేర్కొన్నారు. ఈ జీవో జారీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే, ఈ సాధన కోసం కృషి చేసిన ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి కాల్వ సుజాత గుప్తా అభినందించారు. ఈ విషయంపై సహకారం అందించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు ధన్యవాదాలు తెలిపారు.

# న్యాయవాది అనంచిన్ని రామారావు పై ఆరోపణలు అవాస్తవం

## -కన్నమ్మ ఆరోపణలను ఖండించిన ఆమె కొడుకు బాలకృష్ణ.

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
భూ వివాదంలో తనకు ఆనంచిన్ని రామారావు అనే న్యాయవాది అన్యాయం చేశాడంటూ, ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించిన నల్లమల్ల కన్నమ్మ చేసిన ఆరోపణలు అవాస్తవమని ఆమె కొడుకు బాలకృష్ణ తెలిపారు. భూ వివాదం ఎప్పుడో సమసి పోయిందని, తామే కేసును వదిలేయమని చెప్పడంతో తమ న్యాయవాది కేసు ముగించి, డాక్యుమెంట్స్ మాకు అందజేశారని తెలిపారు. భూ వివాదం ముగిసిపోయిందని, ఆ భూమి తన పేర మారిందని, పెద్దల సమక్షంలో పరిష్కారం చేసుకున్న తరువాతే కేసు ముగించుకున్నామని వివరించారు. తన తల్లికి వయసు రీత్యా వచ్చిన ఆందోళన వల్ల ఎవరి మాటలో విని, వేరే వాళ్ళ ప్రోద్బలంతో, కుటుంబ సభ్యులకు తెలియకుండా మీడియా సమావేశం ఏర్పాటు చేసిందని వివరించారు. కావున న్యాయవాది ఆనంచిన్ని రామారావు పై తన తల్లి చేత చేయించిన ఆరోపణలు అవాస్తవం అని తెలిపారు.

**అవాస్తవాలు ప్రచారం చేస్తే చట్ట పరమైన చర్యలు - న్యాయవాది, ఆనంచిన్ని రామారావు**
ఎప్పుడో సమసిపోయిన భూ వివాదాన్ని, కొందరు ఉద్దేశ్యపూర్వకంగా, తెరపైకి తెచ్చి, నిరాధారమైన ఆరోపణలు చేస్తూ, తన క్లయింట్ ని పక్కదోవ పట్టించారని, కుటుంబ సభ్యులకు తెలియకుండా ఆమెతో మీడియా సమావేశం ఏర్పాటు చేయించి అవాస్తవాలు చెప్పించారని, న్యాయవాది ఆనంచిన్ని రామారావు తెలిపారు. మీడియా మిత్రులు తన వివరణ తీసుకోకుండా అవాస్తవాలను ప్రచురించొద్దని విజ్ఞప్తి చేశారు. కొందరు కుట్ర పూరితంగా, ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ పెట్టించి, తన క్లయింట్ తో అవాస్తవాలు చెప్పించిన వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకోనున్నట్టు హెచ్చరించారు.

# గిరిజన యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

## - అవకాశాలను వినియోగించుకోవాలి: ఐటీడీఏ పీఓ రాహుల్



**భద్రాచలం,ఏప్రిల్24(మీడియా టుడే):**
నిరుద్యోగ గిరిజన యువతీ యువకులు ఖాళీగా ఉండకుండా వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొని స్వయం ఉపాధి సాధించుకోవాలని ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. శుక్రవారం ఐటిడీఏ ప్రాంగణంలోని వైటీసీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఉచిత శిక్షణ, అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా యువత నైపుణ్యాలను పెంచుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా ప్రైవేట్ రంగంలో అవకాశాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఐటిడీఏ భవిత సెల్ ద్వారా నిర్వహిస్తున్న వృత్తి శిక్షణ కోర్సుల్లో చేరి స్వయం ఉపాధి పొందాలని సూచించారు. గుర్తింపు పొందిన సంస్థల ద్వారానే శిక్షణ ఇవ్వబడుతుందని, శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.వివిధ కోర్సులకు 170 మంది యువత పాల్గొనగా, ఐటీ హెల్ప్ డెస్క్ అటెండెంట్‌కు 45 మంది, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్‌కు 8 మంది, ఎంబ్రాయిడరీ మిషన్ ఆపరేటర్‌కు 20 మంది, డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు 35 మంది, టైలరింగ్ మిషన్ ఆపరేటర్‌కు 52 మంది, ఇతర కోర్సులకు 10 మంది నమోదు చేసుకున్నారు. ఈ శిక్షణలు మూడు నుంచి ఆరు నెలలపాటు కొనసాగుతాయని, శిక్షణ పొందే వారికి ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముందు భద్రాచలం సర్పంచ్ శిక్షణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఏవో సున్నం రాంబాబు, జేడీఎం హరికృష్ణ, వైటిసి సెంటర్ ఇన్చార్జి శ్రీను, భవిత సెల్ సిబ్బంది సమ్మయ్య, మణిదీప్, దీన కుమారి, అనురాధ, అభిరామ్,గిరిజన యువతి యువకులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి మాత జయంతి, హిందూ సమ్మేళన కార్యక్రమాలను విజయవంతం చేద్దాం

## అమీన్ పూర్ మండల బిజెపి అధ్యక్షులు ఈలరాజ్య ముదిరాజ్

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 24 :**
పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపాలిటీలో కిష్టారెడ్డిపేటలో దుర్గా నగర్ కాలనీ కెఎంకె ఎలైట్ అపార్ట్మెంట్ వద్ద శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు, అలాగే బీరంగూడ గుట్టపైన హిందూ సమ్మేళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని అమీన్ పూర్ మండల బిజెపి అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ కోరారు. శని ఆదివారాలో జరిగే కార్యక్రమాల ఆహ్వాన పత్రికలను నిర్వాహకులు అందజేశారు. ఆర్యవైశ్య నాయకులతో, హిందూ సమ్మేళన సమితి నాయకులతో ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ అమీన్ పూర్ మండలం కిష్టారెడ్డి పేట్, పటేల్ గూడా ప్రాంతాల్లో ఇంత పెద్ద ఎత్తున హిందూ బంధువులను ఏకం చేసి నిర్వహిస్తున్న హిందూ సమ్మేళన నిర్వహణ సమితి నాయకులకు కార్యకర్తలు, అలాగే బిరంగూడ గూట్టపైన పెద్ద ఎత్తున శ్రీ వాసవి మాత జయంతిని నిర్వహిస్తున్న ఆర్యవైశ్య హిందూ బంధువులకు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం రోజు నిర్వహించే



ఈ హిందూ సమ్మేలానికి మద్దతు ఉంటుందన్నారు. ఈ ప్రాంతంలో సనాతన ధర్మం, దేశభక్తి పెంపొందించడానికి పెద్ద ఎత్తున కృషి చేస్తున్న రాష్ట్రీయ స్వయంసేక్ సంఘ్ కార్యకర్తలకు, హిందూ బంధువులకు ధన్యవాదాలు తెలియజేశారు. వేరువేరుగా నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం సిద్ధించాలంటే

# ప్రతి పౌరుడు గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

## సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ



**మునగాల ఏప్రిల్ 24 (మీడియా టుడే)–:**
మండల పరిధిలోని నరసింహపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. నాడు గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం సిద్ధించాలంటే పల్లెలు బాగుండాలని పల్లెలు బాగుంటేనే రాష్ట్రాలు దేశం బాగుంటుందని ప్రజాస్వామ్య వ్యవస్థలో గ్రామ పంచాయతీ లు. కీలకమని. ఆ వ్యవస్థ బలంగా ఉన్నప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుంద అలాగే గ్రామాభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని. అలాగే గ్రామ సభలు. గ్రామ అభివృద్ధికి ఎంతో దహతపడతాయని.అలాగే ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకోవాలని. గ్రామంలో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను ఉపయోగించు కోవాలని. అన్నారు స్వచ్ఛభారత్ కార్యక్రమం లో భాగంగా. అందరూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని సామూహిక ప్రతిజ్ఞ చేశారు. అలాగే గ్రామంలో వివిధరకాల పనుల తీర్మానాలను ఏకగ్రీవంగా తీర్మానించారు గ్రామంలో ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవాలయం ప్రధాన అర్చకుల వేతనం గురించి చర్చించి. సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లారు ఇంకా ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్ వార్డ్ సభ్యులు వీరబోయిన నరేష్ రేవూరి కళ్యాణి. పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు. అంగన్వాడీ. ఆశ సమబావన సంఘం లీడర్లు. గ్రామ పెద్దలు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధిలో గ్రామస్తులు ముందుండాలి


## సర్పంచ్ సరోజినీ రంగయ్య




**నడిగూడెం, ఏప్రిల్ 24 (మీడియా టుడే):**
నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామం లో శుక్రవారం నాడు గ్రామపంచాయతీ ఆవరణంలో జాతీయ గ్రామ పంచాయతీ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సరోజినీ రంగయ్య మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశ ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని ప్రతీ ఒక్క గ్రామం అభివృద్ధి చెందే విదంగా సహకరించాలని అన్నారు. ఈ వేసవి కాలం లో ప్రభుత్వం చేపట్టినటువంటి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామ ప్రజలు అందరు ఉపయోగిచుకోవాలి.ఎండ ప్రభావం ఎక్కువ ఉన్నంధువలన ఉపాధి హామీ కూలీలు ఉదయంన్నే తమ పని ముగించుకొని రావాలని తెలియచేశారు. ఈ సందర్భంగా కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంచినారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సరోజినీ రంగయ్య ఉపసర్పంచ్ వీరబాబు, ఏ ఓ ఏ లాల్ మహమ్మద్, ఫిల్డ్ అసిస్టెంట్ నెమ్మాది సుధాకర్ వార్డ్ నెంబర్ నెమ్మాది సురేష్,అంగన్వాడీ టీచర్ నాగమణి ఆశ వర్కర్ శై లజ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కారుపై కరెంట్ పోల్ పడిన ఘటనలో తప్పిన పెనుప్రమాదం

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 24)**



గరిడేపల్లి మండల పరిధిలోని కొండాయిగూడెం--పరెడ్డిగూడెం మధ్య రహదారి నిర్మాణం సాంక్షన్ అయినప్పటికీ పూర్తి స్థాయిలో పనులు చేయకుండా కేవలం కంకర పోసి వదిలేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారిపై వాహనాలు తరచుగా రద్దీగా నడుస్తూ ఉంటాయి కంకర రాళ్లు అవటంతో మోటారు సైకిళ్ళు కారులు తెలవకుండానే అదుపుతప్పుతున్నాయి ప్రమాదాలకు గురవుతున్నాయి.శుక్రవారం మధ్యాహ్నం కొండాయిగూడెంకు చెందిన కేతిరెడ్డి వీరారెడ్డి (ప్రస్తుతం ఎల్బీనగర్ నివాసం) ఒక కుటుంబ కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తుండగా, ఆయన ప్రయాణిస్తున్న కారు కంకర రహదారిపై అదుపుతప్పి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో కరెంట్ పోల్ విరిగి కారుపై పడింది.అయితే అదృష్టవశాత్తు కారులో ఉన్న వ్యక్తికి ఎలాంటి ప్రాణాపాయం జరగకపోగా, కారు స్వల్పంగా దెబ్బతిన్నది. ఈ ఘటనతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి పనులను పూర్తిచేసి, ప్రయాణికుల భద్రతకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న 46 వ డివిజన్ ఇంచార్జి బాణాల లక్ష్మణ్

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం నగర సుందరీకరణలో భాగంగా వేల కోట్ల రూపాయలతో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి పనుల నాణ్యత తో పాటు స్థానికులెవరికి. ఎవరికీ ఇబ్బంది కలగకుండా సకాలంలో పనులు పూర్తి చేయించాల్సిన బాధ్యత అక్కడి స్థానిక నాయకులదే నని యువ నాయకుడు తుమ్మల యుగంధర్ గారు ఆదేశించించిన మేరకు 46వ డివిజన్ లోని రెండో బ్లాక్ ఏరియా అండర్ బ్రిడ్జి సమీపంలో రైల్వే ట్రాక్ ఆనుకుని ఉన్న ప్రాంతానికి నూతనంగా రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమైనసందర్భంగా ఆయా పనులను పర్యవేక్షిస్తున్న డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాణాల లక్ష్మణ్ స్థానికంగా నివాసం ఉంటున్న వారితో చర్చించి వారికి ఆమోదయాగ్యమైన రీతిలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పది కాలాలు మన్నికగా ఉండే విధంగా పనులు జరుగుతాయని బరోసా ఇవ్వడం జరిగింది. వారి వెంట స్థానిక ప్రజానీకం తాడూరి నరేష్, షేక్ మీరా సాహెబ్, చిరంజీవి టైలర్, శంకరయ్య , కార్తీక్, వేణు తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ శాఖ అధికారి ని సన్మానించిన ఆదివాసి టీచర్స్ అసోసియేషన్

**మణుగూరు ,ఏప్రిల్24(మీడియా టుడే):**



మణుగూరులో వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మణ్‌రావుకు డాక్టరేట్ ప్రదానం చేయడం పట్ల ప్రాంతంలో ఆనందం వ్యక్తమవుతోంది. వ్యవసాయ రంగంలో ఆయన అందించిన విశిష్ట సేవలు, రైతుల అభివృద్ధికి చేసిన కృషిని గుర్తించి ఈ గౌరవాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ (టాటా) మణుగూరు డివిజన్ సభ్యులు లక్ష్మణ్‌రావును శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ, ఆయన సేవలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచాయని, ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ, తనకు లభించిన ఈ గౌరవం రైతుల సహకారంతో సాధ్యమైందని, భవిష్యత్తులో కూడా రైతులకు మరింత సేవ చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. రైతుల ఆదాయం పెంచే దిశగా నూతన సాంకేతికతలను ప్రోత్సహించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించిన డిజిపి

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 24 :**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని డీజీపీ శివధర్ రెడ్డి శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీజీపీ ఆలయ వసతి గృహానికి చేరుకున్న వెంటనే పోలీస్ బృందం గౌరవ వందనం గార్డ్ ఆఫ్ ఆనర్, సమర్పించింది. అనంతరం ఆలయంలోకి ప్రవేశించిన ఆయనకు ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తి వాచకంతో ఘనంగా స్వాగతం పలికారు. తరువాత స్వామివారి మండపంలో అర్చకులు వేద పండితులు తీర్థ ప్రసాదం అందజేసి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ డీఈఓ భాస్కర శర్మ స్వామివారి శేష వస్త్రం,లడ్డు ప్రసాదం చిత్రపటాన్ని డీజీపీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి గీతే, వేములవాడ ఆర్డీవో రాధాబాయి, వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు, ఆలయ ఏఈఓ జి. అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రేగా ను పరామర్శించిన గురిజాల



**మణుగూరు ,ఏప్రిల్24(మీడియా టుడే):**
మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి శుక్రవారం పరామర్శించారు. ఇటీవల రేగా కాంతారావు కొంత అస్వస్థతకు గురికావడంతో హైదరాబాద్ లో చికిత్స పొంది తన స్వగ్రామమైన కరకగూడెంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి రాజకీయాలకు అతీతంగా కరకగూడెం వెళ్లి రేగా కాంతారావును పలకరించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. కొద్దిసేపు రేగాతో ఆరోగ్య విషయాలను గురిజాల పంచుకున్నారు. ఎవరు ఏ పార్టీలో ఉన్నా మానవత్వాన్ని మరువకూడదని గురిజాల స్పష్టం చేశారు. రేగాను పరామర్శించిన వారిలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల, రెడ్డిబోయిన రేణుక, దేరంగుల సుజాత, బాడిష పార్వతి, సౌజన్య దాకూరి తదితరులు పాల్గొన్నారు. రేగా కాంతారావు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని కోరాకున్నారు.

# అందరి మనసు దోచిన చిత్రలేఖనం చిత్రలేఖనం

**విద్యార్థులలో సృజనాత్మకతను**

**సామాజిక అవగాహనను పెంచుతాయి**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 24:**




వికారాబాద్ జిల్లా,చౌడపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చిత్రలేఖనం ఉపాధ్యాయులు కమ్మరి పాండురంగ చారి సూచనలతో 'ఏక్ బారత్ శ్రేష్టభారత్' చిత్రలేఖనం పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి కనువిందు చేసే చిత్రాలతో అందరి మనసు దోచుకున్న విద్యార్థులు. హర్యానా సాంప్రదాయాలతో మంచి కళా చిత్రాలను గీయడం అభినందనీయం అని చదువుతోపాటు ఆటలు పాటలు చిత్రలేఖనం అన్ని రంగాలలో మనకున్న కలను ప్రదర్శించి ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ప్రధాన ఉపాధ్యాయురాలు సర్వమంగళ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంచిగా ప్రతిభ కనబరిచిన విద్యార్థి అభిజ్ఞ కు మొదటి బహుమతి, అక్షిత కు రెండో బహుమతి అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి, శైలజ, సౌజన్య,మల్లప్ప, రామకృష్ణ ,వెంకటయ్య,మల్లయ్య,అంజిలయ్య,హన్మయ్య,పాండురంగాచారి, వప్రసాద్, ఇస్మాయిల్ ,రాజశేఖర్, శశిధర్, మనీషా, రేఖ,రత్నమాల, శ్రీలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఆద్య లేడీస్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ.

**అశ్వాపురం ,ఏప్రిల్24(మీడియా టుడే):**







వేసవి నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించేలా ఆద్య లేడీస్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మజ్జిగ దాతగా ఈదర సత్యనారాయణ ముందుకు రాగా, ముఖ్య అతిథులుగా అశ్వాపురం ఎస్ఐ, ఏఎస్ఐలు హాజరై సేవా మజ్జిగ పంపిణీ చేశారు. ఎండకాలంలో ప్రజలకు చల్లని మజ్జిగ అందించడం ద్వారా సేవా భావాన్ని చాటుకున్న ఆద్య లేడీస్ లయన్స్ క్లబ్‌ను గ్రామ ప్రజలు అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు ప్రజలకు ఉపశమనం కలిగిస్తాయని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ సజ్జ సాహిత్య, సెక్రెటరీ వీర కుమారి, సభ్యులు ముత్తినేని సుజాత, బోళ్ల హైమావతి, పాకాలపాటి సుప్రియ, గ్రామ పెద్దలు ఈదర సత్యనారాయణ, ముప్పారపు భాస్కర్, సజ్జ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం”

**కలకోవ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామసభ**

**ప్రజాస్వామ్యానికి గ్రామపంచాయతీ పునాదివంటిది- గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి**




**మునగాల:ఏప్రిల్ 24 ప్రతినిధి కృష్ణ (మీడియా టుడే)-:**
మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది, జాతీయ పంచా యతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని ఈసందర్భంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది, గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి గ్రామపంచాయతీ పునాది వంటివిఈవ్యవస్థ బలంగా ఉన్నప్పుడే దేశం, రాష్ట్రం,జిల్లా,మండలం గ్రామాలు, సుభిక్షంగా ఉంటాయని, ఆయన అన్నారు, గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు, గ్రామంలో ఉన్న గ్రామ ప్రజలందరూ బైరు భూమికి బయటకు వెళ్లకుండా, మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలని, ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామ ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు,అదేవిధంగా ప్రాథమిక ఉపకేంద్రం ఏఎన్ఎం నాగమణి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది, గ్రామపంచాయతీలో రెండు తీర్మానాలను ప్రవేశ పెట్టడం జరిగింది, శిధిలవ్యవస్థలోఉన్న ఎంపీపీ ఎస్, పాత బిల్డింగు ప్రమాదకరంగా ఉన్నందున పాఠశాల పిల్లల శ్రేయస్సు దృష్టి దానిని డిస్మెంటల్ చేయడానికి గ్రామసభ సంబంధిత మండల అధికారులకు ప్రతిపాదనలు పంపనయినది, ఈ వేసవి నీటి ఎద్దడి నివారణకు గాను ఒక బోరును అద్దెకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈతీర్మానాలకు గ్రామ ప్రజలు పాలకవర్గం సంపూర్ణంగా మద్దతి ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండవ వెంకటాద్రి,పంచాయతీకార్యదర్శి దొంగరి సైదులు, లైన్మెన్ లచ్చిరెడ్డి, పాలకవర్గ సభ్యులు పాతకోట్ల రమణ, బొడ్డుపల్లి సావిత్రి, సిద్దుల వీరయ్య,తిప్పని నవ్య, చిర్రా వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు, మాజీ వార్డ్ మెంబర్ బొడ్డుపల్లి శ్రీను, ఏఎన్ఎం నాగమణి, ఆశవర్కర్ దొంతగాని నాగమణి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# “ప్రజలను మోసం చేసిన సీఎం వెంటనే తప్పుకోవాలి”

**- వేముల మారయ్య తుదిహెచ్చరిక**

**- ఆర్టీసీ, ఆటో కార్మికుల ఆత్మహత్యలపై వేముల మారయ్య ఆగ్రహ విస్ఫోటనం**

**“ప్రభుత్వ నిర్లక్ష్యమే కార్మికుల ప్రాణాలపై మృత్యుఘంటిక” -- వేముల మారయ్య ధ్వజం**



**ఉప్పల్, ఏప్రిల్ 24 (మీడియా టుడే ప్రతినిధి):**
ఆర్టీసీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు ఏర్పడటానికి రాష్ట్ర ప్రభుత్వ విధానాలే కారణమని ఆరోపిస్తూ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మారయ్య మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య ఘటన హృదయ విదారకమని పేర్కొంటూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ఆర్టీసీ కార్మికులు, ఆటో డ్రైవర్లు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారని తెలిపారు. “మహాలక్ష్మి” పథకం ప్రభావంతో ఆటో డ్రైవర్ల జీవనోపాధి పూర్తిగా దెబ్బతిందని తీవ్రంగా విమర్శించారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగినా ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దురదృష్టకరమని, ఈ నిర్లక్ష్యమే కార్మికులను ఆత్మహత్యల దారిలోకి నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లు, ఆర్టీసీ కార్మికులను మోసం చేసిన ముఖ్యమంత్రి ఇక పాలించే నైతిక హక్కు కోల్పోయారని, వెంటనే రాజీనామా చేయాలని ఆటో యూనియన్ రాష్ట్ర కమిటీ తరఫున వేముల మారయ్య కఠినంగా హెచ్చరించారు.

# రామాపురం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలు

**గ్రామ సభలో ప్రజల సమస్యలు పరిష్కరించటానికి రాణి ప్రజాప్రతినిధులు - గ్రామ సభకు హాజరు కాని**

**ఉప సర్పంచి ఐదుగురు వార్డు నెంబర్లు అంగన్వాడిక ఆశా వర్కర్లు హెల్త్ డిపార్ట్మెంట్ కరెంటు డిపార్ట్మెంట్**


**మా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి అంటున్న ప్రజలు,**



**చిలుకూరు ఏప్రిల్ 24 ప్రతినిధి కృష్ణ (మీడియా టుడే)-:**
చిలుకూరు మండలపరిధిలోని రామాపురం గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది, జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని ఈసందర్భంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది, గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి గ్రామపంచాయతీ పునాది వంటివిఈవ్యవస్థ బలంగా ఉన్నప్పుడే దేశం, రాష్ట్రం,జిల్లా,మండలం గ్రామాలు, సుభిక్షంగా ఉంటాయని, ఆయన అన్నారు, గ్రామపంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, గ్రామంలో ఉన్న గ్రామ ప్రజలందరూ బైరు భూమికి బయటకు వెళ్లకుండా, మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలని, ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామ ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు, పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గ్రామ సభ అంటే గ్రామంలో ఉన్న సమస్యలను ఏమేమి ఉన్నవి తెలుసుకొని వచ్చిన నిధులతో గ్రామ అభివృద్ధి పరచుకోవడం ఎలా అని ముఖ్యమైన విషయాలు చర్చించుకునే గ్రామ సభలో కనీసం ప్రజల చేత ఎన్నుకోబడ్డ ఉపసర్పంచి వార్డు నెంబర్లులు కొందరు హాజరు కాకపోవటం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేము ఎన్నుకున్న ప్రజాప్రతిని గ్రామసభకు రాకపోతే మా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని కొంతమందిని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా వేసవి కాలం కావడంతో గ్రామంలో కొన్ని వార్డులలో నీళ్లు రావటం లేదని సమస్య ఎక్కువగా ఉంది అదేవిధంగా గ్రామంలో డ్రైనేజ్ సమస్య పెద్ద సమస్యగా మారిందని కొందరు ప్రజాప్రతినిధులు గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చారు ముఖ్యంగా ప్రజల పట్ల ఇంత చిన్నచూపు ఎందుకని కొందరు ప్రజా సంఘాల నాయకులు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజల సమస్యలు వింటానికి మీరు గ్రామసభకు రానప్పుడు మీకు ఆ పదవులు ఎందుకు స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని పలువురు అభిప్రాయపడ్డారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, వార్డు నెంబర్లు గన్న కోటేశ్వరరావు వర్మ, వేపుల పాపారావు, వేమూరి కృష్ణయ్య, సాదే శ్రీదేవి, నిదానం తిరపమ్మ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నల్లబోతు సత్యనారాయణ, హస్నా, మాజీ సర్పంచ్ గంగా లింగయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# ఎస్ఐఓ ఖమ్మం డిస్టిక్ కాన్ఫరెన్స్ గోడ పత్రిక ఆవిష్కరణ

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఖమ్మం యూనిట్ ఆధ్వర్యంలో మే 2 న భక్త రామదాసు కళాక్షేత్రం లో జరిగే భారీ డిస్టిక్ కాన్ఫరెన్స్ యొక్క గోడపత్రికను ఎస్ ఐ ఓ తెలంగాణ కార్యదర్శి మహమ్మద్ హమ్మద్ స్థానిక ఎస్ ఐ ఓ కార్యాలయంలో విడుదల చేశారు. నేటి సమాజంలో మరియు యువతలో ఎన్నో మార్పులు చేర్పులు వస్తున్నప్పటికీ మనకు ఉన్న ధర్మ సందేశాన్ని మరియు మూలాలను యువత మరువరాదని గోడపత్రిక ఆవిష్కరణ సందర్భంగా హమ్మద్ వివరించి సృష్టికర్త రంగును ఎంచుకోవడమే ఉత్తమమని వివరించారు. ప్రతి ముస్లిం యువత ఈ భారీ డిస్టిక్ కాన్ఫరెన్స్ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుకున్నారు. దీనిలో ముఖ్యఅతిథిగా మహమ్మద్ అబ్దుల్ హాఫీజ్ ఎస్ ఐ ఓ జాతీయ అధ్యక్షులు పాల్గొని యువతను ఉద్దేశించి సందేశం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామి హింద్ నగర అధ్యక్షులు జైనుల్ పాషా ఎస్ ఐ ఓ పట్టణ అధ్యక్షులు మతిన్ ,సెంట్రల్ అధ్యక్షులు ఇంతియాజ్,సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, ఐట రీజనల్ సెక్రెటరీ అబ్దుల్ ముజీబ్, ఉసామా, ఖలిల్ అహ్మద్ ఖాన్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 24:**
రాయికల్ పట్టణంలోని బస్టాండ్ లో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి మాతా జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ...సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎలుగందుల వీరేశం, కార్యదర్శి ఐత నరేందర్, గంప ఆనందం, లింగ శ్రీనివాస్, చింత అశోక్, సిర్ప సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# వెంకట్ రెడ్డి నగర్‌లో హామీ నెరవేర్చిన ఆకారపు అరుణ్ పటేల్

**'బస్తీ బాట'లో ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేసిన యువ నాయకుడు**

**ప్రమాదకర విద్యుత్ వైర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం -- కాలనీ వాసుల్లో ఆనందం**



**ఉప్పల్, ఏప్రిల్ 24 (మీడియా టుడే ప్రతినిధి):**
వెంకట్ రెడ్డి నగర్ కాలనీలో నిర్వహించిన 'బస్తీ బాట' కార్యక్రమంలో ఇచ్చిన హామీని యువ నాయకుడు ఆకారపు అరుణ్ పటేల్ నిలబెట్టుకున్నారు. కాలనీలో ప్రమాదకరంగా ఉన్న పాత విద్యుత్ వైర్ల సమస్యను పరిష్కరిస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, పాత వైర్ల స్థానంలో కొత్త కేబుల్ వైర్లను వేయించి తన చిత్తశుద్ధిని చాటుకున్నారు.కాలనీలోని పలు ప్రాంతాల్లో కేబుల్ వైరింగ్ పనులు చేపట్టి ప్రజలకు భద్రత కల్పించారు. అంజయ్య షాపు గల్లీలో 3 స్పాన్లు, భూమయ్య గల్లీలో 4 స్పాన్లు, వెంకట్ రెడ్డి నగర్ బస్టాప్ గల్లీలో 2 స్పాన్ల మేర కొత్త కేబుల్ వైరింగ్ ఏర్పాటు చేశారు.ఈ పనులు వేగంగా పూర్తయ్యేందుకు సహకరించిన ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేష్ రెడ్డి, అలాగే డీఈ, ఏడీఈ, ఏఈలు మరియు లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కిషోర్, అనిల్‌లకు ఆకారపు అరుణ్ పటేల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.చెప్పిన వెంటనే స్పందించి కాలనీ వాసుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సమస్యను పరిష్కరించిన ఆకారపు అరుణ్ పటేల్, మందముల పరమేష్ రెడ్డికి కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# కార్మికుల డిమాండ్లను నెరవేర్చకుంటే ఉద్యమం తప్పదు

**-సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హెచ్చరిక**




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఆర్టీసీ కార్మికులు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకుంటే మరో ఉద్యమం తప్పదని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం జేఏసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుడు కోలా శంకర్ గౌడ్ మృతికి నిరసనగా సమ్మెలో మూడవరోజు నోటికి నల్ల రిబ్బన్ కట్టుకుని బస్ డిపో నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం మానవహారం చేపట్టి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి కోలా శంకర్ గౌడ్ కు నివాళులర్పించారు.. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు మాట్లాడుతూ కార్మికులు ఇప్పటికి ఇప్పుడే అనుకుని సమ్మె నోటీసు ఇవ్వలేదని.. 41 రోజుల క్రితమే సమ్మె నోటీసు ఇచ్చారన్నారు. సమ్మె ప్రారంభించడానికి ముందు కార్మిక సంఘాలతో చర్చలు జరిపిన మంత్రులు మరో నాలుగు వారాలు సమయం కావాలని కోరటం సమంజసం కాదన్నారు. వీరు పెట్టిన డిమాండ్స్ కూడా కొత్తవేమీ కాదనీ గత మూడు సంవత్సరాల నుండి యాజమాన్యం, కార్మికులు, ప్రజల మధ్య నలుగుతున్న డిమాండ్లేన్నారు. ఎన్నికల సమయంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్మికుల సమస్యల పరిష్కరించకుండా దొంగ దారిన బస్సులు నడపాలని చూసినప్పుడు కొంతమంది కార్మికులు నిస్సాయతకు గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఎవరు నిరాశ చెందవద్దని పోరాడి సాధించుకోవాలే కానీ ఆత్మహత్యలు పరిష్కారం కాదన్నారు. గతంలో జరిగిన 56 రోజుల పాటు జరిగిన సమ్మెలో సిపిఐ మొదటి రోజు నుండి చివరి వరకు కీలక పాత్ర పోషించిందనీ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఏడు రోజులపాటు ఆమరణ హారదీక్ష చేసి సమస్యకు పరిష్కారం చూపారన్నారు. ఈ సమ్మెలో కూడా సిపిఐ మద్దతు పూర్తిస్థాయిలో ఉంటుందని కార్మికులకు ఆయన భరోసా ఇచ్చారు. . ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాదే లక్ష్మీనారాయణ తోట రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, పగడాల మల్లేష్, పిడిఎస్ యు జిల్లా నాయకులు మస్తాన్ ,జేఏసీ చైర్మన్ పిల్లి రమేష్ కన్వీనర్స్ బిఎస్ రెడ్డి , ఎన్ . నాగయ్య, ఎల్ ఆర్ కే రావు, ఎం ఆర్ నాథ్, పిట్టల సుధాకర్, జేఏసీ నాయకులు బేతంపూడి బుచ్చిబాబు, అనిత, రామలక్ష్మి, సుజాత, , స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు, మాధవరావు , రోశయ్య తదితరులు పాల్గొన్నారు.



# సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తాం

**డి జి పి - వేములవాడలో ట్రాఫిక్, మహిళా పోలీస్ స్టేషన్, భీమారంలో**

**పోలీస్ స్టేషన్ మంజూరుకు కృషి - డీజీపీ బీ శివధర్ రెడ్డి**

**రుద్రంగిలో నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి**

**డీజీపీ, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి శంకుస్థాపన**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 24 :**
రాష్ట్రంలో సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తామని డీజీపీ బీ శివధర్ రెడ్డి తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో రూ.2 కోట్ల 50 లక్షలతో ఎకరం స్థలంలో ఆధునిక హంగులతో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి డీజీపీ బీ శివధర్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డీజీపీ బీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. మావోయిజం అంతమైందని స్పష్టం చేశారు. రాష్ట్ర పోలీసింగ్ లో నూతన మార్పులు తీసుకువస్తామని వెల్లడించారు. ప్రజల కేంద్రగానే సేవలు అందించేలా పోలీసులకు శిక్షణ ఇస్తామని, అదే స్థాయిలో విస్తృత సేవలు అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తమ కోసం.. తమ కుటుంబ సంక్షేమం కోసం హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. హత్యలు, ఇతర కారణాలతో రాష్ట్రంలో ఎక్కువ మరణాలు జరగడంలేదని, రోడ్డు ప్రమాదాల్లోనే వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. ద్విచక్ర వాహనదారులు ఇంటి నుంచి బయటకు వచ్చిన తర్వాత తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. పౌరులు బాగుంటే రాష్ట్రం.. దేశ అభివృద్ధి సాధ్యమని, ఇందులో భాగంగానే అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని వెల్లడించారు. వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ఉన్న నేపథ్యంలో వేములవాడలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్, అలాగే భీమారంలో పోలీస్ స్టేషన్ మంజూరుకు కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తున్నానని తెలిపారు. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ అండగా ఉంటున్నారని చెప్పారు.

**ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు ఎంతో కీలకం**
ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు ఎంతో కీలకమైనవి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. అన్ని సెలవుల్లో వారు విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు ట్రాఫిక్ నియమాలు పాటించేలా పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి హోమ్ శాఖ నిర్వహిస్తూ.. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు దాడులు చేస్తున్నారని, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ఇటీవల ప్రారంభించామని గుర్తు చేశారు. అరైవ్.. అలైవ్ కింద అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. తాను కోరిన వెంటనే రుద్రంగికి సీఎం రేవంత్ రెడ్డి పోలీస్ స్టేషన్ మంజూరు చేశారని వెల్లడించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ విస్తరణ పనులు రూ.150 కోట్లతో కొనసాగుతున్నాయని, మూలవాగు పై మూడో బ్రిడ్జి పనులు చేయిస్తున్నామని, రుద్రంగికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరు అయిందని, కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. వేములవాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్ ఇవ్వాలని, అలాగే భీమారంలో పోలీస్ స్టేషన్ ఇవ్వాలని, వేములవాడలో ఆలయ భద్రత సిబ్బంది సంఖ్యను పెంచాలని డీజీపీని కోరారు. రుద్రంగి, భీమారంలో రెవెన్యూ, మండల పరిషత్ భవనాలు ఇస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధిలో తాను భాగస్వామి కావడం అదృష్టమని పేర్కొన్నారు.

**నూతన పోలీస్ స్టేషన్ ఎంతో కీలకం**
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజలకు భద్రత.. మెరుగైన సేవలు అందించేందుకు నూతన పోలీస్ స్టేషన్ ఎంతో కీలకమని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్ నిర్మాణానికి ఎకరం స్థలం కేటాయించామని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ, అధికార యంత్రాంగంతో కలిసి ఇటీవల జిల్లాలో గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు, మహా శివరాత్రి జాతర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించామని గుర్తు చేశారు. అరైవ్.. అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో జనవరిలో జాతీయ భద్రతా మాసోత్సవాలు నిర్వహించామని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యా చరణలో భాగంగా జిల్లాలో ఇటీవల అరైవ్.. అలైవ్ కింద జిల్లాలో నో హెల్మెట్.. నో ఎంట్రీ అమలు చేస్తున్నామని, ఇప్పటికే అన్ని గ్రామాల సేఫ్టీ కమిటీలకు తెలిపామని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

**నేరాల నియంత్రణ కోసం..**
జిల్లాలోని రుద్రంగి మండలం చిన్నదని, రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ రేట్ తక్కువగా ఉందని ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. మండల ప్రజల సహకారంతో మండల కేంద్రంలో నేరాల నియంత్రణ కోసం ఇటీవల హై క్వాలిటీ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ANPR) సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆధునిక సౌకర్యాలతో నిర్మితమయ్యే ఈ పోలీస్ స్టేషన్ ద్వారా మండల ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడమే కాకుండా, ప్రజల్లో భద్రతాభావాన్ని మరింత పెంపొందించడంలో ఇది కీలక పాత్ర పోషించనుందన్నారు. అరైవ్.. అలైవ్ కింద జిల్లాలోని ఆర్టీసీ, ప్రైవేట్ స్కూల్ బస్, ఆటో మున్సిపల్ వాహనాల డ్రైవర్లకు కంటి పరీక్షలు చేయించామని, సీపీఆర్, ప్రాథమిక ఆరోగ్య చికిత్స పై అవగాహన కల్పించామని వెల్లడించారు.
కార్యక్రమంలో రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఏఎస్పీ చంద్రయ్య, ఆర్డీఓ రాధాభాయ్, డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్లు పుష్పలత, జయంత్ కుమార్, సీఐ వెంకటేశ్వర్లు, సీఐ లు, ఎస్ఐలు, సర్పంచ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీని ప్రభుత్వమే ఆదుకోవాలి

**న్యాయపరమైన హక్కులు అమలు చేయాలి - ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి**



**రామచంద్రాపురం / పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే ఏప్రిల్ 24 :**
ఆర్టీసీని వెంటనే ప్రభుత్వంలో విలీనం చేసి, ఆర్టీసీని ప్రభుత్వమే ఆదుకోవాలని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రా పురం బీహెచ్ఎల్ ఆర్టీసీ డిపో వద్ద తమ న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలిపి, నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యలను, డిమాండ్లను పరిష్కరించడంతో గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, అబద్దపు హామీలతో కార్మికులను నిలువునా మోసం చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టో పేజీ నెంబర్ 28లో ఐటెమ్ నంబర్ 14లో టీఎస్ ఆర్టీసీ సిబ్బంది సంక్షేమం అని పెట్టారన్నారన్నారు. ఇందులో ఆర్టీసీ కార్మికులను, ప్రభుత్వ విలీన ప్రక్రియ పూర్తి చేసి రెండు పీఆర్సీల బకాయిలను వెంటనే చెల్లిస్తాం అని చెప్పారన్నారు. రెండున్నర ఏండ్లు అయ్యింది ప్రభుత్వం వచ్చి... కార్మికులు ఓపిక పట్టి సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వం పొంతనలేని సమాధానాలతో విసుకువచ్చి ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డ ఆర్టీసీ కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం నైతిక బాధ్యత వహించి, అన్ని రకాలుగా ఆదుకోవాలన్నారు. వారిని హౌసింగ్ వెల్ఫేర్ స్కీమ్ అమలు చేసి ప్రభుత్వమే సొంత ఇల్లు కట్టించాలని, ఎలక్ట్రికల్ బస్సులతో ఆర్టీసీ కార్మికులను తొలగించే కుట్రలను మానుకోవాలని హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికుల వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలనే కార్మికులు అడుగుతున్నారని తెలిపారు. హైదరాబాద్ లో ఆర్టీసీ ప్రైవేట్ చేస్తారని, మహాలక్ష్మి వచ్చిన తర్వాత డ్రైవర్, కండక్టర్ల మీద ఒత్తిడి పెరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల ఉసురు పోసుకుంటుందన్నారు. ఆర్టీసీ సమ్మెకు బీజేపీ పార్టీ మద్దతుగా ఉంటుందని, పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఆర్టిసి జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు బలరాం, అశోక్, రమేష్, బీవై రెడ్డి, నవీన్ రెడ్డి, బీజేపీ నాయకులు రఘు రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే ఎంపీ మంత్రుల పేర్లు చెప్పుకొని సాధారణ ప్రజలను బెదిరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు

**శాలి గౌరారం మండలం - తుంగతుర్తి నియోజకవర్గం**

**బాపట్ల కృష్ణమోహన్,మీడియా టుడే, ఏప్రిల్ 24:**
తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ శాలి గౌరారం మండలానికి రావాలంటేనే పరిస్థితులు ఉద్రిక్తంగా మారుతున్నాయి. బండమీది గూడెం గ్రామానికి చెందిన ఒక జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడి బాధితులు రోజు రోజుకూ పెరుగుతున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది.ఏండ్ల తరబడి సమస్య లకు పరిష్కారం లేకుండా బాధితులను తన ఇంటి చుట్టూ తిప్పిస్తూ, వారిని ఆర్థికంగా నలిగిపోయే పరిస్థితికి నెట్టివేస్తున్నాడనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. దీంతో బాధితుల ఆగ్రహం రోజురోజుకూ ఉప్పొంగుతోంది. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా ఎటువైపు నుండి ఎవరు పెట్రోల్ బాటిళ్లతో వచ్చి వాహనాన్ని అడ్డుకుంటారోనన్న భయంతో ఎస్కార్ట్ పోలీసులు సైతం అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.సదరు నాయకుడిపై భూ ఆక్రమణలు, బ్రోకరేజ్ సెటిల్మెంట్లు, కుటుంబ వివాదాల్లో జోక్యం, అప్పులు ఎగ్గొట్టడం, అక్రమంగా బ్యాంకు లోన్లు తీసుకొని తిరిగి చెల్లించకపోవడం, బ్రతికున్న వారికే డెత్ సర్టిఫికెట్లు సృష్టించడం, ఎమ్మెల్యే--ఎంపీ--మంత్రుల పేర్లు చెప్పుకొని సాధారణ ప్రజలను బెదిరించడం వంటి అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇలా చూస్తే బాధితుల జాబితా అంతం లేనట్టే ఉందని స్థానికులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మందుల సామేల్ తీవ్ర హెచ్చరిక జారీ చేసినట్లు సమాచారం."ఇకపై ఎవరైనా బాధితులు నా వద్దకు వస్తే పరిస్థితులు మరింత తీవ్రంగా మారతాయి. వెంటనే అన్ని సమస్యలను పరిష్కరించాలి. లేకపోతే శాలి గౌరారం మండలానికి రావడం కష్టమవుతుంది" అని ఆయన స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.ఈ వ్యవహారం ప్రస్తుతం మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# బిడ్డ గడ్డపార దిగుద్ది

**ఇలాంటి వాళ్ళని ఏంచేయాలి - రోడ్డుపై అదుపు లేని డ్రైవింగ్**

**- పక్కనే వెళ్లే వారి ప్రాణాలు ..ప్రమాదంలో పడేలా వ్యవహారం**



**జగిత్యాల మీడియా టుడే – ఏప్రియల్ 24..**
జగిత్యాల పట్టణం లో ప్రధాన రహదారి పై నిత్యం ఇదే తంతు..పొట్ట కుటి కోసం పని చేసుకుంటే ఎవరు వద్దు అనరు.. కానీ వారి రోజువారీ జీవితం ఇతరుల కు యమపాషం కాకూడదు..వాహనం మీద ఇనుప సువళ్లు... బయటికి పొడుచుకు కనిపించేలా తీసుకెళ్తూ ప్రయాణం.అలాంటి వాహనదారులు ఎప్పుడైనా ఎదురుపడితే–పక్కగా వెళ్లే వాహనాలకు, చిన్న తగిలింపుకే పెద్ద ప్రమాదం జరిగే అవకాశాలు ఉంటాయి.రోడ్డుపై భద్రతా నియమాలు లేకుండా ఇలా ప్రయాణించడం చట్టవిరుద్ధం మాత్రమే కాదు... ప్రాణాంతకం కూడా.ఇలాంటి వాహనాలను వెంటనే ఆపి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలి... ఇలాంటి ప్రమాదకర వాహనాల్ని చూసిన వెంటనే ట్రాఫిక్ పోలీసులకు సమాచారం ఇవ్వాలి. జరగబోయే ప్రమాదాలని అడ్డుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు..

**గడ్డపారలు వాహనాలకు తగిలించకూడదు... ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్...**

ఇదిలా ఉండగా ఇదే విషయంపై జగిత్యాల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలకు ఇనుపసువ్వలు, గడ్డపారలు తగ్గించుకొని వెళితే పక్కనుండి ప్రయాణించే వారికి ప్రమాదమని. ఇకపై అలా వాహనాలు నడిపినట్లయితే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## 108 అంబులెన్స్ లో లక్ష్మీ పల్లి గ్రామానికి చెందిన గర్భిణీ మహిళ సుఖ ప్రసవం

**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 24**



చిన్నంబాయి మండల పరిధిలోని లక్ష్మీ పల్లి గ్రామానికి చెందిన అనిత (22) అనే గర్భిణీ మహిళకు శుక్రవారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. ఈ సమాచారం అందిన వెంటనే 108 సిబ్బంది లక్ష్మీ పల్లి గ్రామానికి చేరుకొని అనితను ఆసుపత్రికి తీసుకెళ్లే క్రమంలో మార్గమధ్యలో పురిటి నొప్పులు ఎక్కువగా రావడం జరిగింది. పురిటి నొప్పులు అధికమవడంతో 108 అంబులెన్స్ మెడికల్ టెక్నీషియన్ నరేందర్ అంబులెన్స్ ను మార్గమధ్యలో ఆపి నార్మల్ డెలివరీ చేశాడు. అనితకు పండంటి మగ బిడ్డ జన్మించాడు. తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉండడంతో వారిని వనపర్తి మాత శిశు సంక్షేమ ఆస్పత్రిలో అడ్మిట్ చేయడం జరిగింది. ఆపద సమయంలో ఆదుకున్న అంబులెన్స్ సిబ్బందిని మెడికల్ టెక్నీషియన్ నరేందర్ పైలెట్ రాఘవేంద్రను అనిత కుటుంబ సభ్యులుఅభినందించారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్ మరియు వనపర్తి జిల్లా మేనేజర్ రత్నమయ్య అంబులెన్స్ సిబ్బందిని అభినందించారు.

## అమీన్ పూర్‌లో అక్రమ నిర్మాణాలు తొలగింపు

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే ఏప్రిల్ 24 :**



పటాన్ చెరు నియోజకవర్గంలోని అమీన్ పూర్ మున్సిపాలిటీలో ప్రభుత్వ భూములను ఆక్రమించి, నిర్మించిన అక్రమ కట్టడాలపై అధికారులు చర్యలు చేపట్టారు. రెవెన్యూ, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సంయుక్తంగా ఈ కూల్చివేతలు చేపట్టారు. సర్వే నెంబర్ 993లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందాయి. వాటిపై విచారణ చేపట్టిన అధికారులు, కబ్జాలు జరిగింది నిజమేనని తేల్చి కూల్చివేతలు చేపట్టారు. అమీన్ పూర్ పరిధిలో ప్రభుత్వ భూములు ఆక్రమణ గురికాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వం భూములు కబ్జా చేస్తే ఫిర్యాదులు చేయాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అధికారులు వివరించారు.

## డ్రైవర్ శంకర్ గౌడ్ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నేతలు

**-ఆర్టిసి డ్రైవర్ శంకర్ పార్థివా దేహానికి నివాళులర్పించిన**

**మాజీ శాసనసభ్యులు గండ్ర"**



**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24**
టీఎస్ ఆర్టీసీ నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని చేస్తున్న ధర్నాలో తన ప్రాణంతోనైనా మాఆర్టీసీ కార్మికులకు న్యాయం జరుగుతుందని పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుని చికిత్స పొందుతూ తన ప్రాణాలు విడిచిన వారి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, పార్థివ దేహానికి నివాళులార్పించిన బీఆర్ఎస్ పార్టీ నేతలు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ శాసన సభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి, రాష్ట్ర నాయకులు ఏనుగు రాకేష్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ కుటుంబానికి న్యాయం జరగాలని రోడ్డుపై బైఠాయించారు. అనంతరం ఆర్టీసీ కార్మికులతో కలిసి నిరసనలో పాల్గొన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి సత్వరమే న్యాయం చేసి,కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# అమరజీవి కామ్రేడ్ పోగుల ఆగయ్య త్యాగం ఎంతో ఆదర్శనీయం

**రాజకీయ విలువలను, త్యాగాలను ముందు తరాలకు అందించాలి**

**ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 24,మీడియా టుడే.**
అమరవీరుల త్యాగాలను, రాజకీయ విలువలను ముందు తరాలకు అందించి దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను నిర్మించాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. ఈరోజు ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమరవీరులు అమర జీవుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరజీవి కామ్రేడ్ పోగుల ఆగయ్య 33వ వర్ధంతి సందర్భంగా గీసుకొండ మండలంలోని బొడ్డు చింతలపల్లి గ్రామంలో ఆగయ్య గారి స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ జెండా ఆవిష్కరించి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర సభ్యురాలు కనకం సంధ్య అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా చేతబట్టి అమరజీవి అసెంబ్లీ టైగర్ మద్ది కాయల ఓంకార్ అడుగుజాడల్లో కడవరకు పోరాడిన ఎర్రజెండ ముద్దుబిడ్డ అమరజీవి కామ్రేడ్ పోగుల ఆగయ్య అని అనేక ఆటుపోట్లను ఎదుర్కొని నీతిగా నిజాయితీగా నమ్ముకున్న కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరించి కష్టజీవులకు అండగా నిలబడ్డ గొప్ప నాయకుడు కామ్రేడ్ ఆగయ్య గారని కుటుంబం కంటే వ్యవస్థ కోసం పార్టీ మిన్నగా పనిచేశాడని రైతులకు అండగా పండించిన పంటలకు గిట్టుబాటు ధర కావాలని నిక్కచ్చిగా రైతు ఉద్యమ నేతగా పోరాడిన వీరుడు ఆగయ్య గారని ఇలాంటి తరుణంలో ఓర్వలేని ఆనాటి నక్సలైట్లు ఆగయ్యను హతమార్చడం సమాజానికి పార్టీకి తీరని లోటును మిగిల్చారని అన్నారు. పాలకుల విధానాలతో దోపిడీ అవినీతి దౌర్జన్యం నిరుద్యోగం ఆకలి చావులు పెరిగిపోతున్నాయని పోరాడే శక్తులపై నియంతృత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ఇలాంటి తరుణంలో ప్రజల్లో చైతన్యాన్ని ధైర్యాన్ని నింపాలని తద్వారా రాజకీయ విలువలను త్యాగాలను ఆదర్శాలను కాపాడుకొని సమ సమాజ స్థాపనకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సంగతి సాంబయ్య గోనె కుమారస్వామి జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ రెడ్డి హంసారెడ్డి కన్నం వెంకన్న రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు కర్ర రాజిరెడ్డి జిల్లా నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్ చీపురు ఓదేలు సోమిడి రవి జిట్టి రాజు ఆగయ్య గారిసతీమణి ఆగమ్మ గడ్డి అశోక్ పోగుల రాజు తదితరులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

**అధికారులకు కవ్వంపల్లి హుకూం**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే , ఏప్రిల్ 24 :**
వేసవిలో తాగు, సాగు నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా నివారణ చర్యలు సత్వరమే చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను కోరారు.శుక్రవారం ఎల్ఎండి కాలనీలోని ప్రజా భవన్‌లో ఆయన మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మానకొండూరు నియోజకవర్గం పరిధిలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న తాగు, సాగు నీటి సమస్యల గురించి అధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వచ్చే మే మాసంలో ఎండలు మరింత తీవ్రతరమై నీటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పైపు లీకేజీలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.నీరు వృధా పోకుండా లీకేజీల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు నీటి ఎద్దడి కలగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ పర్యవేక్షక ఇంజనీర్, ఈఈలు,డీఈలు, ఎంపీడీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు. మహాత్మా నగర్ లో గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరు తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామంలో బొప్పు వనిత – సంపత్ దంపతులు ఇందిరమ్మ ఇంటికి శుక్రవారం గృహప్రవేశం జరుపుకోగా, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్హోత్రా, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బండారి రమేష్, మహాత్మా నగర్ గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్, ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కుంట రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కనకమల్లు, ఎండి అంకూస్, చంద్రమౌళి,అల్లాడి రఘు తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి రైతులను మోసగించకండి

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 24 :**
కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతు ల పై చిన్న చూపు తగదు గురువారం కురిసిన అకాల వర్షాల కు నష్ట పోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలి.జిల్లా కలెక్టర్, జిల్లా నియోజకవర్గ వ్యవసాయ అధికారులతో ఫోన్ లో మాట్లాడిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.గురువారం వడగండ్ల వర్షాల కు పంట నష్టం పై ప్రభుత్వం కు నివేదిక పంపాలని అధికారులకు ఆదేశించిన హరీష్ రావు.రైతు బందు ఇవ్వక,పంట నష్టం పరిహారం ఇవ్వక అన్నదాత లను ఆగం చేస్తున్న ప్రభుత్వంగతం లో ముగ్గురు మంత్రులు వచ్చి దెబ్బ తిన్న పంటలను పరిశీలించిన నేటి వరకు ఒక్క రూపాయి పరిహారం అందించలేదు,ఐదు విడుతల్లో పంట నష్ట పరిహారం ఇవ్వకుండా రైతు లకు తీవ్ర అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.బడ్జెట్ లో పెట్టి పంట బీమా ఇవ్వకుండా రైతు లను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది.ఇప్పటికి వడగండ్ల వానలతో ఐదు సార్లు,ఒక సారి తుఫాన్ తో పంట నష్టం జరిగిందిఆరు విడుతల్లో పంట నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపు చూడటం పై మండిపడ్డ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.రైతులు అధైర్య పడొద్దు..మీకు అండగా నేను ఉన్నగురువారం కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వాన లతో జరిగిన పంట నష్టం పై మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేసారు. అన్నదాతలు ఆందోళన చెందొద్దు అధైర్య పడొద్దని రైతులకు అండగా ఉంటానని భరోసానిచ్చారు. జరిగిన నష్టం పై జిల్లా కలెక్టర్, జిల్లా మరియు నియోజకవర్గ వ్యవసాయ అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. సిద్దిపేట అర్బన్ మండలం లో ఎక్కువ నష్టం జరిగిందని తన దృష్టి కి వచ్చిందని, సిద్దిపేట నియోజకవర్గం ఎక్కడెక్కడ పంట నష్టం జరిగిందో అయ గ్రామాల్లో క్షేత్ర స్థాయి లో నష్ట పోయిన పంటను పరిశీలించి ప్రభుతత్వానికి నివేదిక పంపాలని ఆదేశించారు. అకాల వర్షాలకు చేతికి వచ్చిన పంట నేల పాలయిందని రైతు లు ఆందోళన లో ఉన్నారని రైతు లను అదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఇప్పటికి

## ప్రతి ఒక్క విద్యార్థి తను ఎంచుకున్న రంగంలో

# ఉపాధి అవకాశాలను సాధించి ఉన్నతంగా ఎదగాలి

**-జిల్లా కలెక్టర్ కె. హైమావతి**



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 24 :**
శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల విద్యార్థులకు జిల్లా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి పథకాలపైన సిద్దిపేట జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శిక్షణ తరగతులను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక- 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో భాగంగా సంక్షేమ వారోత్స వాలలో యువత కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి, వారిలో ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు ప్రభుత్వం అనేక పథకాలు తీసుకువచ్చిందని తెలిపారు.జిల్లాలో బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ సంక్షేమ గురుకులాల్లో విద్యను అభ్యసిస్తున్న మీరందరూ ఈ నైపుణ్య అవగాహన సదస్సులో 10వ తరగతి తర్వాత ఏది చదవాలి తొందరగా ఉపాధి కల్పించడానికి ఎలాంటి నైపుణ్యాలను అలవర్చుకోవాలని పూర్తి సమాచారాలను ఇక్కడ మీకు అందించడం జరుగుతుందనీ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో సిద్దిపేట, కుకునూరు పల్లి, దుబ్బాక లో ఐటిఐ లలో యువతకు ఉపాధి అందించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభించి కొత్త కోర్సులను తీసుకువచ్చింది కొత్తగా హుస్నాబాద్ లో సైతం ఐ టి ఐ సెంటర్ మంజూరు అయిందని వచ్చే అక డమిక్ ఇయర్ వరకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో చేరడం ద్వారా తక్కువ సమయంలో మంచి ఉపాధి పొందవచ్చని ఇందులో ఇంజనీరింగ్ వాళ్లకు లేనన్ని ఉపాధి అవకాశాలు ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలోను విద్యార్థులకు లభిస్తాయని సూచించారు. 10 వ తరగతి తర్వాత ఇంటర్ డిగ్రీ లాంటి కోర్సులు కాకుండా నైపుణ్య రంగంలో త్వరగా ఉపాధి కల్పించుకోవడం కోసం అనేక కోర్సులు ఉన్నాయని, ఉద్యోగ అవకాశాలు తోపాటు పై చదువులు చదువుకునేందుకు సైతం ఈ కార్యక్రమంలో క్లుప్తంగా తెలుసుకోవాలని సూచించారు.టెక్నికల్ స్కిల్స్ నేర్చుకుని పట్టణాల్లో సైతం పలు కోర్సులు పూర్తిచేసి ఉపాధి పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిఎం ఇండస్ట్రీస్ గణేష్ రామ్, డిడబ్ల్యుఓ శారద, డిబిసిడిఓ సయ్యద్ రఫీ, డిఎస్సిడిఓ హమీద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి విజయ్ భార్గవ్, ఇర్కోడ్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రామానుజ, అడిషనల్ డిఆర్డీఓ సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై స్పందన ఎక్కడ

**- నిబంధనలు ఉల్లంఘనపై విచారణకు ప్రజల డిమాండ్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్24(మీడియా టుడే):**
చుంచుపల్లి మండలం విద్యానగర్ ప్రాంతంలో వెలుగుచూస్తున్న అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలపై ఇటు అధికారులు ,అటు ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం, గతంలో వెలువడిన వార్తలకు సంబంధించి ఇప్పటివరకు ఎటువంటి స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం స్థానిక ప్రజల్లో అసంతృప్తికి దారితీస్తోంది. 1/70 చట్టం అమలులో ఉన్న ప్రాంతంలో అనుమతులు లేకుండా +o3 నిర్మాణాలు కొనసాగు తున్నప్పటికీ, సంబంధిత అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది.పంచాయతీ సిబ్బంది, అధికారులు కళ్లముందే నిర్మాణాలు కొనసాగుతున్నా, ఇప్పటివరకు ఒక్క నిర్మాణంపైనా కఠిన చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. “అనుమతులు ఉన్నాయా? లేక అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయా?” అన్న ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత అధికారులదే కానీ చట్టాలు అమలు చేయాల్సిన వారు మౌనం పాటిస్తే, ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి?ఇక ప్రజాప్రతినిధుల మౌనం కూడా విమర్శలకు దారితీస్తోంది. ప్రజలు ఎన్నుకున్న నాయకులు సమస్యలపై స్పందించి, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు లేకపోవడం అసంతృప్తిని పెంచుతోంది .ఇంకా ఆలస్యం చేస్తే, సమస్యను ప్రజలే రోడ్డెక్కి పరిష్కరించుకునే పరిస్థితి వస్తుంది అని స్థానికులు హెచ్చరిస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాలపై విచారణ చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

**మర్కుక ఏప్రిల్ 24 (మీడియా టుడే)**



మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. గ్రామ సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ చట్టం అమలు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి అధికారాలు బాధ్యతలు ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడతాయో వివరించారు ప్రతి పౌరుడు తమకు ఉన్నటువంటి హక్కులను వినియోగించుకుంటూ బాధ్యతలను కూడా గుర్తుపెట్టుకుని సమాజంలో ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్నటువంటి మహిళా సంఘాల సభ్యులు పాల్గొని గ్రామంలో బెల్ట్ షాప్ ల వలన జరుగుతున్న అనర్థాల గురించి చెప్పడం జరిగింది బెల్ట్ షాప్ లో వలన చిన్న చిన్న ఫ్యామిలీలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు చేసిన కష్టం తాగుడుకు వెచ్చిస్తున్నారు దాని వలన కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి రోడ్డున పడుతున్నాయి అన్న విషయం సర్పంచ్ దృష్టికి తేవడం జరిగింది. ఈ విషయంపై సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ బెల్ట్ షాప్ లో నిషేధానికి త్వరలో ఒక మంచి నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సబితా కరుణాకర్ మరియు గ్రామ కార్యదర్శి వికాస్ రెడ్డి వార్డు సభ్యులు కుమ్మరి గణేష్, కర్నేష్ ,వసంత యాదగిరి, కూరరాజు, మరియు వివో బాలమణి సంతోష మహిళలు గ్రామస్తులు చింతకాయల స్వామి సాకలి మంకేష్ కుంట సత్యం సలింద్రం పాండు తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ పరిధిలో విద్యుత్ అంతరాయం

**- వినియోగదారులకు ముందస్తు సమాచారం**

**- ఏఈ (ఆపరేషన్స్) వినయ్ కుమార్ రెడ్డి**

**నిర్వహణ పనుల కోసం షెడ్యూల్ ప్రకారం పవర్ కట్**

**విభిన్న ఫీడర్లలో గంటపాటు విద్యుత్ సరఫరా నిలిపివేత**



**ఉప్పల్, ఏప్రిల్ 24 (మీడియా టుడే ప్రతినిధి):**
చిల్కానగర్ పరిధిలో అవసరమైన నిర్వహణ పనుల దృష్ట్యా ఏప్రిల్ 25, శనివారం నాడు పలు 11కేవీ ఫీడర్లలో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.అయ్యప్ప టెంపుల్ ఫీడర్‌లో ఉదయం 10:00 గంటల నుండి 11:00 గంటల వరకు, ఆర్ఎన్ఎస్ కాలనీ ఫీడర్‌లో 11:00 నుండి 12:00 వరకు, మల్లికార్జున నగర్ ఫీడర్‌లో మధ్యాహ్నం 12:00 నుండి 1:00 వరకు, బాలాజీ హిల్స్ ఫీడర్‌లో 1:00 నుండి 2:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది.ఈ ఫీడర్ల పరిధిలో నివసించే ప్రజలు, వినియోగదారులు ఈ విద్యుత్ అంతరాయాన్ని గమనించి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు కోరారు. కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని, పనులు పూర్తైన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని తెలిపారు.ఈ మేరకు ఏఈ (ఆపరేషన్స్) వినయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు.

# ప్రపంచ పుస్తక దినోత్సవం ఘనంగా నిర్వహించిన ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

**- పుస్తకాల ప్రాముఖ్యతపై ప్రముఖుల సందేశాలు - విద్యార్థుల్లో పఠన ఆసక్తి పెంపు**

**- వ్యాసరచన పోటీలతో మెరిసిన విద్యార్థుల ప్రతిభ**



**ఉప్పల్, ఏప్రిల్ 24 (మీడియా టుడే ప్రతినిధి):**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ పుస్తక దినోత్సవం (ప్రపంచ కాపీ హక్కుల దినోత్సవం) కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. సభాధ్యక్షులు డా.కె.విజయ్ కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించగా, తెలుగు సహాయాచార్యులు జె.విశ్వనాథ్ కుమార్ సమన్వయం చేశారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ స్త్రీవాద కథా రచయిత్రి, కవయిత్రి, వ్యాసకర్త, కాలమిస్ట్, సామాజిక కార్యకర్త, హస్మిత ప్రచురణకర్త మరియు విశ్రాంత గ్రంథపాలకురాలు బండారు విజయ ముఖ్య అతిథిగా హాజరై, గ్రంథపఠన ఆవశ్యకతపై విస్తృతంగా ప్రసంగించారు. పుస్తకాలే విద్యార్థులకు నేస్తాలు, సమస్తాలు కావాలని ఆకాంక్షిస్తూ, విద్యార్థులు రచనలు చేస్తే వాటిని హస్మిత ప్రచురణలు పుస్తకంగా తీసుకువస్తామని తెలిపారు.మరో ముఖ్య అతిథి బాలసేవారత్న, కాంతి ఫౌండేషన్ స్థాపకులు కందుకూరి రాము ‘మరో గ్రంథాలయ ఉద్యమ పోస్టర్లు’ ప్రదర్శించి విద్యార్థులను ఉత్తేజపరిచారు. గ్రంథాలయ ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా “నాకు ప్రేరణనిచ్చిన పుస్తకం” అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వాసంతి, మనీష, మల్లీశ్వరి, అమృతజ్యోతి, అశోక్, నిదా ఫాతిమాలు బహుమతులు అందుకున్నారు.

# అధికారం,శక్తివంత నాయకత్వం ద్వారా గ్రామీణ బాలికలకు సాధికారత కల్పించండి : దివ్య దేవరాజన్



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 24:**
సైకిల్ తొక్కడం నేర్చుకోవడం అనేది ఒక వ్యక్తికి, ముఖ్యంగా మహిళలకు,గ్రామీణ బాలికలకు ఆత్మవిశ్వాసాన్ని మరియు స్వేచ్ఛను ఇచ్చే మొదటి అడుగు అని పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి కమిషనర్ మరియు ఎస్ఈఆర్పీ ముఖ్య కార్యనిర్వహణాధికారి దివ్య దేవరాజన్ అన్నారు.శుక్రవారం నాడు ప్రతి బాలిక, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, సైకిల్ తొక్కడం నేర్చుకోవాలని నొక్కి చెప్పారు.‘స్నేహ గ్రూపుల’ విస్తరణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ‘కౌమార బాలికల భద్రత, పోషణ, సాధికారత మరియు ఆరోగ్యం’ అనే నినాదం కింద 18 ఏళ్లలోపు బాలికలను ఏకం చేయడమే ఈ ‘స్నేహ గ్రూపుల’ లక్ష్యం.జిల్లా అధికారులతో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో, సైకిల్ తొక్కే నైపుణ్యాలను నేర్పించడంతో పాటు, స్నేహ గ్రూపులను బలోపేతం చేసేందుకు ఒక సమగ్ర మానవ వనరుల అభివృద్ధి (హెచ్ఆర్‌డి) ప్రణాళికను సిద్ధం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు.ఇలాంటి శిక్షణ భవిష్యత్తులో బాలికలు డ్రైవింగ్ లైసెన్సులు పొందడానికి కూడా మార్గం సుగమం చేస్తుందని ఆమె పేర్కొన్నారు.ఉన్నత విద్యను అభ్యసించడానికి అవసరమైన కులం, ఆదాయం, నివాసం, ఆధార్ సర్టిఫికేట్లు వంటి ముఖ్యమైన పత్రాలను విద్యార్థులు పొందడంలో సహాయపడటానికి వేసవి సెలవులను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని దివ్య దేవరాజన్ అన్నారు. స్థానిక బలహీనతలను గుర్తించి, సరిదిద్దే చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు.భద్రతాపరమైన ఆందోళనల గురించి ప్రస్తావిస్తూ, వీధి దీపాల కొరత వంటి కౌమార బాలికల ఫిర్యాదులను, ముఖ్యంగా సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చిన తర్వాత, స్థానిక సంస్థల సమన్వయంతో వెంటనే పరిష్కరించాలని ఆమె అన్నారు.కౌమార బాలికలు ఈవ్-టీజింగ్, వేధింపులు, ఇతర సామాజిక దురాచారాలకు గురయ్యే అవకాశం ఉందని హైలైట్ చేస్తూ, వారి కోసం ఒక ‘భద్రతా ప్రణాళిక’ను సిద్ధం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ ప్రణాళికలను పోలీసుల వంటి విభాగాల సమన్వయంతో అమలు చేయాలని ఆమె అన్నారు. స్థానిక సమస్యలను పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి చేసేందుకు స్నేహ (రాచీజునాూ) బృందాలను కూడా ప్రోత్సహించాలి.ఇప్పటివరకు 90,000 మందికి పైగా బాలికలతో సుమారు 9000 స్నేహ బృందాలు ఏర్పడ్డాయని కమిషనర్ పేర్కొన్నారు. ఈ సంఖ్యను మూడు నుంచి నాలుగు రెట్లు పెంచాల్సిన అవసరం ఉందని ఆమె నొక్కి చెప్పారు. సమీకరణలో సంపూర్ణ స్థాయిని సాధించడానికి వేసవి కాలాన్ని ఉపయోగించుకోవాలని ఆమె అన్నారు.వేసవి శిబిరాలలో భాగంగా క్రీడలు, ఇతర నిమగ్నతా కార్యక్రమాలతో సహా వారపు కార్య కలాపాలను నిర్వహించాలని, చివరగా ఒక ప్రధాన ముగింపు కార్యక్రమంతో వీటిని పూర్తి చేయాలని కూడా ఆమె సూచించారు .సమావేశంలో, కౌమార బాలికల నేతృత్వంలోని స్నేహ బృందాలకు బ్యాంకు ఖాతాలు తెరవడంలో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులు ప్రస్తావించారు. చర్చల అనంతరం, కౌమార బాలికల స్వయం సహాయక బృందాలకు (రాం+), అలాగే దివ్యాంగులు మరియు వృద్ధుల స్వయం సహాయక బృందాలకు పొదుపు బ్యాంకు ఖాతాలను సులభతరం చేయాలని కోరుతూ దివ్య దేవరాజన్ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీకి (రాాదీజ) లేఖ రాశారు.లింగ-సంబంధిత సమస్యలను మెరుగ్గా పరిష్కరించడానికి, పురుష అభివృద్ధి సహాయక అధికారుల (ణూూ) స్థానంలో మహిళా స్వయం సహాయక బృందాల గ్రామ సంస్థ సహాయకులను (ూూూ) నియమించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమం కింద నియమించబడిన సైకిల్ కోచ్‌లకు గౌరవ వేతనం చెల్లించబడుతుందని ఆమె తెలిపారు.ఈ సమావేశానికి డిఆర్‌డిఓలు, డిడబ్ల్యుఓలతో సహా జిల్లా స్థాయి అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓఝా, యూనిసెఫ్ ప్రతినిధి మురళి హాజరయ్యారు.

# చర్చి కాంపౌండ్ వంతెన పై ట్రాఫిక్ ఆంక్షలు: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
నగరంలో గల చర్చి కంపౌండ్ వంతెన మరమ్మత్తుల నేపథ్యంలో వన్ వే లో రాకపోకలు కొనసాగుతాయని, కాబట్టి ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. గమనిక: వెంకటగిరి క్రాస్ రోడ్ నుండి భారీ వాహనాలు, లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు కోదాడ క్రాస్ రోడ్డు, బైపాస్ వైపు మళ్ళించడము జరుగుతుంది.వెంకటగిరి క్రాస్ రోడ్ నుండి చర్చి కాంపౌండ్ వంతెన వైపు వచ్చే కార్లు, ఆటోలు,ద్విచక్ర వాహనాలుకొత్త పోలీస్ కమిషనర్ కార్యాలయం ప్రకాష్ నగర్ మీదుగా బోస్ బొమ్మ సెంటర్,గాంధీ చౌక్,పి ఎస్ ఆర్ రోడ్డు , నయాబజార్ వైపుమళ్ళించడము జరుగుతుంది.చర్చి కాంపౌండ్ నుండి ప్రకాష్ నగర్ వైపు ట్రాఫిక్ ను వన్ వే లో కోనసాగుతాయి.ముదిగొండ నుండి ఖమ్మం వచ్చే ప్రజలకు గమనిక వెంకటగిరి క్రాస్ రోడ్ దగ్గర గ్రీన్ ఫీల్డ్ హైవే మీదుగధంసలపురం గ్రీన్ ఫీల్డ్ ఎగ్జిట్ దగ్గరదిగి శ్రీ రామ్ హిల్స్, ముస్తఫా నగర్ మీదుగ ఖమ్మం రాగాలరు.



## జోగులాంబ గద్వాల జిల్లాలో అకాల వడగండ్ల వానతో నష్టపో యిన

# రైతులను రేవంత్ రెడ్డి సర్కార్ ఆదుకోవాలి

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు,కురువ పల్లయ్య**




**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి ఏప్రిల్ 24**
జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం అయిజ రాజోలి వడ్డేపల్లి మండలాల్లో 22న కురిసిన వడగండ్ల వానతో వందల ఎకరాల్లో సర్వనాశనమైన వరి పంట వడగండ్ల వానతో గింజలు రాలిపోయిన వరిగడ్డితో గద్వాల కలెక్టర్ కార్యాలయం వద్ద రైతులు చేస్తున్న నిరసనకు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు కురువ పల్లయ్య మద్దతు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈనెల 22వ తేదీన రాజోలి వడ్డేపల్లి అయిజ మండలాల్లో వడగండ్ల వాన తీవ్రమైన గాలితో కురిసింది దీంతో అనేక గ్రామాల్లో ఉప్పల చిన్న తాండ్ర పాడు క్యాంపు మసనూరు మాన్దొడ్డి పులికల్లు రాజాపురం తనగల బైనపల్లె కొత్తపల్లి తదితర గ్రామాల్లోని రైతులకు తీవ్ర నష్టం జరిగింది ప్రభుత్వం అంచనాల ప్రకారం సుమారు రెండువేల ఎకరాల్లో పంట పూర్తిగా పాడైపోయింది ఒక్కో ఎకరంలో 30 గంటలు పండే వరి ధాన్యం చేతికి వచ్చిన పంట నేల పాలయ్యింది కనీసం గడ్డి కూడా పనికి రాకుండా పోయింది మా పెద్దలు కూడా ఇటువంటి పరిస్థితిని చూడలేదని రైతులు వాపోతూ ప్రభుత్వమే రైతులను ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యం అంటూ ఉప్పల గ్రామ రైతులు పెద్ద ఎత్తున నేడు గద్వాల కలెక్టర్ కార్యాలయం చేరుకొని అధికారుల ముందు తమ పరిస్థితిని గోడును వివరించారు తమను ఆదుకోకపోతే గత వర్షా కాలం అధిక వర్షాలతో నష్టపో యామని కనీసం రబ్బీ పంట నైన పండించుకుందామని కలలు గన్న ఇకవారం రోజుల లో కోతకొచ్చిన చేతికొచ్చిన పంట రెండు గంటల లో నేల మట్టమవడం చూసి రైతు లు నేలపట్టారు ఇంతవరకు చిన్నా అధికారులు వచ్చి చుచారే తప్ప పెద్ద నాయకులు గానీ పెద్ద అధికా రులు కానీ తమను పట్టించుకో లేదని వారు వాపోయారు ఈ సందర్భంగా కలెక్టర్ ఏవో కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో రైతులు రవికుమార్ రెడ్డి కృష్ణ యాదవ్ వీరేష్ తిమ్మప్ప వినయ్ వినోద్ రామకృష్ణ లింగప్ప మల్లేష్ భీమన్న రాజు జమన్న సురేష్ బీముడు జయన్న పరుశ రాముడు శివరాజు సోమశేఖర్ రైతులు తదితరులు పాల్గొ న్నారు.

## ఘనంగా మిర్యాలగూడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్రా విష్ణు జయంతి కార్యక్రమం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 24 (మీడియా టుడే):**




మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డికాలని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మిర్యాలగూడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్రా విష్ణు జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహారెడ్డి మాట్లాడుతూ కుర్రా విష్ణు ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేసి ప్రజల మన్ననలు పొందిన నాయకుడని కొనియాడారు. ఆయన సేవలను ఈ తరానికి ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. విష్ణు సేవలు మిర్యాలగూడ పట్టణ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడ్డాయని, ఆయన చూపిన మార్గంలోనే పార్టీ కార్యకర్తలు ముందుకు సాగాలని వారు సూచించారు. అనంతరం ఏరియా ఆసుపత్రి నందు రోగులకు పండ్లను పంపిణి చేశారు. అనంతరం ఫ్లై ఓవర్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, ఎండి మోశినలి, ఎండి ఇలియాస్ ఖాన్, ఎండి మగ్దుంపాషా, ఎండి మాజీద్, పద్మశెట్టి కోటేశ్వరరావు, గడ్డం దీపిక విజయ్, వింజం శ్రీధర్, లావూరి సుధాకర్, తీరంశెట్టి కోటేశ్వరరావు, గంగుల బిక్షం యాదవ్, సందేశి అంజన్ రాజు, ఎర్రమళ్ళ దినేష్, వడ్డేపల్లి శ్రీనివాస్, దైవ సత్యం, దైద వెంకటేష్, సిరసనగండ్ల ఈశ్వర చారి, కూరపాటి సాంబశివరావు, బంటు నాగయ్య, తిరుపతిరావు, మాలి ధర్మ పాల్ రెడ్డి, ఎక్క మనిదీప్, ఎండి గాయాజ్, ఆయిల్ శ్రీను, కందగట్ల అశోక్, ఖాజా, మర్రి అంజిబాబు, గౌటే కనకయ్య, పల్నాటి జానకి రెడ్డి, వల్లంపట్ల వినోద్, మాలోతు శ్రీను నాయక్, రమావత్ భీమ్లా నాయక్, మాలావత్ రవీందర్ నాయక్, సాదినేని శ్రీనివాస్, నూనె రవికుమార్, బంటు సైదులు, సలీం, చిమట వెంకట రాములు, చిరుమామిళ్ల వేణుగోపాలరావు, ప్రకాష్ నగర్ శ్రీను, రమావత్ వినోద్ నాయక్, ఎండి అలీమ్, రమేష్, కుర్ర చిన్న నాయక్, సూపరింటెండెంట్ డాక్టర్ భూక్య రంగయ్య, మిగతా వైద్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కుర్రా విష్ణు కి ఘనంగా నివాళులు అర్పించారు.

## RTC కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి ఏప్రిల్ 24**



జోగులాంబ గద్వాల జిల్ల పట్టణంలోని కృష్ణవేణి చౌక్‌లో RTC కార్మికుల సమస్యల పరిష్కారానికి సంబంధించి పాంప్లెట్ విడుదల చేసి నిరసన చేపట్టారు ఈ సందర్భంగా నాయకులుIFTU జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచెడ్ కార్తీక్ మాట్లాడుతూ RTC కార్మికులు అనేక సంవత్సరాలుగా వివిధ సమస్యలను ఎదు ర్కొంటున్నారని అన్నారు ముఖ్యంగా ఉద్యోగ భద్రత జీతాల పెంపు పెండింగ్ బకాయిల చెల్లింపు వంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరి ష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించక పోవడంతో RTC కార్మికులు సమ్మె బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.RTC కార్మికులు తమ హక్కుల కోసం సమ్మెకు దిగుతున్నారని తెలిపారు. ప్రభుత్వ విధానాలు కార్మికులకు వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారుజీతాల పెంపు చేసిఉద్యోగ భద్రత కల్పించాలనారు RTC లో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ విధానాలు రద్దు చేయాలికార్మికులకు పింఛన్ సంక్షేమ పథకాలు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను తగ్గిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు,కార్మికసంఘాలుకలిసి ఈ పోరాటాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంజిపేట కోళ్ల అంజి జమ్మిచేడు రామకృష్ణ ప్రభాకర్ వాల్మీకి వినోద్ శ్రీనివాసులు కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు RTC కార్మికులు పాల్గొన్నారు.

## రిషిత డాన్స్ అకాడమీ ప్రారంభం

**కోదాడ, ఏప్రిల్ 24 (మీడియా టుడే)–:**



కోదాడ మండల పరిధిలో ద్వారకుంట గ్రామంలో రిషిత డాన్స్ అకాడమీ సమ్మర్ క్యాంప్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ద్వారకుంట సర్పంచి పాలకీ సురేష్ కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని,ఎమ్మెస్ విద్యా సంస్థల సీఈఓ ఎస్ ఎస్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్ర రెండు రాష్ట్రంలో పేరు తెచ్చుకున గుగ్గిళ్ళ సతీష్ చారి ద్వారాకుంట సమ్మర్ క్యాంప్ పెట్టడం గొప్ప విషయమని అన్నారు. ప్రతి ఒక్కరు యొక్క సమ్మర్ క్యాంపు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## మిర్యాలగూడ 27వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ

**మిర్యాలగూడ, ఏప్రిల్ 24 (మీడియా టుడే):**



మిర్యాలగూడ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ ఆధ్వర్యంలో 27వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వార్డు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో పనులు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా ప్రజలు చైర్‌పర్సన్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, వార్డు అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో 27వ వార్డు కౌన్సిలర్ గొట్టిముక్కల ఝాన్సీ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా నాయకులు దేశిడి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్‌పి ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు చేస్తున్న మూడో రోజు సమ్మెకు మద్దతు నిరసన ర్యాలీ

### టిఆర్పి జిల్లా అధ్యక్షులు రవి పటేల్




**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికుల మూడవ రోజు సమ్మెకు మద్దతుగా శుక్రవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల హక్కుల కోసం నర్సంపేటలో శంకర్ గౌడ్ అనే కార్మికుడు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని తెలిపారు. ఈ ఘటనకు నిరసనగా భారీ ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు. శంకర్ గౌడ్ మరణం ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. నల్గొండ, భూపాలపల్లి జిల్లాల్లో పలువురు కార్మికులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లనువెంటనేపరిష్కరించాలన్నారు. మరణించిన శంకర్ గౌడ్ కుటుంబానికి తక్షణమే రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు అడుగుతున్నవి తమ స్వంత డిమాండ్లు కాకుండా, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేయాలనికోరుతున్నారని తెలిపారు. కార్మికులు ఉంచిన 30 డిమాండ్ల పై ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి అమలు చేయాలని కోరారు. లేదంటే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్మికులకు ఏ సమస్య వచ్చినా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ అండగా నిలుస్తుందని, వారి సమస్యలు పరిష్కారం అయ్యే వరకు తీన్మార్ మల్లన్న నేతృత్వంలో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. "కార్మికులు లేనిదే ఏ ప్రభుత్వం నిలవదు. ఇంతమంది ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం" వెంటనే కార్మికుల డిమాండ్లు నెరవేర్చకపోతే రాస్తారోకాలు, పెద్ద ఎత్తున నిరసనలు చేపడతాం" అని ప్రభుత్వం ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్, జిల్లా కార్మిక ఉపాధ్యక్షుడు అనంతుల సంపత్ బొట్టు, జిల్లా కోశాధికారి జినూకల శ్రీను, జిల్లా మహిళా అధ్యక్షురాలు సామల శ్రీలత, జిల్లా క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు గండు కరుణాకర్, జిల్లా నాయకులు రాజేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొని కార్మికులకు మద్దతు తెలిపారు.

## సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

**గజ్వేల్ ఏప్రిల్ 24 (మీడియా టుడే)**





సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు వైశ్య భవన్‌లో అన్యువల్ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్సి సంతోష్ గుప్త, ప్రధాన కార్యదర్శి కే శివకుమార్ దిశా నిర్దేశం చేశారుసమ్మర్ శిక్షణ శిబిరాలు నిర్వహించడం, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా ఛాంపియన్షిప్ ట్రోఫీ టోర్నమెంట్ నిర్వహించడం, ఈ సంవత్సరంలో పర్మనెంట్ కబడ్డీ గ్రౌండ్ ఏర్పాటు చేయడం, నిత్య శిక్షణ శిబిరాలు నిర్వహించడం వంటి అంశాలపై చర్చించి, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేయడానికి కొన్ని ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. అదేవిధంగా పలు కమిటీల ఏర్పాటు కోసం కోర్ కమిటీని ఏర్పాటు చేసి, అందులో సత్యం, రాజు, శ్రీకాంత్, నరేంద్ర బాబు, మహేష్‌లను నియమించారు. అలాగే సిద్దిపేట జిల్లా నుండి అమేచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో అర్హత సాధించిన రాగుల రమ్య, చిల్లి మహేష్‌లను, సీనియర్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్న వంశీకృష్ణను జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కుంటనొల్ల శివకుమార్ మరియు కార్యవర్గ సభ్యులు సన్మానించి అభినందించారు. ఇక సోషల్ మీడియాలో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ రెడ్డి గారిపై అసత్య ఆరోపణలు చేస్తున్న మేడ్చల్ జిల్లాకు చెందిన వ్యక్తిపై పోలీస్ కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. నిరాధార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునే దిశగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు రాజు, కోశాధికారి సత్యం, సంయుక్త కార్యదర్శులు రాజు, శ్రీకాంత్, నరేంద్ర బాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### శైలేష్ చికిత్సకు రూ.4.25 లక్షల ఎల్ఓసీ మంజూరు

### వెంటనే స్పందించిన ప్రజాప్రతినిధులు - కుటుంబ సభ్యుల కృతజ్ఞతలు

**ఉప్పల్, ఏప్రిల్ 24 (మీడియా టుడే ప్రతినిధి):**




చిలుకానగర్ డివిజన్‌కు చెందిన గూడూరు రాజప్ప కుమారుడు శైలేష్ వీపులో కనితి సమస్యతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గుడి మధుసూదన్ రెడ్డి ఈ విషయాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై ఎమ్మెల్యే వెంటనే స్పందించి తొలి విడతగా రూ.2 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించారు. అయితే శస్త్రచికిత్స సమయంలో మరిన్ని సమస్యలు తలెత్తడంతో మరోసారి ఎమ్మెల్యేను సంప్రదించగా, ఆయన మళ్లీ స్పందించి రెండో విడతగా రూ.2 లక్షల 25 వేల ఎల్ఓసీ మంజూరు చేయించారు. మొత్తంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవతో రూ.4 లక్షల 25 వేల ఆర్థిక సహాయం అందడంతో శైలేష్ చికిత్సకు పెద్ద ఊరటనిచ్చినట్లైంది. ఈ సందర్భంగా గూడూరు రాజప్ప కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, అలాగే బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈరెల్లి రవీందర్ రెడ్డి, కోలాని సంతోష్ రెడ్డి లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి అండ

### బీబీపేట్‌లో పరామర్శ - తక్షణ సాయం, ప్రభుత్వ సహాయం హామీ



**నారాయణఖేడ్:** కల్హేర్ మండలంలోని బీబీపేట్ గ్రామంలో ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాద బాధితులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయనతో పాటు సతీమణి పట్లోళ్ల అనుపమ రెడ్డి కూడా ఉన్నారు. గ్రామానికి చెందిన కాంద్రపల్లి సుశీల భర్త సాయిలు నివాసం షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైందని తెలుసుకున్న ఎమ్మెల్యే, వెంటనే స్పందించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి ఎమ్మెల్యే తన వంతుగా ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే కుటుంబ పోషణకు ఇబ్బంది కలగకుండా బియ్యం, పప్పులు వంటి నిత్యావసర సరుకులను స్వయంగా అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున పూర్తి స్థాయిలో సహాయం అందేలా చర్యలు తీసుకుంటానని, ఎవరూ అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. "ప్రమాదవశాత్తు ఇల్లు కోల్పోయిన పేద కుటుంబాలను ఆదుకోవడం మనందరి బాధ్యత. బాధితులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం," అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండు స్వప్న మోహన్ మాజీ జడ్పీటీసీ, గ్రామ సర్పంచ్ సాయిలు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతిపై కందికంటి అశోక్ కుమార్ గౌడ్ ఆగ్రహం

**"ఇది ప్రభుత్వ హత్యే" అంటూ తీవ్ర విమర్శలు**

**కార్మికుల హక్కుల కోసం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్**



**ఉప్పల్, ఏప్రిల్ 24 (మీడియా టుడే ప్రతినిధి):**
ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతిపై తెలుగుదేశం పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో జరిగిన ఈ ఘటనను "ముమ్మాటికి ప్రభుత్వ హత్యే" అంటూ ఆయన తీవ్రంగా ఖండించారు.ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుతున్న సమయంలో శంకర్ గౌడ్ బలవన్మరణానికి పాల్పడటం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఉప్పల్ డిపో వద్ద కార్మికులు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కార్మికుల సమస్యలపై ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు.ఆర్టీసీ సంస్థను పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేసి, కార్మికుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. అలాగే శంకర్ గౌడ్ కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం అందించాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ తరఫున ప్రభుత్వాన్ని కోరారు.కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని, ఇటువంటి విషాదాలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కందికంటి అశోక్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.

## మన జనగణన మన అభివృద్ధి"

**అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అంకిత్.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్24(మీడియా టుడే):**
"మన జనగణన -- మన అభివృద్ధి" కార్యక్రమానికి సంబంధించి రూపొందించిన అవగాహన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణన ద్వారా సేకరించే వివరాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల అభివృద్ధి వంటి రంగాల్లో సరైన ప్రణాళికలు రూపొందించడానికి ఖచ్చితమైన సమాచారం అవసరమని చెప్పారు.ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు నిర్వహించబడే సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని శాఖల జిల్లా అధికారులు తమ పరిధిలోని జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో ఉన్న ఉద్యోగులు సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియలో పాల్గొనేలా సమగ్ర చర్యలు తీసుకోవాలని అన్నారు .పంచాయతీ శాఖ, మున్సిపల్ శాఖ, డిఆర్డిఓ, వ్యవసాయ శాఖ, వైద్యశాఖ, పంచాయతీరాజ్ తదితర అన్ని శాఖలు తమ పరిధిలోని ప్రతి ఉద్యోగి ఈ ప్రక్రియలో భాగస్వామ్యులు అయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఉద్యోగి తన కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవడం ద్వారా సమగ్ర గణాంకాల సేకరణకు తోడ్పడాలని సూచించారు.జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని ఖచ్చితమైన వివరాలు అందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సి పి ఓ సంజీవ రావు,సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## బిఆర్ఎస్ సంబరాలు



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 24:**
రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద బిఆర్ఎస్ నాయకులు కాళేశ్వరంపైన హైకోర్టు తీర్పు సందర్భంగా బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైకోర్టు తీర్పు తెలంగాణ ప్రజల విషయమని.. ప్రాజెక్టుపై జరిగిన అసత్య ప్రచారాలకు హైకోర్టు తీర్పుతో చెక్ పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్, మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, వైస్ చైర్మన్ తురగ సౌజన్య -శ్రీధర్, ప్రధాన కార్యదర్శులు రత్నాకర్ రావు, మహేష్ గౌడ్, మాజీ ఎఎంసి చైర్మన్ మారంపెల్లి రాణి, నాయకులు మహేశ్వర్ రావు, మ్యాకల రమేష్, రాజేశ్వర్ రావు,కొయ్యడి మహిపాల్, సత్యనారాయణ, బత్తిని భూమయ్య, లింగం గౌడ్, ఎద్దండి దివాకర్, హరీష్ రావు, కోల రాజు, సంతోష్ రావు, ఎనుగంటి రవి, రుక్కు, బత్తిని నాగరాజు, మణికంఠ, పొట్టవతిని శ్రీధర్, బొమ్మకంటి నవీన్, కొక్కుల రంజిత్, మహేందర్, శేఖర్, ఆన్సర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ

**-అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల అభివృద్ధికి పునాది వేస్తూ 'అమ్మవడి మొదటి బడి'గా నిలుస్తున్నాయి"**

**భూపాలపల్లి శాసనసభ్యులుగండ్ర సత్యనారాయణరావు**



**భూపాలపల్లి మీడియా టుడే ఏప్రిల్ 24**
అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల అభివృద్ధికి పునాది వేస్తూ లిఅమ్మబడి మొదటి బడి"గా నిలుస్తున్నాయని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భూపాలపల్లి డివిజన్ అంగన్వాడి కార్యకర్తలకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం, సంక్షేమ వారోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది అందిస్తున్న సేవలను అభినందించారు. ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాల జాబితాను సమర్పించాలని, వాటికి స్థలాలు కేటాయించి నిధులు మంజూరు చేసి భవనాల నిర్మాణం చేపడతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్ వాడిల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.అంగన్వాడి కార్యకర్తలు,ఆశా వర్కర్లు గ్రామ స్థాయిలో సేవలందించే సైనికులని పేర్కొంటూ,గర్భిణీలు ఆరోగ్యంగా ఉండేందుకు వారి సేవలు ఎంతో దోహదపడు తున్నాయని అన్నారు.ప్రతి బిడ్డకు కనీసం ఆరు నెలలు తల్లిపాలు అందేలా చూడాలని, పోషకాహారం తీసుకునేలా గర్భిణీలు,బాలింతలు, చిన్నారులను చైతన్యపరచాలని సూచించారు.అంగన్వాడి సేవలను మరింత పారదర్శకంగా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలుతీసుకుంటోందని, అందులో భాగంగా స్మార్ట్‌ఫోన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిర్వహిస్తున్న వివిధ సర్వేల్లో అంగన్వాడి సిబ్బంది భాగస్వాములు అవుతూ కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.లిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ" మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు భూపాలపల్లి డివిజన్‌లోని 418 మంది అంగన్వాడి సిబ్బందికి స్మార్ట్‌ఫోన్లు అందజేసినట్లు తెలిపారు. 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా పోషణ మాసం నిర్వహించినట్లు పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో గర్భిణీలు, చిన్నారులకు సేవలు అందించడంలో అంగన్వాడి సిబ్బంది ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అభినందించారు.ప్రతి చిన్నారి, గర్భిణి వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని, పథకాల సమర్థవంతమైన అమలుకుఅది దోహదపడుతుందని సూచించారు. ప్రతి కేంద్రంలో పిల్లల ఆరోగ్య రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మారుమూల ప్రాంతాల్లో కూడా మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. అనంతరం చిన్నారులకు ప్రోగ్రెస్ రిపోర్ట్స్ అందచేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థల చైర్మన్ రాజబాబు గౌడ్,మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మహిళా శిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరి, కౌన్సిలర్లు, ఆర్టీఐ సభ్యులు రామచంద్రయ్య, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలి

**దళారుల చేతిలో మోసపోవద్దు.- ఏపిఎం రజిత.**

**-ప్రతి రైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.**

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి.**





**గండీడ్: ఏప్రిల్ 24( మీడియా టుడే)**
రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని దళారులకు మోసపోకుండా ప్రతి రైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని అధిక లాభం పొందాలని అన్నారు. శుక్రవారం మండల పరిధిలో ఐకెపి ఆధ్వర్యంలో సల్కర్ పెట్. మన్సూర్ పల్లి. చిన్న వార్వల్. జిన్నారం.రుసుంపల్లి. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రెడ్డిపల్లి.గండీడ్ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి అనంతరం ఏపిఎం రజిత. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు పండించిన పంటకు అధిక లాభం పొందాలంటే ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని వారు తెలిపారు.రైతులు దళారులకు మోసపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని అన్నారు.తూనికల కొలతల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాల నిర్వహకులు చూసుకోవాలని అన్నారు.తేమశాతం 14 ఉండాలని ఏ గ్రేడ్ సన్నరకం వడ్లకు క్వింటాల్ కు 2.389 రూపాయలు.బి గ్రేడ్ రకం వడ్లకు క్వింటాల్ కు 2,369 రూపాయలు ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందని అన్నారు.సన్న రకం వడ్ల కు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ ప్రభుత్వం ద్వారా పొందవచ్చునని వారు తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు మౌలిక వసతులు కల్పించే బాధ్యత కొనుగోలు కేంద్రాలదేనని రజిత తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు భగవంత రెడ్డి.వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి. మాజీ పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ.సల్కర్ పేట్ గ్రామ సర్పంచ్ హేమలత.మాజీ సర్పంచులు పుల్లారెడ్డి. కాజప్ప.ఆశి రెడ్డి.తిమ్మారెడ్డి. బోయిని కృష్ణయ్య. మహిళా సమాఖ్య సీసీలు వివో ఏలు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు నమ్మకమైన విత్తనమే అందించడమే లక్ష్యం

**తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి**






**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తెల్ల విజయ్ / మీడియా టుడే,ఏప్రిల్ 24, 2026:**
రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ క్రమంలో రైతులకు నమ్మకమైన, అధిక దిగుబడిని ఇచ్చే నాణ్యమైన విత్తనాలను అందించాలని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాల వ్యవసాయ అధికారులు సురేఖ, విత్తన డీలర్లు, సహకార సంఘాల ప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ఎఫ్‌పీఓల ప్రతినిధులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కల్తీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ పరిస్థితులలో వారిని నాణ్యమైన విత్తనాల వినియోగం వైపు మళ్లించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ముఖ్యంగా ఈ 2 జిల్లాల్లో పత్తి సాగు విస్తీర్ణం అధికంగా ఉందని, ప్రతి సంవత్సరం నకిలీ పత్తి విత్తనాల వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, కట్టడి చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరి సాగు మాత్రమే కాకుండా, రైతులు లాభదాయకమైన వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపాలని తెలిపారు. వరికి ప్రత్యామ్నాయంగా పెసర, కంది, మినుము, శనగ, వేరుశనగ, నువ్వులు వంటి పంటలను సాగు చేయడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. విత్తనాభివృద్ధి సంస్థ నేరుగా రైతులతో అనుసంధానమై విత్తన ఉత్పత్తి చేపడుతుందని, కఠినమైన ప్రమాణ పరీక్షల తర్వాత వాటిని ధృవీకరించి రైతులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జిల్లాలలో విత్తనాల కొరత లేదని, సన్న రకాలు బి పి టి 5204, ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638 అందుబాటులో ఉన్నాయని, దొడ్డు రకాలు కెఎన్ఎం 118, ఎమ్‌టియు 1010 కూడా రైతులకు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం సూచించిన ఈ రకాలను మాత్రమే డీలర్లు విక్రయించాలని, విత్తనాభివృద్ధి సంస్థ విత్తనాలను ప్రతి విత్తన డీలర్ విక్రయించాలని, పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము విత్తనాలను సకాలంలో అందిస్తామని తెలిపారు. ఈ వానకాలంలో 2 జిల్లాలలో సుమారు 2 లక్షల ఎకరాలలో వరి సాగు అవుతుందని, ఇందుకు 50 వేల క్వింటాళ్ల విత్తనం అవసరమని, కనీసం 20 వేల క్వింటాళ్లను విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా సరఫరా చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. త్వరలో రాబోయే నూతన విత్తన చట్టం రైతుల హక్కులతో పాటు డీలర్ల ప్రయోజనాలను కాపాడుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలు వినియోగించేలా, పంట మార్పిడి చేపట్టేలా వ్యవసాయ శాఖ తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కంది, మినుము పంటలపై అవగాహన కల్పించాలని డీలర్లు కోరగా, విత్తన సరఫరాలో తాము భాగస్వాములం అవుతామని మహిళా సంఘాలు ముందుకు రావడం శుభ పరిణామమని తెలిపారు. పంట సాగులు శాస్త్రీయ, సేంద్రీయ పద్ధతులను అవలంబించడం ద్వారా ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులు దిగుబడి చేయవచ్చని తెలిపారు. సాధారణ పంటలే కాకుండా ప్రత్యామ్నాయంగా కూరగాయలు, పండ్ల సాగుపై రైతులు దృష్టి సారించేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. పంట సాగులో వివిధ రకాలైన పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని, పంట సాగులో అవసరమైన మెలకువలు అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ (టెక్నికల్), సహకార అధికారులు, ఏడీఏలు, ఎంఏఓలు, ఎఫ్‌పీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**-ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశం లో అధికారులకు ఆదేశాలు**



**మహబూబ్‌నగర్. ఏప్రిల్24(మీడియా టుడే):-**
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యక్రమం" అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కలిసి వివిధ శాఖల అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం ఆదేశాల మేరకు 99 రోజుల కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. గత రెండున్నర సంవత్సరాల పాలనలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ఆ పథకాల లబ్ధి ప్రజలకు సమర్థంగా చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అధికారులు బాధ్యతతో పని చేస్తూ, తమ శాఖల పరిధిలోని సమస్యలను వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మిషన్ భగీరథ ద్వారా ఎత్తైన ప్రాంతాలకు నీటి సరఫరాలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, అవసరమైన చోట బోర్లు త్రవ్వడం, ఫ్లషింగ్ పనులకు నిధుల ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. నగరంలో ప్రతిరోజు సేకరించే సుమారు 100 మెట్రిక్ టన్నుల గార్బేజ్ వల్ల మీథేన్, రసాయనాల ప్రభావంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. దీనికి పరిష్కారంగా బయో మైనింగ్ చేపట్టేందుకు ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు సూచించారు. మురుగు నీటి పారుదల కోసం మంజూరైన 3 ఎస్.టి.పీ ల పనులను త్వరితగతిన ప్రారంభించాలని, అవసరమైన స్థల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. నగరంలోని పార్కులపై ఆక్రమణలను గుర్తించి, వాటిని రక్షించేందుకు బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. కళాభారతి ఆడిటోరియం నిర్మాణ ప్రగతిపై కూడా సమీక్షించారు. వైద్య శాఖలో మందుల కొరత లేదని అధికారులు తెలిపారు. వైద్యులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, పీహెచ్‌సీలు మరియు అర్బన్ పీహెచ్‌సీలలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం అంచనాలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. అన్ని శాఖల పనితీరును సమీక్షించేందుకు ప్రతి నెలా సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# రైతుల క్షేమంగా కోరి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి మీడియా టుడే ఏప్రిల్ 24**
రైతుల క్షేమం కోరి ఎలాంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో యాసంగి రబీ ధాన్యం కొనుగోలుపై పౌరసరఫరాల శాఖ మరియు సంస్థ ఆధ్వర్యంలో రెవిన్యూ, సహకార, డిఆర్డీఓ, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా, తూనికలు కొలతలు, కార్మిక శాఖ, రైస్ మిల్లర్లు, రవాణా కాంట్రాక్టర్లు తదితరులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణాకు లారీలు అందుబాటులో ఉంచాలని తూకం అవగానే ధాన్యాన్ని ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని స్పష్టం చేశారు. లారీలు అందుబాటులో ఉంచాలని రైతులు నష్టపోతే చర్యలు తప్పవనిహెచ్చరించారు. కాటా వేసిన తర్వాత వెంటనే ట్రక్ షీట్ ఇవ్వాలని, కాని ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. తాను కల్లం కల్లం తిరుగుతూ రైతులతో ముఖాముఖి అవుతున్నానని రైతులు తన దృష్టికి తెచ్చిన సమస్యలు మీ దృష్టికి తెస్తున్నానని స్పష్టం చేశారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాల నిర్వహకులు నెలరోజులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆయన స్పష్టం చేశారు. అందరి సమన్వయం సహకారంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతం అవుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రాల్లో నీడ, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు వ్యవసాయ అధికారులు టోకెన్లు జారీ చేయాలని, దీని ద్వారా కొనుగోలు కేంద్రాల్లో రద్దీని నియంత్రించవచ్చని తెలిపారు. రానున్న




రెండు రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఆదేశించారు. అకాల వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు రవాణా చేయాలని, ప్రతి వాహనానికి జీపీఎస్ సదుపాయం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయొద్దని స్పష్టం చేశారు. మిల్లుల వద్ద ధాన్యం దిగుమతిలో ఆలస్యం కాకుండా హమాలీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, జిల్లా మరియు మండల స్థాయిలో రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఐడిఓసి నందు.కంట్రోల్ రూము ఏర్పాటు చేయనున్నామని తెలి పారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు, సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, సహకార అధికారి వాలియ నాయక్, డిఆర్డిఓ బాలకృష్ణ, వ్యవసాయ అధికారి బాబురావు, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, రవాణా శాఖ అధికారి సంధాని, తూనికల కొలతలు, కార్మిక శాఖ అధికారులు,రైస్ మిల్లర్లు రవాణా కాంట్రాక్టర్లు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పూర్తి సదుపాయాలు కల్పించాలి**

**'సే నో టు డ్రగ్స్' కార్యక్రమాలు విజయవంతం చేయాలి.. జిల్లా కలెక్టర్ అంకిత్**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,ఏప్రిల్24(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ధాన్యం కొనుగోలు, త్రాగునీటి సమస్యలపై జిల్లా కలెక్టర్ అంకిత్ సమీక్ష నిర్వహించారు. భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్టతో కలిసి ఐడీఓసీ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, షెడ్లు, తూకం యంత్రాలు, రవాణా వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సూచించారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యాప్తంగా త్రాగునీటి సరఫరా అంతరాయం లేకుండా చూడాలని, సమస్యలు తలెత్తిన చోట వెంటనే పరిష్కారం లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. టేకులపల్లి ప్రాంతంలో త్రాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ కింద "సే నో టు డ్రగ్స్" కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. గ్రామ, వార్డు స్థాయిలో మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, యువత డ్రగ్స్ బారిన పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య శిబిరాలు, ఫాగింగ్, పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, పంచాయతీ అధికారి సుధీర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దుశర్లపై దాడిన ఖండించిన ప్రకృతి ప్రేమికులు

**కొత్తగూడెం ఏప్రిల్ 24 మీడియా టుడే**
పర్యావరణవేత్త, జల సాధన సమితి జాతీయ అధ్యక్షులు, కృత్రిమ అడవి సృష్టికర్త, ప్రకృతి ప్రేమికుడు దుశర్ల సత్యనారాయణ పై దుండగులు దాడి చేయడాన్ని కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమం సభ్యులు, ప్రకృతి ప్రేమికులు తీవ్రంగా ఖండించారు. నల్గొండ జిల్లాలో తన సొంత 70 ఎకరాల వ్యవసాయ భూమిని గత 40 ఏళ్లుగా కృత్రిమ అడవిగా తీర్చిదిద్ది, ప్రకృతికి ఎనలేని సేవ చేస్తున్న సత్యనారాయణ పై, గురువారం కొందరు దుండగులు అడవిలోకి చొరబడి చెట్లు నరకడం, మేకలను మేపడం చేస్తుండడంతో ఆయన మందలించాడనే కారణంతో తీవ్రంగా దాడి చేశారు. ఈ దాడిని ప్రకృతి ప్రేమికులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం సాయంత్రం మొక్కల వెంకటయ్య ఇంటి వద్ద సమావేశమై, నిరసనను తెలియజేశారు. వారి పైన



చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాగా తీవ్రంగా గాయపడిన సత్యనారాయణను నిమ్స్ లో చేర్పించి ప్రభుత్వం తరఫున వైద్యం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారు అభినం దనలు తెలియజేశారు. భవిష్యత్తులో ప్రకృతి ప్రేమికుల పైన ఇలాంటివి జరగకుండా, అటవీ ప్రకృతి పర్యావరణ చట్టాల ప్రకారం చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ దాడిని ఖండించిన వారిలో ప్రకృతి ఆశ్రమం గౌరవాధ్యక్షులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య, పర్యావరణ వేత్త మొక్కల వెంకటయ్య, ప్రకృతి ఆశ్రమం కోఆర్డినేటర్ జి సుగుణారావు, మన్ కి బాత్ మొక్కల రాజశేఖర్, రామవరం పరిరక్షణ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముస్తఫా, చిన్నారి ప్రకృతి ప్రేమికురాలు నైనిక రజ్వా, శంకర్, సాగర్, లక్ష్మి, దశరథ్ రజ్వ, శోభారాణి, ఝాన్సీ, రమేష్, భద్ర, అలెక్స్ లు పాల్గొన్నారు.

# ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు పై - భగ్గుమన్న బిజెపి శ్రేణులు

**కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే ఖర్గే పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.**

**.కుల్కచర్లలో మల్లిఖార్జున ఖర్గె దిష్టిబొమ్మ దహనం**



**కుల్కచర్ల, ఏప్రిల్ 24(మీడియా టుడే):**
ప్రధాని గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడటంపై బిజెపి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖర్గే దిష్టిబొమ్మలను దహనం చేస్తూ నిరసన చేపట్టారు. శుక్రవారంనాడు మండల కేంద్రము లోని ప్రదాన చౌరస్తాలో బీజేపీ నాయకులు ఖర్గే దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు...ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నత పదవిలో ఉన్న ప్రధానమంత్రిపై ఉగ్రవాది అని ఖర్గే వ్యాఖ్యలు ఖర్గె అజ్ఞానానికి, దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని కమలం నేతలు మండిపడ్డారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ వినాశనం కాక తప్పదు అని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం తక్షణమే ఖర్గే పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ ఘనాపూర్ వెంకటయ్య గౌడ్,సర్పంచ్ వర్వాల అంజిలయ్య,దిశా కమిటీ మెంబర్ డాక్టర్ జానకీ రాం, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, సిహెచ్ చంద్రలింగం,మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు మాజీ సర్పంచ్ సౌమ్య వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు నీరటి కర్ణయ్య,ఎన్నికల కన్వీనర్ మల్లేష్,మండల ఉపాధ్యక్షులు కొండ ఆంజనేయులు, రాజు,బిజ్జారం రామచంద్రయ్య, మహమ్మదాబాద్ లాలు, రవీందర్ రెడ్డి, యువ నాయకులు వార్ల ప్రవీణ్, పర్సాపురం వెంకట్ రాములు ,లింగంపల్లి కృష్ణ, ఘనపూర్ ఆంజనేయులు, రాంనగర్ నరేష్, భాస్కర్ గౌడ్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోండి

**టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం కు**

**డబల్ బెడ్ రూమ్ బాధితుల వినతి**




**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి**
ఒక ముఖ్య కార్యక్రమానికి హాజరు రావడం కొరకు మహబూబ్నగర్ వచ్చిన టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం డబల్ బెడ్ రూమ్ బాధితులు తమకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018లో తమ ఇంటి స్థలాన్ని పట్టా సర్టిఫికెట్ ప్రభుత్వం స్వాధీనం చేసుకొని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని మోసం చేసి అన్యాయం చేశారని విన్నవించుకున్నారు. అప్పటి జిల్లా కలెక్టర్ రోనాల్డ్ రోస్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చేసిన అన్యాయం వల్ల తమ జీవితాలు వల్లకాడైనావని వారు తమ గోడు విన్నవించుకున్నారు. శ్రీనివాస్ గౌడ్ చేసిన అన్యాయాన్ని వ్యతిరేకంగా ప్రజలు ఆయనను ఓడించే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రెండున్నర సంవత్సరాల నుండి అధికారుల చుట్టూ తిరుగుతున్న న్యాయం జరగటం లేదని ఆవేదన వెలిబుచ్చారు. తమరు జోక్యం చేసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి న్యాయం చేయాలని కోరారు. టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం స్పందిస్తూ చివరి బాధితుడికి న్యాయం జరిగేదాకా తమ నిలబడతామని హామీ ఇచ్చారు. అర్హులైన మహబూబ్నగర్ పట్టణ పేదలకు డబల్ బెడ్ రూమ్ అందగాక తమ సహాయ సహకారాలు అందిస్తామని, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ఖలీల్, జిల్లా ఉపాధ్యక్షులు జి గట్టన్న, ఎండి జలాల్ పాషా, మాధవి, బాలేశ్వరి, జ్యోతి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పై కార్మిక కుటుంబాల ఆందోళన

**డిపో నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ, మానవహారం**

**ఆర్టీసీ విలీనంతో పాటు, పెండింగ్ సమస్యల పరిష్కారించాలని డిమాండ్.**



**మణుగూరు ,ఏప్రిల్24(మీడియా టుడే):**
మణుగూరు ఆర్టీసీ డిపో ఎదుట అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు తమ కుటుంబ సభ్యులతో కలిసి భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు శంకర్ గౌడ్ చిత్రపటంతో బ్యానర్లు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. డిపో నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. మహిళలు, చిన్నారులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. శంకర్ గౌడ్ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఒక కుటుంబ సభ్యుడికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే మృతికి కారణమైన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఆర్టీసీని పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేయాలని, కార్మికుల పెండింగ్ సమస్యలు వేతనాలు, భద్రత, పని పరిస్థితులు తక్షణం పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమానికి స్పష్టమైన విధానాలు తీసుకురావాలని పేర్కొన్నారు. కార్మిక సంఘాల నాయకులు హెచ్చరిస్తూ, ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాండ్లను నెరవేర్చకపోతే ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉద్ధృతం చేస్తామని తెలిపారు. స్థానిక ప్రజలు కూడా కార్మికులకు మద్దతు ప్రకటించారు. ఈ నిరసనతో మణుగూరు పట్టణంలో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103

## గురునానక్‌లో ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై అంతర్జాతీయ రీసెర్చ్ కాన్‌క్లేవ్




**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 24(మీడియా టుడే)**

గురునానక్ విశ్వవిద్యాలయంలో రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై అంతర్జాతీయ రీసెర్చ్ కాన్‌క్లేవ్ 2026 విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేశ,విదేశాల నుంచి ప్రముఖ విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, పరిశ్రమ నిపుణులు పరిశోధకులు హాజరయ్యారు. ఈ అంతర్జాతీయ సదస్సును ఛైర్మెన్ సర్దార్ గగన్ డీప్ సింగ్ కోహ్లీ, వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్ ఎస్ సాయిని మార్గదర్శకత్వంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు అతిథులను సాదరంగా ఆహ్వానిస్తూ, తమ విలువైన సమయాన్ని కేటాయించి కార్యక్రమాన్ని విచేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ వారిని సత్కరించి ధన్యవాదాలు తెలియచేసారు. ఛాన్సలర్,వైస్ ఛాన్సలర్ తమ ప్రసంగం లో గురు నానక్ యూనివర్సిటీ విద్యా ప్రాముఖ్యత, నూతన ఆవిష్కరణలు మరియు విలువల ఆధారిత విద్యకు ప్రతీకగా ఉందని గురు నానక్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో స్థాపించబడిన ఈ యూనివర్సిటీ, ప్రతిభను పెంపొందించడం, పరిశోధనలను , పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యను అందించడం వంటి రంగాలలో సమగ్ర అభివృద్ధి, అంతర్జాతీయ స్థాయి అవకాశాలు మరియు ఆధునిక సదుపాయాలతో విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని వారు తెలియచేసారు. కాన్‌క్లేవ్‌లో కీలక ప్రసంగాలు, ప్యానెల్ చర్చలు సాంకేతిక సెషన్లు నిర్వహించబడగా, ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో తాజా అభివృద్ధులపై చర్చించారు. విద్యార్థులు మరియు పరిశోధకుల ఉమ్మడి చర్చలు విశేష ఆకర్షణగా నిలిచాయని నిర్వాహకులు తెలియచేసారు .అంతర్జాతీయ రీసెర్చ్ కాన్‌క్లేవ్ 2026 యూనివర్సిటీలో అకాడమిక్-ఇండస్ట్రీ సహకారాన్ని బలోపేతం చేస్తూ ఆవిష్కరణలకు కొత్త దారులు చూపిన ప్రముఖ కార్యక్రమంగా నిలుస్తుందని వక్తలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ సిబ్బంది కలైరాసన్,విశాల్ వాలియా,అపర్ణ,హరీష్ కుంద్రా, పార్థసారధి,సంజీవ్ శ్రీవాస్తవ , రంగనాయకులు,వినయ్ చోప్రా,విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు అందజేత

**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 24:**



రాయికల్ పట్టణంలోని అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్ భూక్య రాకేష్ నాయక్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని నిరుపేద కుటుంబమైన బొల్లపెల్లి ప్రసాద్ కు శుక్రవారం నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు మహేష్, నాయకులు కూనారపు భూమేష్, వల్లకొండ మహేష్ గౌడ్, మోర శైలజ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్‌కు షెడ్యూల్ విడుదల

**ఏప్రిల్ 27 నుంచి మే 1 వరకు హకీంపేటలో ఎంపికలు విద్యార్థులకు అవకాశం**

**మీడియా టుడే, మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 24):**

2026--2027 విద్యా సంవత్సరానికి 4వ తరగతి ప్రవేశాల కోసం తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ హకీంపేటలో రాష్ట్ర స్థాయి సెలక్షన్స్‌ను ఏప్రిల్ 27 నుంచి మే 1 వరకు నిర్వహించనున్నట్లు ఓఎస్‌డీ టి. మమత శుక్రవారం తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో భాగంగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ఫిబ్రవరి 26 నుంచి మార్చి 4, 2026 సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించగా, నమోదు చేసుకున్న విద్యార్థులకు మండల స్థాయిలో మార్చి 13 నుంచి 17 వరకు పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఎంపికైన వారికి జిల్లా స్థాయిలో మార్చి 28 నుంచి ఏప్రిల్ 1 వరకు సెలక్షన్స్ జరిపారు. ఆ దశలో ఎంపికైన విద్యార్థులకు ఇప్పుడు రాష్ట్ర స్థాయి పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూపుల వారీగా షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 27న గ్రూప్ Iకు చెందిన కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల విద్యార్థులు హాజరుకావాలి. ఏప్రిల్ 28న గ్రూప్-IIలో నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, మెదక్, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల జిల్లాల వారికి పరీక్షలు జరుగుతాయి. ఏప్రిల్ 29న గ్రూప్-IIIలో భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, ఖమ్మం, మహబూబాబాద్, నల్గొండ, సూర్యాపేట, వరంగల్ జిల్లాల విద్యార్థులు పాల్గొనగా, ఏప్రిల్ 30న గ్రూప్-×ఎలో హైదరాబాద్, జనగాం, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల వారికి ఎంపికలు నిర్వహించనున్నారు. మే 1న గ్రూప్-ఎలో జోగులాంబ గద్వాల్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, వికారాబాద్, వనపర్తి జిల్లాల విద్యార్థులు హాజరుకావాలి. ప్రతి గ్రూప్‌కు సంబంధించిన విద్యార్థులు తమకు కేటాయించిన తేదీకి ఒక రోజు ముందు సాయంత్రం 3 గంటలకు హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో హాజరై రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాల్సి ఉంటుందని ఓఎస్‌డీ టి. మమత తెలిపారు. సంబంధిత తేదీల్లో సాయంత్రం 3 గంటలకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడా రంగంలో ప్రతిభను చాటుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## కారేపల్లి పోలీస్ స్టేషన్ నుంచి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విడుదల

**ఆర్టీసీ కార్మికుడి మృతి ఘటనపై నిరసన వ్యక్తం చేసిన నేపథ్యంలో అరెస్ట్**

**- సాయంత్రం విడుదల**



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 24,మీడియా టుడే.**

తెలంగాణ ఆర్టీసీ సమ్మె సమయంలో నర్సంపేటలో ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతి ఘటనపై నిరసన వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి కారేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఘటన నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశముందని భావించిన పోలీసులు ముందస్తు చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నర్సంపేట నుంచి నెక్కొండ, తొర్రూరు, ఖమ్మం మార్గం మీదుగా ఏసీపీ రవీందర్ రెడ్డి స్వయంగా తన వాహనంలో సుదర్శన్ రెడ్డిని కారేపల్లి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సాయంత్రం 7:10 గంటలకు విడుదల చేశారు. సుదర్శన్ రెడ్డి విడుదలవుతారన్న సమాచారం అందుకున్న వెంటనే కారేపల్లి మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఆయనను కలిశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి మేర్గు రాంబాబు, బీఆర్ఎస్ నాయకులు లకావత్ రాము, గంగరబోయిన మురళి, దుంకెన రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ళ నిర్మాణానికి స్థలశీ ఖరారు

**స్కూల్ స్థల పరిశీలన జరిపి శంకుస్థాపనకు అధికారులకు ఆదేశం**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నిజామాబాదు, ఏప్రిల్ 24 (మీడియా టుడే ప్రతినిధి)**

అన్ని హంగులతో ప్రభుత్వం నూతనంగా నిర్మించదల్చిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, వసతి గృహ సముదాయం కోసం బోధన్ పట్టణ శివారులోని బెల్లాల్ ప్రాంతంలో ఎంపిక చేసిన స్థలాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ళ నిర్మాణానికి ఈ స్థలాన్ని ఖరారు చేసినందున, శంకుస్థాపన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరలోనే పనులు ప్రారంభించి, నిర్ణీత గడువు లోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధునాతన వసతి, సదుపాయాలతో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులందరికీ ఒకే సముదాయంలో అన్ని అధునాతన సౌకర్యాలతో వసతిని కల్పిస్తూ, ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో అందరికీ ఆదర్శంగా నిలిచేలా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రభుత్వం అందుబాటులోకి తెస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే మంజూరీ తెలుపబడిన బోధన్ నియోజకవర్గంలో యంగ్



ఇండియా స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీ.ఈ రాందాస్, తహసీల్దార్ విఠల్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## చిట్యాల పోలీసుల ఆధ్వర్యంలో హెల్మెట్ల పంపిణీ బైక్ ర్యాలీ

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**

**ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**



**భూపాలపల్లి/చిట్యాల మీడియా టుడే ఏప్రిల్ 24**

జిల్లాలోని చిట్యాల మండల పోలీసుల ఆధ్వర్యంలోఎరివ్ ఎలీవ్ కార్యక్రమంలో భాగంగా 100 హెల్మెట్ల పంపిణీ -- అవగాహన బైక్ ర్యాలీ నిర్వహణ ఎప్పుడు చేయడం జరిగింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్ సేఫ్టీపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుక ుకార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల పోలీసుల ఆధ్వర్యంలో గుంటూరుపల్లి గ్రామంలో హెల్మెట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ హాజరైనారు. గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు. సాంస్కృతిక కళాబృందం రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పించారు. అనంతరం శాసనసభ్యులు సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఎస్పీ చేతుల మీదుగా 100 హెల్మెట్లను పంపిణీ చేసి,రోడ్డు భద్రతపై పలు సూచనలు చేయడం జరిగింది. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించడం జరిగింది. అలాగే గ్రామ ప్రజలు "నో హెల్మెట్ -- నో ఎంట్రీ" అనే నినాదంతో ముందుకు రావడం జరిగిందని అధికారులు తెలిపారు. అనంతరం గుంటూరుపల్లి గ్రామం నుండి తిరుమలాపూర్ గ్రామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు రోడ్డు భద్రతపై సందేశాలు విస్తృతంగా చేరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్,చిట్యాల ఎస్ఐ సతీష్,మొగుళ్లపల్లి ఎస్ఐ సురేష్, టేకుమట్ల ఎస్ఐ అమూల్య, ఝుతీసఆశీఝుంఎబ్రీఖుతీ, యువకులు మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన సేవలు అందించాలి

**కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి - జాంపేట్ పీహెచ్‌సీపై ఆకస్మిక తనిఖీ**

**- మౌలిక వసతుల మెరుగుపై ఆదేశాలు**



**మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 24):**

ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం నిజాంపేట్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోజువారీ ఓపీ వివరాలు, ఆసుపత్రిలోని మౌలిక వసతులపై వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పార్టిషన్, ల్యాబ్, స్టోర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని మెడికల్ ఆఫీసర్ వివరించగా, అంచనాలు సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు. అధిక జనాభా దృష్ట్యా ఆశా వర్కర్ల అవసరాన్ని అధికారులు ప్రస్తావించగా, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎఎన్సీ చెక్‌అప్స్, అనీమియా కేసులపై సమగ్ర వివరాలు తెలుసుకున్న కలెక్టర్, ఔషధాల నిల్వలను సమర్థంగా నిర్వహిస్తూ ఎమర్జెన్సీ కార్నర్‌ను సక్రమంగా ఉంచాలని ఫార్మసిస్ట్‌కు సూచించారు. రోగులకు మందులు ఇవ్వేటప్పుడు ఎక్స్పైరీ తేదీలను తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలో నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్, ఇమ్యునైజేషన్ కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చుతామని కలెక్టర్ హామీ ఇచ్చారు. స్థానికులు చిన్నపిల్లల కోసం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ అవసరమైన వివరాలు సేకరించి ప్రతిపాదనలు పంపాలని నిజాంపేట్ తహసీల్దార్‌కు ఆదేశించారు. ఈ పర్యటనలో నిజాంపేట్ తహసీల్దార్ వాణి, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ లావణ్యరెడ్డి, మెడికల్ ఆఫీసర్ మాధురి, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# యువత శ్రమిస్తేనే భారత్ విశ్వ గురువుగా మారుతుంది

**మాజీ మహారాష్ట్ర గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు**

**హాస్టల్ వసతికి 30 లక్షల నిధులు - హామీ ప్రకటించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**రాయికల్: మీడియా టుడే: ఏప్రిల్ 24:**
పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో జిఎంఆర్ వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్ సంయుక్తంగా నిరుద్యోగ యువతకు గత పది సంవత్సరాలుగా అసిస్టెంట్ ఎలక్ట్రిషన్,హోమ్ ఎయిడ్ హెల్త్, టైలరింగ్,టు వీలర్ బైక్ మెకానిక్ కోర్సుల్లో సుమారు 2100 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత ఉపాధి శిక్షణ అందించగా,1500 మంది ఈ కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు పొందారని ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.మహేష్ తెలిపారు.యువతను ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ...శిక్షణ పూర్తి చేసుకున్న యువతులు ఇంటి దగ్గర వైద్య సేవలు అందించడం వారి వృత్తి నిబద్ధతకు నిదర్శనమని,ఉన్న భూములమ్మి చదివి ఉద్యోగం లేక ఊర్లల్లో తిరిగే పరిస్థితులు ఉన్నాయని,ఈరోజుల్లో యువత మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని,దేశంలో అత్యధికంగా పంజాబ్ లో డ్రగ్స్ కి యువత అలవాటు పడ్డారని,పాకిస్తాన్ డ్రోన్ ల ద్వారా మన దేశానికి మాదకద్రవ్యాలను సరఫరా చేస్తుందని,దేశ యువతను పక్కదారి పట్టించే కుట్ర జరుగుతుందని,అలాంటి అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకోవడానికి రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిఘా వ్యవస్థను (ఈగల్)ను ఏర్పాటు చేశారని,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి,వసుదైక కుటుంబాలను ఏర్పాటు చేసుకోవాల న్నారు. జగన్నాథ్ పూర్-బోర్నపల్లి మధ్యన బ్రిడ్జి నిర్మాణ నిధుల కేటాయింపులో తన వంతుగా కృషి చేయాలని విద్యాసాగర్ రావు ను ఎమ్మెల్యే కోరారు. శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతకు గతంలో నీటి కొరతను తీర్చేందుకు శిక్షణా కేంద్రం వద్ద బోర్ ను ఏర్పాటు చేశామని,హాస్టల్ వసతికి తనవంతుగా 30 లక్షల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.రాజ్యసభ సభ్యులు దామోదర్ రావు నిధుల నుండి ప్రహరీ కూడా నిర్మాణానికి 35 లక్షల నిధులు మంజూరు కావడం ఆనందంగా ఉందని,ఇట్టి పనులను స్థానిక మున్సిపల్ చైర్మన్ త్వరితగతిన ప్రారంభించే ఏర్పాట్లు చేయాలని సూచించారు.అనంతరం ఆయా కోర్సుల్లో శిక్షణ పొందిన యువతీ, యువకులకు మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు,ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందించారు.

ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ..భారతదేశంలో యువత ఒక టెక్నీషియన్ గా జీవితాన్ని ప్రారంభించి, సైంటిస్ట్ గా ఎదిగే అవకాశం ఉందని,శ్రమ శక్తిని బయటకు తీసుకురావాలనే ఉద్దేశంతోనే స్వయంఉపాధి కోర్సులను అందిస్తున్నారని,యువత శ్రమశక్తిని బయటకు తీసుకొని వస్తేనే భారతదేశం విశ్వ గురువుగా మారుతుందని,చేతివృత్తులు,రైతుల శ్రమశక్తి ద్వారా భారతదేశం ఒకప్పుడు ప్రపంచంలో అత్యధిక ధనిక దేశంగా ఉండేదని,దండయాత్రల వల్ల నష్టపోయామని,ఇప్పుడు మన శ్రమశక్తి వల్ల తిరిగి ధనిక దేశంగా మారుతున్నారు.గొప్ప గొప్ప చదువులు చదివి ఉద్యోగాలు రాక చెడు వ్యసనాలకు బానిసలుగా మారడం కన్నా, స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాల ద్వారా ఉపాధి పొందాలని,చేతివృత్తులతో,శ్రమ శక్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్పొరేట్ సంస్థలు సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద 2 శాతండబ్బులు చట్టపరంగా సేవా కార్యక్రమాలకు ఇవ్వాల్సి ఉంటుందని,వ్యక్తిగత బాధ్యతగా ఆయా సంస్థలు ప్రతి మండలంలో నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.యుద్ధాల వల్ల18 సంవత్సరాలు చెల్ల చెదురుగా ఉన్న ఒక చిన్న దేశం వారి రాజ్యాంగంలో భారతదేశ సౌభ్రాంతుత్వం వల్ల మన దేశానికి ఒక పేజీని కేటాయించి గౌరవించిందని అన్నారు.పేషంట్ కేర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శిక్షణ పొందిన వారికి ధ్రువీకరణ పత్రాల కంటే అసిస్టెంట్ డాక్టర్ గాబిరుదు ఇవ్వాలని అన్నారు.అనంతరం ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రచారక్ లింగం శ్రీధర్ జి..మాట్లాడుతూ జీఎంఆర్ వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్,జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వంటి సంస్థలు గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం గొప్ప సేవ అని కొనియాడారు.పది సంవత్సరాలుగా మండల స్థాయిలోనే ఈ కార్యక్రమాలు కొనసాగడం ప్రశంసనీయం అన్నారు.స్వామి వివేకానంద ఆలోచనలను ఉదహరిస్తూ తనకోసం మాత్రమే కాకుండా ఇతరుల కోసం జీవించే వారే నిజంగా జీవిస్తున్నారని చెప్పారు.శిక్షణ పొందుతున్న యువత తమ పనిని కేవలం ఉద్యోగంగా కాకుండా సేవగా భావించి,పూర్తి నిబద్ధతతో చేయాలని సూచించారు.ఏ పని చేసినా 100 శాతం శ్రద్ధతో చేస్తేనే ఉత్తమ ఫలితాలు వస్తాయని,సమాజానికి ఉపయోగపడే విధంగా తమ నైపుణ్యాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే ఈ శిక్షణ అవకాశాలను మరింత మందికి తెలియజేసి, సమాజంలో సేవా భావం పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఇన్చార్జి ఎద్దండి ముత్యంపు రాజురెడ్డి, ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ గీతారెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్,ఆర్గనైజర్లు రఘుపతి,విజయ,శ్రీకాంత్,శ్యామల,దొరసాని, జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేందర్, చిరంజీవి,కృష్ణవేణి,వనిత పాల్గొన్నారు.

# నైపుణ్యాలే యువత భవిష్యత్‌కు బాట

**మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్**

**స్కిల్ డెవలప్మెంట్‌తో ఉపాధి మార్గాలు విస్తరణ... 5వ విడత కార్యక్రమం విజయవంతం**

**మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి,(ఏప్రిల్ 24):**
మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 5వ విడత స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా నిర్వహించబడింది. జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి. కాంతమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పాల్గొన్నారు.జిల్లాకు చెందిన మైనారిటీ యువత పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా ముందడుగు వేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ద్వారా యువతకు అవసరమైన శిక్షణ, ఉద్యోగ అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రోగ్రామ్ ద్వారా ఉపాధి పొందే విధానాలను స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్ మాట్లాడుతూ, యువత ప్రభుత్వం అందిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. శిక్షణతో పాటు ఆత్మవిశ్వాసం




పెంపొందించుకుంటే స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడం సులభమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమానికి యువత నుంచి మంచి స్పందన లభించింది.

# అంక్షలు లేకుండా మొక్కజొన్న కొనుగోలు చేయాలి

**సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలి**

**కుల సర్వేలో బలహీన వర్గాలు ఎందుకు తగ్గారు**

**బిఆర్ఎస్ ప్రదానకార్యదర్శి జీవన్ రెడ్డి**



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 24:**
అంక్షలు లేకుండా మొక్కజొన్న కొనుగోలు చేయాలని... సోసైటీలకు ఎన్నికలు నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ ప్రదానకార్యదర్శి జీవన్ రెడ్డి అన్నారు. రాయికల్ పట్టణంలో శుక్రవారం మాజీ మంత్రి..బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగానికి రైతుబంధు పథకాన్ని ప్రవేశపెడితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తె 15000 ఇస్తామని ఇప్పుడు రెండో ఎకరాలకే పరిమితం చేశారని, మొక్కజొన్నను ఎకరాకు 25 క్వింటాళ్ళలకు పరిమితం చేశారని..అది కూడా యాప్ లో నమోదు చేస్తేనే కొనుగోలు చేస్తామని అనడం సరికాదన్నారు. 25 క్వింటాళ్ల లిమిట్ వల్ల మద్దతు ధర 2400 ఉంటే బయట అమ్ముకుంటే 1800 ఇస్తున్నారు అంటే క్వింటాలకు 600 చొప్పున ఎకరానా 6000 రూపాయలు రైతులు నష్టపోతున్నారని అన్నారు. ఫ్యాక్స్ కాల పరిమితి ముగిసి సంవత్సర కాలం అయిన ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. కెసిఆర్ సమగ్ర కుటుంబ సర్వేలో బలహీనవర్గాలు 51శాతం ఉండే అది ఈరోజు 46శాతం పరిమితమైందని.. 5శాతం ఎక్కడికి పోయిందని...సమాజంలో జనాభా సమాంతరంగా పెరుగుదల ఉంటది మరి బలహీన వర్గాల వరకు వచ్చేసరికి ఎలా తగ్గిందన్నారు. సొసైటీ ఎన్నికలకు వచ్చేసరికి నామినేట్ చేస్తానని క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నది అంటే మళ్లీ నీ కాంగ్రెస్ తాబేదారులు అనుచరవర్గంకు పట్టంకట్టే ప్రయత్నం చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, మాజీ జడ్పి వైస్ చైర్మెన్ హరిచరణ్ రావు, నాయకులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్, తురగ శ్రీధర్, గోపి రాజారెడ్డి, మారంపల్లి రాణి, ఉదయశ్రీ, కొయ్యేడి మహిపాల్, బత్తిని భూమయ్య, బత్తిని నాగరాజు, రాకేష్ నాయక్, మంద రాకేష్, హరీష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతిలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 24:**
రాయికల్ పట్టణంలోని ప్రగతి పాఠశాలలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా మెమెంటోలు అందజేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షిక పరీక్ష ఫలితాలను కూడా ఈ సందర్భంగా ప్రకటించారు. నర్సరీ నుండి 9వ తరగతి వరకు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఇక యూకేజీ విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం గోల్డ్ మెడల్స్ మరియు సర్టిఫికెట్లు అందజేసి ప్రోత్సహించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం పాఠశాల నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలె శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఐసీగా గోయల్ ఎంపికపై రాహుల్ అసమ్మతి!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:**



కేంద్ర నూతన ప్రధాన సమాచార కమిషనర్ (సీఐసీ)గా రాజ్‌కుమార్ గోయల్ నియామకాన్ని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విభేదించినట్లు ఓ ఆర్టీఐ సమాధానం వెల్లడించింది. సీఐసీ పదవికి ఆయన ఐఏఎస్ సుమితా దావ్రా, జస్టిస్ ఎస్.మురళీధర్, ప్రొఫెసర్ ఫైజన్ ముస్తాఫా పేర్లను ప్రతిపాదించినట్లు పేర్కొంది. ఈ మేరకు కేంద్ర సిబ్బంది వ్యవహారాల విభాగం సమాచార హక్కు కార్యకర్త లోకేశ్ బాత్రాకు ఆర్టీఐ సమాధానంగా గతేడాది డిసెంబరు 10న జరిగిన సమావేశ మినిట్స్ వివరాలను ఇచ్చింది. సీఐసీతో పాటు ఇతర ఎనిమిది మంది సమాచార కమిషన్లను ఎంపిక చేసేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ ఆ రోజున పార్లమెంట్ భవనంలో సమావేశమైంది. ఈ భేటీకి ప్రధాని మోదీతో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలు సభ్యుల హోదాలో హాజరయ్యారు. ఈ సమావేశంలో సీఐసీగా మాజీ ఐఏఎస్ అధికారి రాజ్‌కుమార్ గోయల్ పేరును అమిత్‌షా ప్రతిపాదించగా, దానిపై విభేదించిన రాహుల్ గాం?ధీ.. మరో ఇతర మూడు పేర్లను సూచించినట్లు భేటీ మినిట్స్ వివరాలు చెబుతున్నాయి. కేంద్ర కార్మిక శాఖ మాజీ కార్యదర్శి సుమితా దావ్రా (రిటైర్డ్), ఒడిశా హైకోర్టు మాజీ సీజే జస్టిస్ ఎస్.మురళీధర్, నల్సార్ మాజీ వైస్ చాన్స్‌లర్ ఫైజాన్ ముస్తఫాలకు వారి రంగాల్లో విశేష అనుభవం ఉందని, వారిలో ఒకరిని ఎంపిక చేయాలని రాహుల్ గాంధీ రాతపూర్వకంగా తన ప్రతిపాదనలను సమర్పించినట్లు ఆర్టీఐ సమాధానం పేర్కొంది. అయితే కేంద్ర ప్రభుత్వం రాజ్‌కుమార్ గోయల్‌నే సీఐసీగా నియమిస్తూ డిసెంబరు 15న ప్రకటన చేసింది.

# సీఈసీ తొలగింపునకు రాజ్యసభలో విపక్షాల తాజా నోటీసు



**73 మంది ఎంపీల సంతకాలతో అందజేత**

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని కోరుతూ ప్రతిపక్షాలు మరోసారి రాజ్యసభలో నోటీసు సమర్పించాయి. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో సీఈసీ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారనే ఆరోపణలతో శుక్రవారం రాజ్యసభ సెక్రటరీ జనరల్‌కు తాజా నోటీసు అందజేశాయి. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 18న ప్రధాని మోదీ చేసిన ప్రసంగంపై వచ్చిన ఫిర్యాదులను ఎన్నికల సంఘం పట్టించుకోలేదని విపక్షాలు ఈ నోటీసులో తీవ్రంగా ఆక్షేపించాయి. సీఈసీ ఇప్పటివరకు ఎటువంటి షోకాజ్ నోటీసులు గానీ, కనీసం బహిరంగ వివరణ గానీ ఇవ్వకపోవడంపై వారు అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేత జైరాం రమేశ్, టీఎంసీ ఎంపీ సాగరికా ఘోష్ సమర్పించిన ఈ నోటీసుపై కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ, డీఎంకే, లెఫ్ట్ పార్టీలు, శివసేన (యూబీటీ), ఎన్‌సీపీ (శరద్‌పవార్), ఆర్జేడీ వంటి పార్టీలకు చెందిన 73 మంది రాజ్యసభ ఎంపీలు సంతకాలు చేశారు. ఇలాంటి నోటీసులకు 50మంది సభ్యుల మద్దతు సరిపోతుంది. సీఈసీ తొలగింపుపై సమర్పించిన తీర్మానాలను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ ఇటీవల తిరస్కరించారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103